# తెలుగు జ్యోతి

తెలుగు కళా సమితి వారి సారస్వత మాస పత్రిక

# Telugu Jyothi

*A Literary Magazine*
*from The Telugu Fine Arts Society, Inc.*




**Address Correction Requested**

**MARCH 1995**

# తెలుగు జ్యోతి

**THE TELUGU FINE ARTS SOCIETY, INC.**

****************************

సంపుటి:12 మార్చి 1995 సంచిక:3

****************************

(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)

P. O. Box 11104, New Brunswick, NJ 08906.

తెలుగు కళా సమితి



**Board of Trustees**
**1993 & 1994**

*President*
Mr. Satyam Srikonda
26 Taylor Ave.
Hawthorne, NJ 07506
P: (201) 427-4047
F: (201) 423-4459

*Vice President*
Dr. Sri Sailam Vardha
P: (908) 780-5642
F: (908) 780-6401

*Secretary*
Dr. Srinivasa K. Rao
1579 Rhinelander Ave. #4P
Bronx, NY 10461
P & F (718) 792-6210

*Treasurer*
Mr. Seshu Tatikola
(908) 238-1681

**Committees**

*Annual Events*
Mr. Manohar N. Rao
(908) 382-8481

*Membership Services*
Mr. C. Siva Kumar
(908) 417-5921

*Special Programs*
Mr. D. Srinivasa Rao
(914) 838-0840

*Community Affairs*
Mrs. Nirmala Kocherlakota
(908) 302-1063

*Youth Activities*
Ms. Lakshmi Rao
[illegible]-4647

*[illegible]ugu Jyothi*
[illegible]i Raghunath
[illegible]e Drive
[illegible] NJ 08854
[illegible]63-0876
[illegible]463-1221


అట్టమీదిబొమ్మ:

వసంతకాలపు సయ్యాటలు

చిత్రకారుడు:

అనామధేయం

## మామాట

గత మూడునెలలు హైదరాబాదుకు రెండు సార్లు వెళ్ళిరావడంతోనూ, పెళ్ళిహడావిడులతోనూ తొందరగా గడచిపోయాయి. భావరాజు దంపతులు, శ్రీ వేణుగోపాలరావుగారు, చలికొండ కుటుంబీకులు, మిగతా ట్రస్టీలు తెలుగుజ్యోతిని వెలువరించడంలోనూ, పంపిణీలోనూ కృతకృత్యులయ్యారు. వారికి నా కృతజ్ఞతలు. మా అమ్మాయి ఉష పెళ్ళికి మన సభ్యులు, హితైషులు చాలామంది బహుముఖంగా సహాయం చేశారు. వారందరికీ కూడా పత్రికాముఖంగా నా యొక్క, ప్రభయొక్క కృతజ్ఞతలు.

ఈ పెళ్ళి చేయడంవల్ల కొన్నివిషయాలు అనుభవపూర్వకంగా నేర్చుకున్నాను. వీలువెంబడి వ్రాస్తాను. అలాగే ఆంధ్రదేశం, ఆంధ్ర ప్రజా వ్యవస్థ చాలా మారిపోయింది. మనం వదిలివచ్చేసిన తరువాత ఆంధ్రదేశం అలాగే ఉంటూండడంలేదు. చాలా మార్పులు, ఆర్థికంగానూ, వేషభాషలలోనూ, ఆలోచనా పరంపరలలోనూ వచ్చాయి. నడవడికలోనైతే సరేసరి. అయితే పి.వి. గారి పుణ్యమా అని అన్ని వస్తువులు (ధరల నడక్కండి) దొరుకుతున్నాయి. పెళ్ళిచేయడం చాలా సులువు. అన్నీ దొరుకుతున్నాయి. (వధూవరులు కూడా 'రేటు'ను బట్టి, తాహతును బట్టి!!! అమెరికా వాళ్ళంటే మరీనీ.) అయినా అక్కడివాళ్ళు బాగుంటాయి అనుకున్నవి మనకు నచ్చవు. ఎందుకంటే ఇక్కడి సూపర్‌మార్కెట్లను చూస్తూంటాం కదా, అన్నీ కంటికింపుగా, బాగా సర్ది ఉండాలనుకుంటాం. అక్కడ అలా కుదరదు. దాంతో మనకు రక్తపోటు పెరుగుతుంది. వాళ్ళకేమో సమయానికి పని కాకపోతే చీమకుట్టినట్టు ఉండదు. అదీగాక మన ఆతృత వాళ్ళకు చోద్యంగా ఉంటుంది. ఒకటి మాత్రం నిజం. మనకు డబ్బెక్కువై, నీళ్ళలాగా ఖర్చు పెట్టేస్తాం కాబట్టి వీరికి ఏ విధమైన అవసరాలు లేవు, కావాలంటే కొనుక్కుంటారు అని సహాయం చేయగలవారు కూడా మానేస్తారు. అందరూ అలా అని కాదు. కొంత జాగ్రత్తగా మనవారెవరో, పరాయివారెవరో గమనించాలి. మరికొన్ని అనుభవాలు మరోసారి.

ఈసారి మన సంగీతమూర్తిత్రయ దినోత్సవం మే 6న న్యూజెర్సీలో. ప్రతిసారీ మార్చి, ఏప్రెల్ నెలల్లో చేసేవాళ్ళం. అనివార్యకారణాలవల్ల చేయలేకపోతున్నాం. వివరాలు త్వరలో పంపిస్తాము. ఉగాదికి వస్తారుగా... ...కి.ర.

## విషయ సూచిక


1. మామాట ........................ 2
2. From the President ........................ 3
3. కదువింతలు కనవే... గేయం....ధనికొండ వెంకటేశ్వరి ........ 3
4. తె.క.స. ఉగాది కార్యక్రమము ........................ 5
5. హైదరాబాదు లేఖ...ముదిగొండ శివప్రసాద్ ........ 7
6. ఓ వీధిదీపమా...గేయం...ధూపాటి శేషుకుమారాచార్యులు ..... 7
7. 20 qns. of the month....Bharati Kalasapudi ........ 11
8. మెలుపులు..అభివృద్ధి...వేమూరి వేంకట రామనాథం ..... 12,13
9. సూరీడత్తయ్య కొడుకు పెళ్ళి..కథ..సింగరాజు నాగలక్ష్మి .1 4,15
10. హేపీలు...కథ...బేతవపల్లి బోస్ ........ 17
11. అంచులు వేరైనా...గేయం...సి. నారాయణరెడ్డి........ 17
12. శిల్పి...గేయం...జి. జాషువ ........ 19
13. చీకటివెలుగులు....కథ...పూడిపెద్ది శేషశర్మ........20–23
14. చిన్నప్పటి ఊరు....గేయం...విన్నకోట రవిశంకర్........23
15. చరితార్థుడు...కథ...మల్లాది మంగతాయారు ........ 24,25
16. Application Form........................ 26
17. తెలుగుని సూక్ష్మీకరించడం..వ్యాసం..వేమూరి వేంకటేశ్వరరావు 27–29
18. మనసా! మారాంచేయకే...కథ....నట్టి శివపార్వతి ........ 30,31
19. Beauty...Poem... Bulusu Lakshman ........ 20,21
20. అమెరికావనిత – వంటా వార్పూ...పరిణం లక్ష్మీ రావు....33
21. Matrimonials........................ 35
22. శివరాత్రి...గేయం...మాడుగుల భాస్కరశర్మ........ 35
23. అనిమేషులు...గేయంఒ...పి. కుసుమకుమారి ........ 35
24. Answers to 20 Questions........................ 37


సంగీతమూర్తిత్రయ దినోత్సవం: మే 6, 1995
దీపావళి - అక్టోబరు 28, 1995


Editorial Committee: Dr. Kidambi Raghunath, Dr. Murty Bhavaraju, Mr Rama K. Chalikonda, Dr. K.V.R.Chary, Mr. Venkaiah Dama, Dr. Ben Gupta, Dr. Rama K. Jonnada, Ms. Indira Kolli, Dr. K.V. Rao, Dr. Srinivasa K. Rao, Dr. P. Venugopala Rao, Mr. Mahesh Saladi, Mr.Laxminarayana Tangirala.



*The articles published and the views expressed are those of the authors only and not necessarily reflect those of either the editorial committee of Telugu Jyothi or the trustees of Telugu Fine Arts Society.*


****************************************


We acknowledge with thanks Mr. Thotakura Raghu, Editor and the management of Andhra Jyothi weekly, Mr. Govinda Rao of Wisdom magazine for their permission to publish their article in Telugu Jyothi.


################################################

**_Please patronize our advertisers. Please bring our Jyothi to the attention of businesses and others in your area and pursuade them for donations.. Your help will very much be appreciated._**

# From the President....

March 1995:

Dear Members/Guests:

On behalf of all the trustees, I would like to thank Dr. Murty Bhavaraju and Mrs. Bharati Bhavaraju for the excellent job in editing this magazine for the months of January and February 1995. I would also thank our member Dr. P. Venugopala Rao of Decatur, GA for his immense support to Bhavarajus.

Our Ugadi flyers are being mailed to all of the members by the 10th of March, 1995. We request all of you to attend this function at Franklin High School, Somerset, NJ on Saturday, April 8 starting at 5 PM sharp. We need to be out of the dining hall by 6 PM to start the cultural program at 6.15 PM. We appreciate if you can call any of the following trustees with your advance reservations - Satyam Srikonda (201) 423-4444, Vardha Srisailam (908) 780-5642, Kalasapudi Srinivasa Rao (718) 347-9070 or Lakshmi Rao (718) 886-4647. The program flyer also appears in this issue of the magazine for your information. As I stated in my last month's President letter, we welcome any cash donations for meeting the cost of this major event.

On Saturday, May 6 Trimurthi day will be celebrated and program details are being finalized. It happened that this got delayed by a month due to conflict of functions in the tristate area. If you would like more information, please contact Prabha Raghunath (908) 463-0876.

Our next major function will be Deepavali on October 28, 1995. Even though it is seven months' away, the trustees are looking for your help and suggestions. We are experiencing difficulties infinding groups who can perform Telugu Plays. The main attraction at our functions is a good play and it takes several months for rehearsals and preparation. Please contact me or any of the trustees if you or someone could help us in this regard.

Satyam Srikonda
President, TFAS

భావవీచిక *28*

## కడువింతలు కనవే... ఓ మనసా!...

లాహిరి లాహిరి లాహిరిలో..ఓహో..
జగమే ఊగెనుగా, తూగెనుగా, సాగెనుగా...
వద్దు, వద్దు నౌకావిహారాలకు నాటుపడవలొద్దు
ఆర్టీసీవారి బస్సులసేవలు కడుమేలు
కడలినిముంచి కడతేర్చువిధమును
కడగంట చూడగరాదే ఓ మనసా!...

పచ్చని వరిపైరుల పిల్లగాలుల పరవశంతో
మౌనముగా మీ చెలిమనసుపాడిన
వేణుగానమున సోలిపోకు మిత్రమా,
మబ్బులేని వానలా, ఉరుములేని పిడుగులా
రెక్కల విమానాలు దూసుకువచ్చే వేళ—
ప్రాణాలకు చెలగాటం, వైలట్ల విన్యాసం
వినుటలో ఏముంది? చూసి తరించవే మనసా!...

అందరికన్న మేమేమి తక్కువన్న రైలుశాఖవారు
పట్టుపగ్గాలులేని పరమానందంతో
దొరికినదే సందు — క్రాసింగులు చాలు
ధూమశకటాలు నడిచేది నడిరోడ్డున
మ్రోగవా?.. మరి జనావళిగుండెల్లో
మరణమృదంగతరంగాల రవళులు
నీదారి రేపటికి గోదారే ఓ మనసా!...

ఒకనాటి కాశీయాత్ర—కాటికి చివరిమజిలీ— మరి
నేటి మానవాళికి తెలియదు
తమ తుది వీడ్కోలు గమ్యం ఎక్కడో
తమతమ నెలవుల పిడికెడు మెతుకులు
తినే వ్రాతవున్నదో లేదో.......
ఆగమనం తెలుపక, ఆగమన్న ఆగక
వెన్నంటిన ఛాయలా మృత్యునీడవీడదు
కర్ణునిచావుకి కారణాలు వెతకవలదే ఓ వెర్రిమనసా!...

—ధనికొండ వెంకటేశ్వరి
*Hyderabad, AP*

# Anand Ashraya

A Home for the Evening of Life is started at Gorrekunta, Warangal, A.P. Accommodations for men, women and couples are available separately. A small hospital, day care for children and aged, library, dairy, vocation center, gardens, adult education center for villagers and a school for children of the surrounding areas are planned. Support in the form of adopt a Granny - for the needy old people or generous contributions in nayform, besides your visits are highly appreciated. Please contract: Prof. G. Lakshminarayana (ex-Vice Chancellor, JNTU, Hyderabad) 3/94/1, Raipura, Hanumakonda, Warangal.



# THE TELUGU FINE ARTS SOCIETY

in cooperation with the

# TELUGU CULTURAL CENTER

cordially invites you to celebrate

# SANGEETA MURTHY TRAYA DINOTSAVAM

(in honor of Sarvasri Thyagaraja, Syama Sastry & Muthuswamy Dikshitar)

## ON SATURDAY, MAY 6, 1995, AT 8.30 A.M.

at Conerly Road Middle School
Conerly & Drake Roads, Somerset, NJ 08873
Public Phone: (908) 246-9392

**Directions to Conerly Rd. Middle School:** FROM RT.1 N. OR S. TO RT. 18 N.**, 2. NJTP TO EXIT 10 TO RT. 287 N.*, 3. GSP S.TO EXIT 130 TO RT. 1 S. TO RT. 287 N.*, 4. BQE 278 W. TO VERRAZANO-NARROWS TO RT. S. TO 287 N*

***RT 287 N. OR S.** to Rt. 527 S. (Exit 6, Easton Av.) towards New Brunswick. After 5th light right into JFK Blvd before 6th light.**

**RT 18 N.** to George St.,Easton Av. Exit - At light left onto Franklin Blvd. - 1st light right onto Easton Ave., - 2nd light jughandle left on JFK Blvd.**

**RT. 18 S.** to rt. onto Franklin Blvd. - 2nd lgt. Rt. onto Easton Ave.- 2nd lgt. jughandle left to JFK Blvd.**

**RT. 27 N. or S.** turn into Franklin Blvd. towards Somerset Business District. At 3rd light left on Easton Av. - At 2nd light - Jughandle left onto JFK Blvd.**

** On JFK Blvd. Pass 1 light and then left onto Winston Dr. - Right onto Drake Rd. -After ¼ mile find school on the left (Driveway after Conerly Rd.)

---

## PLEASE PATRONIZE OUR ADVERTISERS!

Page

**Business/Real Estate Services**
Accu-prints ........................ 13
Pacific Contracts, Inc. ............. 16
Burgdorff Realtors .................. 37

**Financial Planning/Banking**
American Express Financial Advisors.. 39
Dama Venkaiah Associates ............ 34
Individual Asset Planning Corp....... 6
State Bank of India ................. 38
Viswam Financial Services............ 18

**Jewelry**
Coral & Jade Novelty Inc. ........... 37
Neetha Corals ....................... 26

**Medical**
Dr. Nirmala Akkapedddi .............. 11
Lakshmi Vadapalli, M.D. ............. 26
Tasneem, M.D. ....................... 12

**Social/Community Services**
Excel Photography ................... 29
PETER KOLLORY ..... 4
Marriage Bureau ..................... 29
TACEF PROGRAMS ............ 10

**Travel Services**
India Tourists Office ............... 32
Shanthi Travel Inc. ................. 40

**Peter Santhosh Kollory**

**Attorney at Law**

216 Stelton Road, Suite A-1
Piscataway, NJ 08854
(908) 424-0505

General practice of law with emphasis on immigration, wills, estates, taxes, credits, collections and other legal matters. Available in the evenings and weekends for consultation. Please note fluency in TELUGU.

# తెలుగు కళా సమితి

సగర్వంగా సమర్పిస్తున్న

## యువ యుగాది వేడుకలు

శనివారం, ఏప్రిల్ 8, 1995
సా. 5:00 గంటలకు

ఫ్రాంక్లిన్ ఉన్నత పాఠశాల, సోమర్సెట్, న్యూజెర్సీ
*ప్రవేశం: పెద్దలు $ 8; పిల్లలు, సీనియర్స్: $ 5*

# Telugu Fine Arts Society

*proudly presents*

## Yuva Ugadi Celebrations

on Saturday, the 8th April, 1995 at 5:00 PM

Franklin High School, Somerset, New Jersey.

Registration: Regular - $8;
Children (under 12) and Senior Citizens - $5.

5 - 6 గం. : యుగాది విందు
6 - 9 గం. : సాంస్కృతిక కార్యక్రమాలు

సంధాతలు: లక్ష్మి రావు, శ్రీశైలం వర్ధ

- ఆహ్వానం: లక్ష్మి రవు
- ప్రార్థన: శ్రీ తాతాచార్యులు (స్వస్తివచనం)
  కు. మధు పార్థసారథి నృత్య రూపకం
- పంచాంగశ్రవణం: శ్రీ తాతాచార్యులు
- తె.క.స. నివేదిక: శ్రీ సత్యం శ్రీకొండ
- జానపద నృత్యం: కు. శ్రీప్రియ రాధాకృష్ణ
- శాస్త్రీయ నృత్యం: కు. మధు పార్థసారథి
- జానపద గీతాలు: శ్రీ శ్రీనివాస్ గొల్లపూడి

7:10 - 7:25: విరామం

- జానపద నృత్యం: శ్రీమతి సుధా దేవులపల్లి శిష్యబృందం
- తెలుగు నాటిక: శ్రీ నగేష్ బృందం
- శాస్త్రీయ నృత్యం: శ్రీమతి రమ్య రామనారయణ శిష్యబృందం
- సాహిత్య విభావరి–తెలుగు కవులపై దృశ్య-శ్రావ్య కార్యక్రమం: శ్రీ వి.ప్రభాకర్

5 - 6 PM : Ugadi Feast
6 - 9 PM : Cultural Programs

MC's: Ms. Lakshmi Rao, Dr. Srisailam Vardha

- Welcome: Ms. Lakshmi Rao
- Prayer : Sri Tatacharyulu (swastivacanam)
  Ku. Madhu Parthasarathy (dance)
- Panchanga Sravanam : Sri Tatacharyulu
- TFAS Report : Sri Satyam Srikonda
- Folk Dance : ku. Sripriya Radhakrishna
- Classical Dance : ku. Madhu Parthasarathy
- Folk Songs : Sri Srinivas Gollapudi

7:10 - 7:25 : Break

- Folk Dance : Smt. Sudha Devulapalli disciples
- Telugu Drama : Sri Nagesh and party
- Classical Dance : Smt. Ramya Ramanarayan disciples
- Literary Program–Audio-visual presentation on Telugu poets: Sri V. Prabhakar

Advance Registration is available. For information, please contact:
Satyam Srikonda (201-427-4047) or K. Srinivasa Rao (718-347-9070).

**Directions:**

1. *From Rt. 1 N. or S. to Rt. 18 N.:* See 5.
2. *NJ Tpk. Exit 10 to 287 N.:* See 6.
3. *GSP S. Exit 130 to Rt. 1 S. to 287 N.:* See 6.
4. *BQE 278 W. to Verrazano Narrows to Rt. 1 S. to 287 N.:* See 6.
5. Rt. 18 N. to George St./Easton Av. Exit, Follow Easton Av./Bround Brook signs - At light, left turn onto Franklin Blvd. 3rd light right into Hamilton St. 2nd st. on right is Franklin High entrance. (Note: From Rt. 18 S. – After Old Hoes Ln. light, right at next light into Franklin Blvd., At 4th light right into Hamilton St. 2nd right is school.
6. 287 N. or S. to Rt. 527 S. (Easton Av) towards New Brunswick. At 8th light (or 2nd light after Rutgers Plaza)right into Franklin Blvd. 2nd light right into Hamilton St. 2nd street on right into Franklin High entrance.
7. Rt. 27 N. or S.: turn into Franklin Blvd. in Somerset towards business dt. 1st light left into Hamilton St. 2nd st. on right.

# Individual Asset Planning Corporation (IAPC)

IAPC, established in 1983, is a registered investment management firm with offices located in Princeton and Morristown New Jersey. It follows the rules and regulations of the Investment Advisor Act of 1940 and to the State Securities Laws in the various states it operates.

IAPC's main function is to channel your hard earned savings and investment dollars into highly efficient portfolios and achieve capital preservation, inflation hedge, and long-term growth of capital. Its advisory role is adjunct to your accountant and attorney. It does not replace them. Often, we work with several CPA and attorney firms nationwide in servicing our clients.

IAPC uses a Nobel prize winning investment strategy called the Modern Portfolio Theory (MPT) in managing the client's portfolios. Today, MPT has evolved as the leading technology of investment management. Its methodology forms the foundation for managing many large institutional portfolios such as the corporate and public employee pension plans and charitable endowments.

Personal computers and broadly diversified investments (such as index funds and no-load mutual funds) now make the MPT methodology available to individual investors and smaller pension plans. IAPC specializes in developing customized investment portfolios using MPT and in researching the no-load mutual fund universe.

We presently manage over ~~eighty~~ 95 million dollars of assets and service several hundred high net worth individual clients, pension plans, and trusts. With this client base, IAPC enjoys buying leverage with the investment brokerage community. We pass on all cost savings to the clients and thus help improve their investment returns.

IAPC provides its services on a "fee-only" basis and is free from any conflicts of interest. It does not sell any products nor does it receive any commissions. We as principals of IAPC are proud of our independence from all external sources and we are dedicated to providing totally objective and professional advice to our clients. IAPC earns its business through client satisfaction and customer referrals.

You can trust us for our objectivity, professionalism, state of the art advice, and integrity. IAPC's sole mission is to help you achieve financial security and peace of mind.

Ram Kolluri, Principal
Individual Asset Planning Corporation
Investment Management Advisors
103 Carnegie Center, Ste. 100
Princeton, NJ 08540
(609) 452-2929 - (800) 637-9955

రాష్ట్రంలో ఎన్.టి.ఆర్ నూతన ముఖ్యమంత్రిగాను, విజయభాస్కర రెడ్డిగారు కాంగ్రెసు ప్రతిపక్షనాయకునిగాను ఎన్నికైనారు. కేంద్ర రాజకీయాలలో పరిణామాలు ప్రారంభమైనాయి. అర్జునసింగ్ పి.వి. నాయకత్వాన్ని బహిరంగంగా ధిక్కరించారు. ఫలితంగా పార్టీనుండి బహిష్కరింపబడ్డారు. యు.పి. ములాయాలం సింగ్ మైనారిటీ ప్రభుత్వానికి కాంగ్రెసు మద్దత్తు ఉపసంహరించుకుంది. ఈ లేఖ మీరు చదివేనాటికి దేశంలోని మరో ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు తెలిసివుండవచ్చు!

ఈ సారి రిపబ్లిక్‌దినోత్సవ వేడుకలకు నెల్సన్ మాండేలా ముఖ్య అతిథిగా విచ్చేయడం విశేషం. రాష్ట్ర చలనచిత్ర అభివృద్ధిసంస్థ గత ప్రభుత్వకాలంలో జరిపిన అవకతవకలపై ప్రస్తుత ప్రభుత్వం విచారణ జరిపించేందుకు ఏకవ్యక్తి సంఘాన్ని నియమించింది. విజయవాడలో, తానా సభల కన్వీనరు శ్రీ యడ్లపాటి యుగంధర్ పత్రికాగోష్ఠిలో చికాగో సభలకు (జూలై 1–4) భారతప్రధానిని ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. ఒక రాజకీయపక్షంగా కాంగ్రెసు బలహీనమై ప్రాంతీయ పార్టీలు బలపడుతున్నాయి. గోదావరిజిల్లా పసర్లపూడు ఒ.ఎన్.జి.సి. వారి నూనెబావిలో అగ్నిప్రమాదం జరిగి, భారీనష్టం కలిగింది. ప్రముఖ సోషలిష్టు నాయకుడు మధూ లిమాయే కన్నుమూశారు. తెనాలిలోని వయోవృద్ధపండితులు కె. వీరరాఘవాచారి కాలధర్మం చెందారు. లోగడ వీరికి కళాప్రపూర్ణ బిరుదం ఆంధ్రయూనివర్శిటీవారు ఇచ్చి సత్కరించారు.

అయ్యదేవర కాళేశ్వరరావుగారి 115వ జయంతి విజ్ఞానదీపిక 30 వ వార్షికోత్సవాలు విజయవంతంగా జరిగాయి. శ్రీకృష్ణరాయబారం ఆ సందర్భంగా ప్రదర్శించారు. ప్రముఖ సంస్కృతపండితులు శ్రీ లంకా సీతారామశాస్త్రిగారు, కెనడానుంచి వచ్చిన శ్రీ తిరుమల కృష్ణదేశికాచార్యులు, న్యూజెర్సీనుండి వచ్చిన కొచ్చెర్లకోట ప్రశాంత్ ఈ సందర్భంలో సత్కరింపబడ్డారు. ప్రశాంత్ మయసభసీనును అభినయించారు. మద్రాసు తెలుగుసమాఖ్య సభలనుండి వెళ్తూ శ్రీమతి రత్నకుమార్ హైదరాబాదు భారతీయవిద్యాభవన్ సభలో నాట్యప్రదర్శన ఇచ్చి రసజ్ఞులను అలరించింది. రాష్ట్రవ్యాప్తంగా విశ్వనాథ, చలం, జాషువా, పింగళి లక్ష్మీకాంతంగార్ల శతజయంతి ఉత్సవాలు జరుగుతున్నాయి. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో జాషువా శతజయంతి సెమినార్ జరిగింది. హైదరాబాదుకు నూరు కిలోమీటర్ల దూరంలోవున్న తాండూరులో సాహితీసమితి రజతోత్సవాలు ఫిబ్రవరి 4,5 తేదీలలో జరిగాయి. తెలుగుజ్యోతి సంపాదకులు శ్రీ కిడాంబి రఘునాథ్ హైదరాబాదులో నిర్వహించిన కుటుంబ వివాహకార్యక్రమంలో ఎంతోమంది హితైషులు పాల్గొన్నారు. చిన్నసైజు ఎన్.ఆర్.ఐ కాన్ఫరెన్సులాగా సభామంటపం కళకళలాడుతూ కన్పించింది. గుంటూరువద్దనున్న నంబూరుకు చెందిన కాళీ గార్డెన్సులోని మాతీజీ వారంరోజులు ప్రవచనాలు, సత్సంగసభలు హైదరాబాదులో నిర్వహించారు. చలి వెనుకబడి ఎండాకాలం ప్రారంభమైంది. నీటికోత, కరెంటుకోత, పన్నులవేతలు మొదలైనాయి. నక్సలైటునాయకుడు కొండపల్లిని ఎన్.టి.ఆర్ విడుదలచేశారు.

మద్రాసులోని ప్రపంచ తెలుగు సమాఖ్య సభలగూర్చి మరికొన్ని వివరాలు అందయి. అందులో ప్రధానంగా పనిచేసిన ఒక కార్యకర్త 'వీటిని ప్రపంచ వాణిజ్య మహాసభలు అనడం బాగుంటుంది' అని హైదరాబాదులో వ్యాఖ్యానించారు. యు. విశ్వేశ్వరరావు గారి తీవ్ర అనారోగ్యం కూడా సభానిర్వహణపై కొంత ప్రభావాన్ని చూపింది. పారిశ్రామికవేత్త దత్తుగారి ఆర్థికసహాయాన్ని, మంచిమనసును అందరూ ప్రశంసించారు. తలకొక వెయ్యిరూపాయలు డెలిగేట్ రుసుము చెల్లించిన రెండువేల వ్యాపార, పారిశ్రామిక (స్వదేశీ, విదేశీ) ప్రముఖులకు మాత్రం సభలలో స్థానం లభించింది.

వంశీ ఇంటర్నేషనల్‌వారు 1994 వ సంవత్సరం 'ప్రముఖ స్త్రీ' అవార్డును నందమూరి చందమామ, భార్య శ్రీమతి లక్ష్మీపార్వతికి ఇచ్చారు. ఆ సభలో శ్రీ ఎన్.టి.ఆర్, శ్రీమతి జయలలిత, తెలుగు జ్యోతి సంపాదకులు, శ్రీ దైవజ్ఞశర్మ, శ్రీ దాసరి నారాయణరావు, శ్రీమతి వాసిరెడ్డి సీతాదేవి, శ్రీ వంశీరామరాజు మొదలగువారు పాల్గొన్నారు. ప్రముఖ చలనచిత్రనటుడు శ్రీ కాంతారావు గారికి ఘనంగా సన్మానం జరిగింది. ప్రముఖసినీకళాకారులెందరో పాల్గొని నటుణ్ణి అభినందించారు. తిరుపతి లడ్డూధర మళ్ళీ రాజకీయవివాదంగా మారింది!!

కేంద్ర సంగీతనాటక అకాడెమీ, రాష్ట్ర సాంస్కృతిక వ్యవహారాలశాఖ సంయుక్త ఆధ్వర్యంలో పెద్దయెత్తున జనవరి చివరివారంలో రవీంద్రభారతిలో నృత్యోత్సవం నిర్వహించారు. వెంపటి రవిశంకర్, జొన్నలగడ్డ అనూరాధ, మీనాక్షి శేషాద్రి, ఉషాగాయత్రి ప్రభృతి ప్రముఖ కళాకారులు కూచిపూడి, భరతనాట్యం, ఒడిస్సీవంటి నృత్యప్రక్రియలు అభినయించారు. శివరాత్రి, ఉగాది పర్వదినాలకు శ్రీశైలం, భద్రాచలం వంటి ప్రాంతాలలో భక్తుల వత్తిడి తట్టుకునేందుకు సన్నాహాలు మొదలైనాయి. త్రివేణిసంగంలో పుణ్యస్నానాలుచేసిన భక్తుల సంఖ్య ఒకకోటియాభైలక్షలు. దేశంలో భక్తి ఉద్యమం తీవ్రస్థాయిలో ఉన్నట్లు భావింపవచ్చు. వచ్చేనెల మళ్ళీ కలుద్దాం. అందాకా సెలవు. ప్రేమతో....

**– మీ ప్రొఫెసర్ ముదిగొండ శివప్రసాద్, ఎం.ఏ.పి.హెచ్.డి., 20 నవంబరు, 1994.**

2-2-647/132-B, Central Excise Colony, Hyderabad -500 013, AP, India, Phone: 614668.

## ఓ వీధిదీపమా

రాత్రంతా ఒంటిగా నిలిచేవు
వెలుతురు నలుగురికి పంచేవు
ఎండనక వాననక నిలిచేవు
ఎవరికి నీవైన జలి
నీకు తోడు ఒక్కటి జాబిల్లి
మంచి చెడ్డలు వారికైన
మంచి వెలుతురు నొసగేవు

– **ధూపాటి శేషకుమారాచార్యులు**

*Sarapaka, AP*

## హృదయంగమం – అభిమానుల అభినందన

– దూసి ధర్మారావు

Visakhapatnam, AP

మన తెలుగు జ్యోతి సంపాదకులు శ్రీమాన్ కిడాంబి రఘునాథ్‌గారి కుమార్తె చిరంజీవి సౌభాగ్యవతి ఉషశ్రీ వివాహం సికిందరాబాదులోని జూలూరి వజ్రమ్మ కళ్యాణమంటపంలో 1995 ఫిబ్రవరి 2వతేదీ ఉదయం వైభవోపేతంగా జరిగింది. వరుడు చిరంజీవి పెరంగూర్ శ్యామసుందర్. ఉషశ్రీ, శ్యామసుందర్‌ల జంట చూడముచ్చటగా ఉందని అందరూ అభివర్ణించారు.

రెండు మూడు దశాబ్దాలుగా అమెరికాలో ఉంటున్నా, తెలుగు సంప్రదాయాలకూ, సంస్కృతికీ ఏమాత్రం లోటురానీకుండా శాస్త్రోక్తంగా జరిగిన వివాహం ఆహూతులకు ఆనందమూ, ఆశ్చర్యమూ కలిగించింది. డా॥ వెంపటి చిన్నసత్యంగారు కళ్యాణమంటపంలో ప్రవేశిస్తూనే, ఆ వాతావరణం చూసి 'ఎంత సంప్రదాయంగా పెళ్ళి చేస్తున్నారండీ రఘునాథ్‌గారు!' అన్నారు.

రెండురోజులకు విస్తరించిన పెళ్ళివేడుకలలో ముందురోజు సాయంత్రం మగపెళ్ళివారిని ఆహ్వానించిచేసే సంబరాలు, పరిచయాలు ముచ్చటగా జరిగాయి. రెండోతారీఖు ఉదయం సుముహూర్తానికి ముందుగా లక్ష్మీపూజ వగైరా సంప్రదాయిక విధానాలు జరుగుతూ ఉండగా, శ్రీ రఘునాథ్‌గారి మిత్రులూ, శ్రేయోభిలాషులూ భారీసంఖ్యలో రావడం ప్రారంభించారు. ప్రఖ్యాత సినీనటి శ్రీమతి జమున, ప్రముఖకవులు డా॥ సి. నారాయణరెడ్డి, శ్రీ తిరుమల రామచంద్ర, శ్రీ ముదిగొండ శివప్రసాద్, శేషం సుప్రసన్నాచార్యులు, పూర్వవిద్యాశాఖ మంత్రి శ్రీ పి.వి.రంగారావు, కూచిపూడి నృత్యనాటికల రచయిత శ్రీ భుజంగరాయశర్మ, శ్రీ వెంపటి చిన్నసత్యం, శ్రీ ద్వారం భావనారాయణరావు, శ్రీ పి. రాజగోపాలరాజు, మాండోలిన్ శ్రీనివాస్ బృందం, సంగీత కళాకారులు శ్రీ పి. సూర్యారావు, కవులు శ్రీ అండవిల్లి సత్యనారాయణ, ప్రముఖ వైద్యులు డా॥ పి. ఎస్. ఆర్. మూర్తి, డి.జి.పి. శ్రీ నాయర్, శ్రీ నటరాజ రామకృష్ణ, శ్రీ దైవజ్ఞ శర్మ గారలు వచ్చినవారిలో కొందరు మాత్రమే. అందరూ నూతన వధూవరులను వేదికమీదకు వెళ్ళి శుభాక్షతలతో ఆశీర్వదించారు.

అదేరోజు సాయంత్రం మాండోలిన్ శ్రీనివాస్ సంగీత కచ్చేరీ, హృద్యంగా సాగి కొంతసేపు కళ్యాణమంటపాన్ని గంధర్వలోకంగా మార్చేసింది. అతి ప్రసిద్ధమైన 'ఎందరో మహానుభావులు', 'సామజవరగమన' వంటి కీర్తనలు అతిథులకు విందుచేశాయి.

విందుభోజనం ఏర్పాట్లలో కూడా డా॥ రఘునాథ్ దంపతుల అభిరుచీ, సంప్రదాయ నిబద్ధతా అభినందించదగినవి. ఏ పెళ్లికి వెళ్లినా మసాలాలతోనూ, పలావులతోను విసిగిపోతున్న తెలుగువారికి, పప్పులూ, పులుసులూ, కూరలూ, లడ్డూలు, జిలేబీలు, బూందీలు, వడలు వంటి సంప్రదాయపదార్థాలు చవులూరించాయి. 'మజ్జిగపులుసు' అతిథులను అలరించింది.

భోజనం వేళలో శ్రీ రఘునాథ్, వారి శ్రీమతి ప్రభ, అందరి దగ్గరకు వచ్చి, కొసరికొసరి తినిపించే ఆప్యాయత అందరికీ కలకాలం జ్ఞాపకం ఉంటుంది. డా॥ రఘునాథ్‌గారి ఆప్తమిత్రులు, రాజా–లక్ష్మీ అధినేత శ్రీ పి.వి. రమణయ్యరాజాగారూ, వారి కుమారుడు కృష్ణ, శ్రీ చిత్తరంజన్ వంటి పెద్దలు రెండురోజులూ పెళ్ళివేడుకలలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. శిరోమణి వంశీ రామరాజు శ్రీ వి.ఎస్. మూర్తి గారలు వచ్చిన అతిథులను సాదరంగా ఆహ్వానించి సహకరించారు.

ఈ పెళ్లిలో వివిధ ఘట్టాలలో ఆయా సందర్భాలకు అనుగుణంగా, శ్రీమతి ప్రభగారు తదితరులు పాడిన అనేకపాటలు శ్రావ్యంగా వినిపించాయి. మొత్తానికి ఈ వివాహం ఆహూతులలో హృదయాలలో చిరకాలం నిలుస్తుందనడానికి సందేహంలేదు.

## ఇది యాధృచ్ఛికమా?????

గత ఎనిమిది నెలలలో విచిత్రంగా, తె.క.స. పూర్వ అధ్యక్షులు, శ్రీ జొన్నాడ రామకృష్ణ (సతీమణి సావిత్రి) కుమార్తె పద్మ, శ్రీ చలికొండ రామకృష్ణ (సతీమణి విజయ) కుమార్తె ఉమ, శ్రీ భావరాజు మూర్తి (సతీమణి భారతి) కుమార్తె రజిత, ప్రస్తుత ఉపాధ్యక్షులు శ్రీమతి కొచ్చెర్లకోట నిర్మల (పతిదేవుడు పరంజ్యోతి) కుమారుడు ప్రశాంత్, తెలుగుజ్యోతి సంపాదకులు శ్రీ కిడాంబి రఘునాథ్ (సతీమణి ప్రభ) కుమార్తె ఉష, ప్రస్తుత ట్రస్టీ శ్రీ దేవరకొండ శ్రీనివాసరావు వివాహాలు ఆంధ్రప్రదేశ్‌లో జరిగాయి. అందరి తలిదండ్రులు (ఒక్క శ్రీనివాసరావు తప్ప) ఇరవైఅయిదు సంవత్సరాలకు పైగా అమెరికాలోనున్నవారే. వధూవరులు తమంతకుతామే ఎన్నికచేసుకుని శాస్త్రోక్తంగా ఆంధ్రదేశంలోనే తమ బంధువుల మధ్యన వివాహం జరుపుకున్నారు. అక్కడక్కడా విన్న మాటేమిటంటే, వివాహాలు ప్రసన్నంగా, మహోన్నతంగా జరగాలంటే తెలుగు కళా సమితి కలాపాలలో విరివిగా పాల్గొనాలని!!!!! ఏమో మరి???????

## Is it coincidental?

During the last eight months surprisingly TFAS past presidents, Sri Jonnada Ramakrishna's (wife Savitri) daughter Padma, Sri Chalikonda Ramakrishna's (wife Vijaya) daughter Uma, Sri Bhavaraju Murty's (Wife Bharati) daughter Rajita, Present Vice President Srimathi Nirmala Kocherlakota's (husband Paramjyothi) son Prashant, TJ's Editor Sri Kidambi Raghunath's (Wife Prabha) daughter Usha, our present trustee Sri D. Srinivasa Rao married in Andhra Pradesh. All the parents (except D. Srinivasa Rao's) lived in USA for more than 25 years. They chose there spouses and decided to get married in Andhra Pradesh tradtionally. The word going around is that if the marriages have to be performed effectively and smoothly, they should fully participate in the activities of TFAS!!!!!!! Is it??????





Padmapriya, daughter of Savitri and Dr. Ramakrishna Jonnada, life members of TFAS, married Dr. Raja, son of Dr. Annapurna and Umamaheshwara Rao Chennamsetti of Vijayawada on December 24, 1995 at Sathya Sai Kalyanamantapam in Hyderabad. Padma is a Bharatnatyam dancer of repute, a student of Padmini Ramachandran. Dr. Ramakrishna Jonnada was the inspiration behind the formation of TFAS in 1984 and was its First President from 1984 - 1988. He along with his family members has been participating effectively in almost all functions of TFAS.



Usha, daughter of Prabha and Dr. Kidambi Raghunath, life members of TFAS, married Shyam Sundar, son of Kasturi and Prof. P. Krishnamachar of Bhopal on February 2, 1995 at Juluru Vajramma Kalyanamantapam in Secunderabad. Usha is a Bharata Natyam dancer and a classical singer. Prabha teaches classical music in New Jersey. Dr. Kidmabi Raghunath is the Editor for Telugu Jyothi since its inception. They regularly participate in TFAS activities.



Prashant, son of Nirmala and Paramjyothi Kocherlakota, life members of TFAS, married Srilekha, daughter of Dr. Umadevi and Dr. Sivaprasad Mudigonda on December 30, 1995, in Hyderabad. Prashant is very well known to Telugu in the area through his active participation in the cultural programs conducted by TFAS. He is particularly known for his mythological roles of Krishna and Duryodhana. He was recently felicitated in Hyderabad at Sundarayya Vignana Bhavan for his acting skills in the mythological field. He is also an accomplished Tabla player and had accompanied on Tabla many famous North Indian classical musicians.

This happy event has added another very accomplished artiste to TFAS. Prashant's bride Srilekha is a very well accomplished Kuchipudi dancer, a student of the famous Dr. Uma Rama Rao. Srilekha's father Prof. Mudigonda Siva Prasad is also known to our telugus through his "Hyderabad Lekha", which appears in our Telugu Jyothi month after month. He is also an accomplished performer and acted as "Trimmarusu" in the play " Bhuvanavijayam" which has been presented at several places in U.S. in 1994.

All of us at TFAS wish the couples a long, happy and prosperous married life.

Dr. Devarakonda Srinivasa Rao, our cultural trustee, son of Indumati and Prof. D.V. Siva Rao of Tirupati, married Kanakadurga, daughter of Venkatalakshmi and Kutumbaiah Seetepalli of Vijayawada on December 17, 1994 in Tirupati, Andhra Pradesh. Srinivasa Rao works for IBM, Poughkeepsie and is a prolific writer in English and Telugu. He participated in a number of Telugu cultural activities during his stay in California. TFAS congratulates the couple and wishes them a happy and prosperous married life.

(PICTURE IN THE NEXT ISSUE

INDO-AMERICAN CULTURAL & RELIGIOUS FOUNDATION (IACRF)
(a nonprofit organization registered in New Jersey) proudly presents

*in aid of temples in India*

# TWO GRAND MUSIC CONCERTS!

**Sunday, March 26, 1995 at 3:00 P.M.**
**the** *famous*

## BOMBAY SISTERS

C. Saroja and C. Lalitha - Vocal
Usha Rajagopalan - Violin
Tanjore Subramanian - Mridangam
Sri Govindarajan - Ghatam





**Sunday, April 30, '95 at 3 P.M.**
the *sensational*

## BOMBAY S. JAYASHRI

Vittal Ramamurthy - Violin
Palani C. Kumar - Mridangam

*Both programs at*

NEW BRUNSWICK HIGH SCHOOL
1125 Livingston Avenue, New Brunswick, NJ

## TICKETS:

| | **Benefactor** (Front Rows) At door | In advance | Supporter (Remaining Rows) At door | In advance | NOTE: Advance discount tkts available until March 19 only for the first concert or for both concerts; and until April 23 only for the second concert. |
|---|---|---|---|---|---|
| Single Concert | $30 | $25 | $15 | $12 | |
| Both Concerts | | $40 | | $20 | |

## TKTS & INFORMATION:

| | |
|---|---|
| Bhargavi Sundararajan | (908) 819-0773 |
| Rajam Ramanathan | (201) 666-6811 |
| Meera Ramachandran | (609) 275-8780 |
| Savitri Ramanand | (516) 921-5944 |

Revised 2/1/95

**DIRECTIONS:**

**1) NJTP exit 9 to Rte 18 North to Rte 1 South***
**2) GS Pkwy South to exit 130 to Rte 1 South***
**3) GS Pkwy North to Rt 287 North to Rt 1 South***
**4) Rt 287 North or South to Rt 1 South***
**5) BQE (Rt 278) West to Verrazano Narrows Bridge to Rt 440 South to Outerbridge Crossing to Rt 287 North to Rt 1 South***

***On Rte 1 South, press the TL (traffic light) at Rte.130. After 2nd TL take exit for Rt 26 North (Livingston Ave.) pass 3 TLs and find the school on the left.**
***On Rte 1 North after Cozzens Lane TL in North Brunswick, take exit for 26 North (Livingston Ave.), pass 3 TLs and find the school on the left.**

## 20 Questions of the Month

*Prepared by* Bharati Kalasapudi

### LIGHT

1.What is light ?
2. How much light energy is given off by sun?
3. How much time it takes for light to travel from sun to earth ?
4. What is the speed of light?
5. What would travel faster, light under water or under space?
6. What is the brightest for of light known to us?
7. How do you see ?
8. When are light beams visible ?
9. Do snakes need solar energy ?
10.What does the color of light indicate?
11.What is a light year?
12.Which is the closest star for earth other than sun?
13.What is phototropism?
14.What is photic sneeze?
15. What are photophores?
16. Why do Life-Savers glow in dark when you bite?
17. What is a hologram?
18. Can you bounce light back k and forth?
19. Animals use light to see and what do plants use light for ?
20. Which for of light works when we use remote controls?

( Answers on page 37 )


**Dr. Nirmala Akkapeddi**
Clifton Medical Center

Where a professional and caring staff offer the most modern technology available in the area

**TRI/STAR PHYSICAL THERAPY CENTER**
(201) 777-9595

**MAIN MEDICAL IMAGING CENTER**
(201) 777-6661

**CLIFTON MEDICAL CENTER**
(201) 777-9595

1003 Main Avenue, Clifton, New Jersey 07011

- Sports Medicine
- Arthritis And Muscle Diseases
- Stroke Rehabilitation
- Post-Operative Orthopedic Cases
- Diagnostic X-Rays
- Latest Generation CAT Scan
- Ultrasound, Ecocardiogram
- Sonogram, Nuclear Medicine
- Emergency Medical Care
- Laboratory - Internists
- Surgeons, Cardiologists
- Neurologists, Podiatrists

**Daily, Evening & Saturday Appointments Available**
**Most Insurances Accepted**

# మెఱుపులు: అభివృద్ధి, మానవ సరణి

వేమూరి వేంకట రామనాథం, Piscataway, NJ

ప్రపంచంలోని దేశాలను విశాలంగా రెండుతరగతులలోనికి విభజించటం పరిపాటి అయింది. ముఖ్యంగా రెండవ ప్రపంచయుద్ధం ముగిసిన తరువాత – అభివృద్ధిచెందిన దేశాలు, అభివృద్ధిచెందుతున్న దేశాలు. ప్రతివర్గంలోని దేశాలమధ్య ఎన్నో ప్రముఖమైన వ్యత్యాసాలు ఉన్నమాట నిజమే కాని, మొత్తముమీద ఈ విభజన చాలవఱకు అంగీకరించవలసినదే.

అభివృద్ధి చెందుతున్న దేశాలలో కొన్ని శీఘ్రంగా ఉధృతంగా అభివృద్ధి చెందుతున్నయ్యి. కొరియా, టెయివాన్, సింగపూర్‌లాంటివి. ఎన్నో దేశాలు ఇంకా బాగా వెనుక పడే ఉన్నాయి. సొమాలియా, టాంజనియా, బాంగ్లాదేశ్, హెయిటీ మొదలయినవి. అభివృద్ధికి దోహదమిచ్చే కారణాలు కొన్నిదేశాలలో విరివిగా ఉన్నాయి. మిగతవాటిలో ఇంకా అంతగాలేవు అని వ్యాఖ్యానించవలసి ఉంటుంది.

చాలామంది దృష్టిలో అభివృద్ధికి కావలసిన పెట్టుబడిధనము, టెక్నాలజీ. నిజానికి ఈ రెంటికి ఎంతో ప్రాధాన్యం ఉన్నది. పెట్టుబడికి శక్తిలేని దేశం కావలసిన పరిశ్రమలను, రవాణా విద్యుత్తు మొదలయిన సౌకర్యాలను పెంపొందించ లేదు. అలాగే అధునాతనయంత్రశక్తిలేనిదే ఉత్పత్తి పద్ధతులు పాతవిగాను, అతి వ్యయ భూయిష్టంగాను ఉంటాయి. ఇతర దేశాలతో పోటీ చేసే సౌష్టవం ఉండదు. ఎగుమతులు కుంటుపడతాయి, దిగుమతులు ఎక్కువవుతాయి. ఈ విధంగా విదేశద్రవ్య విషయికంగా దేశం బాగా దెబ్బతింటుంది, బహుశా అప్పులపాలవుతుంది.

అయితే, పెట్టుబడిధనము, యంత్రశక్తి ఉంటే చాలునా అన్నది పెద్దప్రశ్న. ఇవి ఉపయోగించగల ఉన్నత నిర్వాహకశక్తి కూడా ఉండాలి. ఇదికూడా ఒప్పుకుందాం. ఇవి చాలునా అభివృద్ధిని తప్పనిసరిగా కలిగించేందుకు?

దీనికి సమాధానంగా నేను ప్రతిపాదిస్తున్నాను. అవిచాలవు అని, వాటికన్న ముఖ్యమైనది మానవసరణి అని – అనగా 'హ్యూమన్ ఫాక్టర్'. నేను యునైటెడ్‌నేషన్సు ఉద్యోగరీత్యా అనేక దేశాలు తిరిగాను. వాటి అభివృద్ధిని గుఱించినతపనయే నా ఉద్యోగలక్షణం. వెనకపడ్డ దేశాలకు ఏ విధమైన సలహా యిస్తే వాటిని అభివృద్ధి మార్గంలో పెట్టిన వాళ్ళమవుతాము, అన్న పలవరింత నిరంతరం నాలో నాబోటి ఉద్యోగస్థులలో, ఉండేది ఉంటుంది. అతిశ్రద్ధతో ఈ సమస్య నాలో నేను చాలాకాలంగా చర్చించుకొన్న ఫలితంగా, నాకు తట్టినదేమంటే అభివృద్ధికి అన్నిటికన్న ప్రధానమైనది మానవసరణి అని. ఇది ధనము, యంత్రమువంటి భౌతికవస్తువు కాదు. వాటికి అభివృద్ధి, జీవనం కలిగించే మానవదృక్పథం, ప్రవర్తన, ధ్యేయవ్యవస్థ.

సంస్థలనిర్వహణలో – అనగా 'మానేజ్‌మెంట్' లో – నైపుణ్యం, నైశిత్యం ఈ దేశాలలో తక్కువ. అది తప్పక ఇనుమడింపజేయాలి నిజమే. కాని యిది నేను ప్రసంగించే మానవసరణికి చెందదు. తుది పక్షంలో ఈ శక్తని తొలిరోజులలో – దశలలో – విదేశాల నుండి తెచ్చుకోవచ్చు అవసరమయితే పైగా కొంతగానైనా వలసినస్థాయిలో దేశీయులుకూడ జ్ఞానార్జనద్వారా యిది సంపాదించ వచ్చును. కాని యిది నా మానవసరణి నిర్వచనానికి అవతలగానే ఉంటుంది.

ఒక ముఖ్యమైన హెచ్చరిక. నేను ఉపయోగించే మానవసరణి అన్నమాటలో ఉన్నభావం నైతిక స్థాయికి చెందినది కాదు. అనగా ప్రజలు నైతికంగా 'మంచి'వారు అయితే అన్ని విధాల మంచిదే, అభివృద్ధికి అది అవరోధంకాదు, ఎంతో సాయంచేస్తుంది. కాని నేను వాడే యీ శబ్దం యొక్క అభిప్రాయం వేఱు. కొన్ని ఉదాహరణలు ఇది వ్యక్తం చేస్తాయి.

ఆఫ్రికాలో చాలా దేశాలలో సగటుమనిషికి పొదుపుచేయవలెనన్న అభిలాష అంతగా ఉండదు. ( నేను మాట్లాడేది మిలియన్లను గురించి, ధనం సమకూర్చుకొన్న కొలదిమందిని గూర్చికాదు) అడవులు ఎల్లలలో పెరిగిన చాలామందికి తమ చిన్న ఊరిలోని వారందఱు తమ చిన్న తెగవారందఱు, ఒక కట్టు. ఎవరికి ఏది ఉన్నా – తిండిగాని, మిగత వసతులుగాని, బహుజనం అవి అనుభవించటం ఏదో సాముదాయకమైన హక్కులాగ వారికి పరిపాటి (ఎవరైనా తన ఊరివాడు తన ఆఫీసుకు వస్తే 'నా సోదరుడు' అని అందఱకు పరిచయంచేస్తాడు. మొదటలో 'ఇతనికి ఇంతమంది సోదరులా' అని ఆశ్చర్యపడేవాణ్ణి. క్రమంగా తెలిసింది రహస్యం.) ఇది వారిలోని మానవసరణి. ఈ రోజులలో దీని ఫలితం ఆర్థికభాషలో విప్పిచెప్పవలెనంటే, వారిలో పొదుపు చేసే కాంక్ష తక్కువ అన్నమాట. అర్థికాభివృద్ధికి పొదుపు ఒక ముఖ్యస్తంభం. దానిని బట్టి పెట్టుబడి ఉంటుంది. దానిని బట్టి...ఇలా అభివృద్ధి పరిణామాలు చెలరేగుతాయి.

ఈభావమే మిగతవిషయాలలో కూడ చూడటానికి చిన్నవి – ఇమిడి ఉంటుంది. దుకాణంలో అమ్మగా వచ్చిన సొమ్ము అంతా లాభం అనుకోనో, ఖర్చులు లెక్కపెట్టి మిగిలినదానిలో కొంత వెనుక వేసుకోవాలి అన్న ఊహ లేకో, అతివేగంగా ఖర్చుపెట్టారనుకోండి, కొద్ది రోజులలో వ్యాపారం దివాళా తీస్తుంది.

కారు ఒకటి ఎలాగో వచ్చిందనుకోండి, అది సరిగా మనుపుకోగల ఉద్దేశ్యం ఉండదు ఎందఱిలోనో, కొన్నాళ్ళకు అది మూలపడుతుంది. అంటే పెట్టుబడివస్తువులను సరిగా ఉంచుకోవాలని, అది భౌతికంగా నిరుపయోగమయ్యేనాటికి వాటిస్థానంలో ఇతరవస్తువులను నెలకొల్పగల నిధి పేర్చబడి ఉండాలని, వారిమనస్సులో నాటుకొనిలేవు.

ఇవి మానవసరణిలోని తాత్పర్యం సూచిస్తాయి. ఈ సరణిలో మార్పు వస్తే కాని అభివృద్ధికి స్థిరమైన బీజం పడదు. ఇది మెల్లగా మారుతున్నది, కాని వలసినంతగా కాని, వలసినంతవేగంగా కాని పరిణామం గోచరించటంలేదు, అభివృద్ధి కుంటుపడుతోంది.

ఏ ఒక్క దేశాన్ని పేర్కొనకుండా యీ వ్యాసం ముగిస్తాను. అభివృద్ధికి ఒక ముఖ్య ప్రాతిపదిక ఏమంటే, తన విద్యుక్తధర్మంలో తనకువలసిన నైపుణ్యం స్పష్టంగా ఉండాలి, తనకు విధింప బడిన పని మఱొకరు ప్రతిక్షణము చూస్తూ ఉండకపోయినా నూటికినూరుపాళ్ళూ సమగ్రంగా సమాప్తిచేయాలి. తన విధినిర్వహణలో తనకు గర్వం ఉండాలి, అందులో లోపించటంలో సిగ్గు అనుభవించే మనస్థితి వుండాలి. ఈ వాక్యం ఏ పనికైనా, వృత్తికైనా వర్తిస్తుంది, యూనివర్శిటీ ఉపాధ్యాయులకు సయితం. ఇలాంటి మనస్థితి బహుళంగా సర్వసాధారణంగా ఉంటే, ఆ దేశంలోని మానవసరణి అభివృద్ధి స్ఫోరకంగా ఉంటుంది. అదిలేనంత కాలం ఎంత ధనశక్తి, యంత్ర శక్తి ఉన్నా, అభివృద్ధికుంటుపడుతుంది.

(ఒక నవ్వువచ్చే ఉదాహరణ – ఒక దేశంలో ఒక విదేశనిర్వాహకుడు తాను నియమించినపనిని ఉద్యోగులు సరిగాచేయకుండటం గమనించి, 'చూడండి, మీరు సరిగా పని చేసి ఉంటే యీ వలయంలో ముల్లు ఈ బరువు దగ్గఱకు వస్తుంది. అది రానంతకాలం మీరు సరిగా పని చేయలేదని నాకు తెలుస్తుంది.' అన్నాడట. మఱునాటికి, వారందఱు కూడపలుకుకొని తమ కండబలం ఉపయోగించి ఆముల్లును కావలసిన

బిందువు దగ్గఱకు బలాత్కారంగా నిలిపి, ' చూడండిసార్' అన్నారట. ఫలితం పని జరిగియుండలేదు సరిగదా, ఆ యంత్రం చెడింది.)

మఱొక అంశం. ఆర్థికవ్యవస్థలు పెక్కుమంది కలయిక మీద ఆధార పడి ఉంటాయిగదా. కలిసి పని చేయవలసినవారిమధ్య పరస్పరవిశ్వాసం ఉండాలి. గృహనిర్మాణంలో ద్వారం ఎత్తే పని, గోడలు తగిన ఎత్తులో నిలిచి ఉండటంమీద ఆధార పడి ఉంటుంది. ఇది కావలసిన సిమెంటు, రాళ్ళు ఏర్పడి ఉండటం మీద ఆధార పడి ఉంటుంది. అనుకొన్న సమయానికి ద్వార ప్రతిష్ఠ జరగాలంటే అది యిందఱి పారస్పర్యం మీద ఆధారపడి ఉంటుంది. వడ్రంగి వచ్చి, మేస్త్రీరాక, మేస్త్రీవచ్చినా తగిన సిమెంటు మొదలయిన వస్తువులు జమ అయివుండక, ఇలాంటి పరిస్థితులలో ఆ గృహ నిర్మాణం అనుకొన్నవిధంగా, కాలంలో వ్యయంలో పూర్తికానే కాదు. (సరే, ఎప్పుడో ఎలాగో ఒకలాగు అవుతుంది అనుకోండి.) ఇలాటి మానవసరణికి అభివృద్ధికి సాంగత్యం పొసగదు.

ఇంకొక విషయంసూచించి వదులుతాను. అభివృద్ధికి కార్యకాలాపంలో ఒక క్రమం ఉండాలి. నేటి పరిస్థితులలో చాల దేశాలలో ప్రభుత్వాధికారుల అంగీకారంమీద చాల విషయాలు ఆధారపడి వుంటాయి. యంత్రాలయం ఎక్కడ నిర్మించాలి, దానికి వలసిన నీటిసదుపాయం ఉన్నదా, టెలిఫోను దక్కుతుందా, ముడిపదార్థాలు దొరుకుతాయా, దిగుమతిచేసుకోవలసిన పరికరాలకు అనుమతి లభిస్తుందా, విదేశద్రవ్యం కావలసిన ఎత్తులోలభ్యమవుతుందా, బ్యాంకులో ఋణం చిక్కుతుందా ఇవన్నీ సమస్యలే. వీటి ఏర్పాట్లలో చాలా దేశాలలో అభివృద్ధికి ప్రయత్నాలు జరుగుతున్నాయి కాని, అవి పెక్కుచోట్ల కాగితంమీద కాని నిజానికికాదు. ఆటంకం ఎక్కడ మొలకలెత్తుతుందంటే చట్టంలో మార్పులు వస్తున్నా, సగటు ఉద్యోగి, ఒక్క గవర్నమెంటులోనే కాదు, దృక్పథంలో మార్పువలసినంతగా రావటం లేదు. ముందు, 'లేదు', 'కష్టం', 'అబ్బే' అని ప్రతిస్పందించే అలవాటుపోవాలి. ప్రప్రథమంగానే 'మీరుకోరేది జరుగుతుందండీ, నేను సహకరించగలను' అనే పరివర్తనరావాలి. 'ఏదైనా ఆటంకం ఉంటే మనంకలిసి ఆలోచించి తొలగించుదాము' అన్న దృక్పథం ఏర్పడాలి, 'అబ్బే యిది జరగదే, సరే చూద్దాం' అన్న చూపుకు బదులుగా ఇలాంటిమార్పులో గర్వం అనుభవించాలి. ఇది అంత తేలికగా సంభవించే పరివర్తన కాదండీ. అసలు కావలసిన అధికారి (లేక గుమాస్తా) 'సీటులో లేదు' అన్నదే దినాల తరబడి అనుభవంగా, చాలా దేశాలలో చాలా మందికి!

ఇలా చెప్పుకు పోవచ్చును. కాని ముగిస్తాను. నేను సూచించిన తరహాలో మానవసరణిలో మార్పులువస్తే అభివృద్ధి తప్పనిసరిగా లభిస్తుందా అంటే 'ఏమో!' అవిలేని పక్షంలో మాత్రం అభివృద్ధి స్థిరమైనపద్ధతిలో కల్గబోదు. కావాలంటే విదేశీయుల పెట్టుబడులతో కొంత పెరుగుదల కలగవచ్చును, కాని దీర్ఘకాలంలో కుంటుపడని అభివృద్ధిమాత్రం ప్రాప్తం కాదు.

****




తెలుగు వారికి ప్రత్యేకంగా
తెలుగులోనే సంప్రదింపులు

**TASNEEM, M.D.,**

PEDIATRICS

Infants, Children and Adolescents

**Office Hours By Appointment**

**136-30 Sanford Avenue, Suite B**
**Flushing, NY 11355**

**(718) 358-3100**

Full Color • High Quality • Budget Based

**Arangetram**

Invitations & Programs

*Each Uniquely Designed*
*in consultations with*
*the Guru, Parents and Disciple.*





**ACCU-PRINTS, Inc.**
**(609) 627-2228**

# సూరీడత్తయ్య కొడుకు పెళ్ళి

సింగరాజు నాగలక్ష్మి, Hyderabad, AP

అసలు ఈ గొడవంతకీ ముఖ్యకారణం ఎవరనుకున్నారూ? ఇంకెవరూ? మా బాల!

బాల అంటే నా డియరెస్ట్ ఫ్రెండు. బాలా త్రిపురసుందరీ దేవి. వాళ్ళాయనకి విజయవాడలో పెద్ద ఉద్యోగం. పిల్లలేమో ఇక్కడ చదువులు. ఇంటరు చదివే పిల్లల్ని అటూ ఇటూ తిప్పితే వాళ్ళకి ప్రొఫెషనల్ కోర్సుల్లో ప్రవేశార్హత ఉండదు కదా! అందుకని వాళ్ళిక్కడ అమ్మమ్మగారింట్లో, తనూ ఆయనా విజయవాడలో.

ఎంత అమ్మా నాన్నగారూ పిల్లల బాధ్యత తీసుకున్నా తనూ కొంత పట్టించుకోవాలి కదా! పైగా రాకపోకలు ఖర్చులేని రైల్వే ఉద్యోగమాయె. అందుకని దాదాపు ప్రతివారం ఇక్కడికి వస్తుంటుంది. వచ్చిన రోజు కాక మరో రోజు ఉండే అవకాశం ఉన్నప్పుడల్లా నాకు ఫోన్ చేస్తుంది. లంచ్ టైముకి ఓ గంట అటూ, ఓ గంట ఇటూ కలుపుకుని ఆఫీసు నుంచి వెళ్ళి కాస్సేపు కులాసాగా కబుర్లు చెప్పుకు రావటం నా కలవాటే. అలా ఓసారి వెళ్ళినప్పుడు మాటల సందర్భంలో అంది.

'నీ దృష్టిలో చక్కటి పిల్ల ఎవరైనా ఉంటే చెప్పు మా సూరీడత్తయ్య కొడుకు ఉన్నాడు. బహుమంచివాడు.' అని.

ఇలాటివి ఏవైనా వింటే వివరాలు చప్పున సేకరిస్తాం కదా! ఎందరో వెతుకుతూ ఉంటారు. ఆడపిల్లల వాళ్ళు మగపిల్లల్ని, మగపిల్లలవాళ్ళు ఆడపిల్లల్నీను. ముఖ్యంగా మహాసముద్రం లాంటి ఆఫీసులో పని చేస్తున్నందుకేమో, మాలాటి వాళ్ళని ఎందరో అడుగుతూ ఉంటారు. అందుకే ఎవరైనా ఇలాటి కబురు చెప్పడం ఆలస్యం, వెంటనే మా మెదమీది కంప్యూటర్ మెమొరీలో రికార్డు చేసేస్తాం.

'చెప్పు చెప్పు బాలా! అబ్బాయి ఏం చేస్తున్నాడు? ఎక్కడ ఉంటాడు? వాళ్ళకి ఏమేం కావాలి?' అన్నాను సహజమైన ఉత్సాహంతో.

'అన్ని ప్రశ్నలా?' విసుక్కుంది వెంటనే అంది 'ఎవరమ్మాయికి?'

'ఎవరామ్మాయి అన్నది ఇంకా దృష్టిలో లేదు. ఎవరైనా అడిగితే చెప్తాను.' అన్నాను.

'అబ్బాయి పేరు డా. రాధాకృష్ణ. కెమిస్ట్రీలో డాక్టరేట్ ఉంది. అమెరికాలో అసిస్టెంట్ ప్రొఫెసరుగా ఉన్నాడు. కాస్త...మరీ కాదులే. కాస్తంటే కాస్త పొట్టివాడు. కాబట్టి ఎవరికి పడితే వాళ్ళకి కాకుండా పొట్టి పెళ్ళికూతుళ్ళకే చెప్పు.'

'మరి శాఖా భేదం...ఇత్యాది అడ్డంకులు కావా?'

'బ్రాహ్మలయితే చాలు అనుకుంటాను. అయినా ఈ రోజుల్లో అవన్నీ ఎవరు పట్టించుకుంటారు? మరీ చాదస్తంగా అడుగుతావేం?'

'అలా అనకు. ఈ పట్టింపులు ఈ రోజుల్లో కూడా నిక్షేపంలా ఉన్నాయి. మొన్న ఒక తెలగాణ్యుల అబ్బాయి, వెలనాట్ల అమ్మాయి పరస్పరం ఇష్టపడి పెళ్ళి చేసుకుంటే వీళ్ళ పెద్దలూ, వాళ్ళ పెద్దలూ జుట్టూ జుట్టూ పట్టుకున్నారు. వియ్యపురాళ్ళిద్దరూ మా ఆఫీసే. అందుకని బాగా తెలుసు.'

'అలా అయితే సూరీడత్తయ్య నీకూ తెలుసుగా. ఓరోజు వెళ్ళి కనుక్కో నువ్వే. లేకపోతే మళ్ళీ నే వచ్చినప్పుడు అడిగి చెప్తాలే. సాయంత్రం 'శాతవాహన'లో ప్రయాణం లేకపోతే నేనే అడిగి చెప్పేదాన్ని' అంది బాల.

* * * * * * * * * * * *

సోమవారం ప్రొద్దుటే వైదేహి వాళ్ళ సెక్షనుకి వెళ్ళాను. మా బావగారు అగ్రికల్చర్ డిపార్టుమెంటులో పని చేస్తున్నారు. పి. ఎఫ్. అకౌంటు స్లిప్పు రాలేదనీ తెచ్చిపెట్టమనీ ఉత్తరం రాశారు. నా ఫ్రెండ్ వైదేహి అదే సెక్షన్‌లో ఉంది. నంబరు చెప్పి అకౌంటు స్లిప్పు అడిగాను.

ఇంతలో అనంతలక్ష్మిగారొచ్చారు అక్కడికి.

'ఇదిగో లక్ష్మీ! నేను నీ దగ్గరకే వద్దామనుకుంటుంటే ఇక్కడే కలిశావు సంతోషం.' అంది.

'దేనికండీ?' అన్నాను ఆశ్చర్యంగా. ఆవిడకీ, నాకూ పరిచయమే తప్ప చెప్పుకోదగ్గ స్నేహబాంధవ్యాలు ఏమి లేవు.

'మీ శాఖవాళ్ళమ్మాయే ఒక మంచి అమ్మాయి ఉందోయ్. వాళ్ళ ఊళ్ళోనే కెమిస్ట్రీ లెక్చరర్‌గా ఉద్యోగం చేస్తోంది. వాళ్ళ మేనత్తగారు ఈ మధ్యనే మా యింటి పక్కన ఇల్లు కట్టుకుని వచ్చారు. సెలవుల్లో ఆ పిల్ల వస్తే చూశాలే, దీపంలా ఉంది. వాళ్ళు ఎవరైనా ఉంటే చెప్పమని నన్నడిగారు. నువ్వు ఇదివరకెప్పుడో చెప్పినట్టు గుర్తు. మీ దగ్గర చుట్టాల్లో చాలామంది అబ్బాయిలున్నారని.' ఆయాస పడుతూ అడిగిందామె.

'ఇప్పుడా అబ్బాయిలు చాలామంది గృహస్థులయిపోయారండీ, అయినా చెప్పండి. ఇంకెవరైనా ఉన్నారేమో చూద్దాం.'

'పిల్ల పేరు పవిత్ర, కెమిస్ట్రీ ఎమ్.ఎస్సీ. చేసింది. తండ్రీ, అన్నయ్యా, అక్కయ్యా ముగ్గురూ డాక్టర్లు. అన్నయ్య నిమ్స్ లోనూ, అక్కయ్య లోకబాయి హాస్పటల్‌లోనూ చేస్తున్నారు. తండ్రి సుదర్శనరావుగారని మదనపల్లిలో మంచిడాక్టరుగా పేరుపడ్డారు. ఈ పిల్లా అక్కడే ఉద్యోగం. మంచి కుటుంబంలో ఈ పిల్లని ఇవ్వాలని అందరి తాపత్రయమూనూ. చిన్న పిల్ల కదా! నలుగురికీ ఎంతో ముద్దు. కాకపోతే పిల్ల కాస్త పొట్టిగా ఉంటుంది. ఈ కాలపు పిల్లల్లా అంత బారుగా ఉండదు. కాబట్టి వచ్చే పెళ్ళికొడుకు కూడా కాస్త కురచవాడయితే ఈడూ, జోడూగా ఉంటారని వాళ్ళమ్మ ఆలోచన.'

'ఫ్లాష్‌లో వెలిగింది ఊహ. 'బాలా వాళ్ళ సూరీడత్తయ్య కొడుకు, రాధాకృష్ణ. పొట్టివాడు – పొట్టిపిల్ల కావాలంటూ' చెప్పిందిగా బాల. వెంటనే అడిగాను.

'అయితే అనంత లక్ష్మిగారూ! వాళ్ళకి శాఖాభేదం పట్టింపు ఉందా? నాకు తెలిసిన ఒక మంచి వైదీకి పెళ్ళికొడుకున్నాడు.'

'అలాటి పట్టింపులు ఆడపిల్ల వాళ్ళకి ఉండవమ్మా! చదువు ఉద్యోగం ఉన్నాయంటే చాలు. ఇంతకీ పెళ్ళికొడుకు ఏమిటి? వివరాలు చెప్పు.'

బాల చెప్పిన వివరాలు టక టకా చెప్పేశాను. ఆవిడకి ఎంతో నచ్చాయి. వెంటనే మరో పని నాకే పురమాయించింది.

'కాస్త నువ్వే వెళ్ళి వాళ్ళను కనుక్కుని చెప్పు. అన్ని వివరాలు చెప్పు. వాళ్ళకి నచ్చాయంటే వెళ్తాం' అంది.

నాకు అది సబబుగానే అనిపించింది. ఎటూ మళ్ళా బాల వచ్చినప్పుడు వెళ్తాను కదా! కనుక్కుందామనే అనుకున్నాను. తర్వాతెప్పుడో సూరీడత్తయ్యగారింటికి వెళ్ళి కనుక్కునిరమ్మన్నారంటూ అనంత లక్ష్మిగారికి చెప్పనూ చెప్పాను. మంచి పని చెయ్యడానికి కాలహరణం దేనికి?

* * * * * * * * * * * *

దాదాపు మూడు నెలల తర్వాత అనంత లక్ష్మిగారు కాంటీన్‌లో కనపడితే అడిగాను పొరపాట్న 'వెళ్ళొచ్చారా? ఏమయిందీ?' అంటూ.

'బుద్ధిలేక వెళ్ళాం లక్ష్మీ వాళ్ళింటికి. నువ్వు చెప్పావంటే మంచివాళ్ళయి ఉంటారనుకున్నా. కానీ మోసపోయాను.' అందావిడ విసురుగా.

తెల్లబోయాను. నాకేం అర్థం కాలేదు. 'విశదంగా చెప్పండి. ఏమిటలా కోపంగా అనేశారూ?' అన్నాను కాస్త శాంతం తెచ్చిపెట్టుకొని.

'మీ పిల్ల ఏమంత చదువుకుందని ఇంత పెద్ద సమ్మంధం అడగ చ్చారూ?' అన్నదావిడ. మరి వివరాలన్నీ ముందు నువ్వు వెళ్ళి చెప్పావు. ఆవిడ రమ్మంటేనే కదా వెళ్ళాము. మళ్ళీ ఈ మాట అనటం మాకు నచ్చలేదు. ఎంతసేపూ 'పిల్లను అమెరికా ఎలా పంపదల్చుకున్నారూ? మీకు ఏవిధమైన పలుకుబడి ఉంది?' ఇలాంటి ఆరాలు తీసింది. మాకు విసుగేసి జాతకమూ, ఫొటో తీసుకొచ్చేశాము. ఈ మాత్రం భాగ్యానికి నాలుగుసార్లు

తిప్పుకుంది వాళ్ళింటిచుట్టూను. అయినా అదేం మనిషి బాబూ?' ఈ కష్టమంతా నావల్లే జరిగినట్టు అక్కసంతా నామీద వెళ్ళగ్రక్కి వెళ్ళిందావిడ.

'బుద్ధి గడ్డితిని ఇలా పెళ్ళి సంబంధం చెప్పాను. ఇక ముందు ఇలాటి పని చెయ్యను.' అని గట్టిగానే అనేసుకుని, టప టపా లెంపలేసుకున్నాను ఆఫీసూ, కాంటీనూ అన్న మాట మర్చిపోయి.

* * * * * * * * * * *

పొద్దున్నే బాల దగ్గర్నుంచి ఫోను – తప్పకుండా మధ్యాహ్నం రమ్మనీ, ఏదో విశేషం చెప్తాననీను. పరుగెట్టుకెళ్ళి సూరీడత్తయ్య, అనంతలక్ష్మి సంవాదం చెప్పాలనుకున్నాను.

ఆఫీసుకురాగానే అర్జెంట్‌గా చూడవలసిన వ్యవహారం ఒకటి వచ్చింది. ఎట్టి పరిస్థితిలోనూ సాయంత్రానికల్లా జవాబు సిద్ధమయిపోవాలని, అందరి తోటీ త్వరత్వరగా పనిపూర్తి చేయించమనీ చెప్పారు మా ఆఫీసరు.

విడిగా రూముల్లో కూర్చునే ఆఫీసర్లకేం? సునాయాసంగా చెప్పేస్తారు. 'తయారు చేయించు, అయ్యేలా చూడు.' అంటూ. నలుగురి మధ్యా సెక్షన్‌లో కూర్చునే మాలాటి చిన్న ఆఫీసర్లదే తంటా. 'నువ్వు చెయ్యి.' అంటే హాయిగా చేసెయ్య వచ్చు, 'చేయించు' అంటేనే వస్తుంది తంటా. అక్కడికీ నా దగ్గర పని చేసేవాళ్ళందరూ బంగారుకొండలు. సమిష్టి కృషితో ఆ అర్జెంట్ వ్యవహారం ముగించే సరికి సాయంత్రం అయిదున్నరా అయింది.

ఏమయితే అయింది. బాలను ఈ రోజు చూడాల్సిందే అనుకున్నాను. ఆలస్యంగా వస్తానని ఇంటికి ఫోను చేసి, ఆటోలో కూర్చున్నాను. మరో అరగంటకంతా బాలా వాళ్ళింటి దగ్గర ఉన్నాను.

'హాయ్! అత్తా!' అంటూ ముఖం నిండా నవ్వు నింపుకుని ఆహ్వానించింది బాల కూతురు ఛాయ. నేనింకా జవాబివ్వక ముందే, 'అమ్మా, అమ్మమ్మా సూరీడత్తయ్యగారింటికి వెళ్ళారు. వచ్చేస్తారులే, కూర్చో' అంది.

'నువ్వెళ్ళి పిలవ్వా తల్లీ! నే మళ్ళీ త్వరగా ఇంటికెళ్ళాలి.' అంటున్నానో లేదో సుడిగాలిలా వచ్చింది బాల. 'మధ్యాహ్నం రమ్మన్నాను, ఇప్పుడా రావటం?'

'ఎప్పుడొచ్చినా అమ్మగారు ఇంట్లో ఉంటారన్న నమ్మకం తక్కువ కదా?'

'అది కాదు లక్ష్మీ. సూరీడత్తయ్య కొడుకు, అదే నీ కప్పుడు చెప్పాను రాధాకృష్ణ – అతను అమెరికాలో పెళ్ళాడేసి వాళ్ళమ్మకి ఓ చక్కటి ఉత్తరం రాశాడు. అది చదివి చదివి ఆవిడ దిగులు పడుతుంటే ఓదార్చటానికి అమ్మ వెళ్ళింది. ఆ ఉత్తరం మరోసారి చూద్దామని నేను వెళ్ళాను. భలే రాశాడులే.'

ఈసారి ఆశ్చర్యపోవటం నావంతయింది. 'అరే! అంత హఠాత్తుగా... పెళ్ళి అయిపోయిందా?'

'హఠాత్తుగా అయిపోయింది కాని ఇది విను.'

'అనుకూలం, విమలాంగీం, కులజాం
కుశలాం, సుశీల సంపన్నాం
పంచ లక్షణాం భార్యాం పురుషః
పుణ్యోదయాల్లభతే.'

'ఒక్కసారిగా సంస్కృతంలోకి దిగితే నాకేమన్నా అర్థం కావాలా వద్దా వివరంగా చెప్పు' విసుక్కున్నాను.

'నాకు మాత్రం అర్థం అయిందా ఏమిటి? అందుకే రాధాకృష్ణ రాసిన వివరమే నీకు చెప్పటానికి మరోసారి చదివి వచ్చా. ఇదిగో ఈ సుభాషితం కూడా అరచేతిలో రాసుకొచ్చా.

అనుకూల – ఒద్దికగా ఉండేదీ
విమల – స్వచ్ఛమైనదీ
కులజ – మంచి కులంలో పుట్టినదీ
కుశల – చక్కటి ఆరోగ్యం కలదీ
సుశీల – మంచి గుణంతో అలరారేదీ

అయిన పిల్ల దొరకటం పురుషుడి అదృష్టమట. అందుకని అన్ని లక్షణాలూ ఉన్న కాథీని రాధాకృష్ణ పెళ్ళాడేశాడుట. ముద్దుగా 'కాత్యాయనీ' అని పిల్చుకుంటున్నాడట.'

'రత్నం లాంటి పిల్లాడే. ఏ సువర్ణపుష్పాలతో నోచిందో ఆ కాథరీను. సూరీడు చాదస్తంగా వంక పెట్టి మన దేశపు పిల్లలకి అవకాశం లేకుండా చేసింది. 'వాపోయింది బాలా వాళ్ళమ్మ. ' 'మనదేశంలోనే పెళ్ళిచేసుకుని వెళ్ళాలనుకున్నాడు వాడు. కానీ ఈ తల్లీ తండ్రీ పడనిస్తేనా? ఆగినన్ని రోజులు ఆగాడు. చూసినన్ని రోజులు చూశాడు. వీళ్ళ ఎంపిక ముగిసేలా లేదని వాడే అక్కడ చూసుకుని పని సులువు చేసేశాడు.'

'బాగా చెప్పావు.' అంది బాల. నాకిక అనంత లక్ష్మిగారి అనుభవం చెప్పాలని అనిపించలేదు. వెళ్తానంటూ లేచాను.

'ఇదిగో అత్తా! నేను టీ పెట్టాను తాగవూ?' అంటూ కప్పు చేతికిచ్చింది ఛాయ. 'భయం లేదు నువ్వు జీవిత భీమా చేసేవుంటావు కదూ!' హాయిగా నవ్వేశాము అందరం.

రాధాకృష్ణ రాసిన శ్లోకం ఎంతో బావుంది. పెళ్ళి కూతురికి కావలసిన లక్షణాలు ఇవన్నమాట. ఇందులో ఎక్కడా కట్న ప్రసక్తే లేదే అని ఆలోచిస్తూ ఇంటికి బయల్దేరాను. * **




తెలుగు కళాసమితి మ్యాకిర్ప్, ఆంధ్రజ్యోతి సంయుక్త నిర్వహణలో జరిగిన పోటీలో రూ. 100ల బహుమతికి ఎంపికైన కార్టూను

తిన్ననికి అతని తల్లి ప్రతిరోజూ ఉదయము స్నానము చేయించి, విభూతి పెట్టేది - అంది అమ్మమ్మ, సోమూతో.

'అదా, అమ్మమ్మా, తిన్నడు విభూతి తిని అంత గొప్పవాడయాడన్న మాట.'

—బి శ్రీనివాసు, రావివారిపాలెం

బుధవారం ప్రొద్దుట బంగార్రాజు కళ్లు తుడుచుకుంటూ పేపరు తెరవగానే మొదటి పేజీలో తాటికాయలంత అక్షరాలతో కనిపించింది :

'ఫైర్ ఇన్సూరెన్స్ కంపెనీకి అగ్ని ప్రమాదం.'

—ఎమ్ దేవేందర్, విజయవాడ-2

పశ్చిమ జర్మనీలో తయారైన ఒక వెంట్రుక వాసి పరికరాన్ని అభిప్రాయం నిమిత్తం అన్ని దేశాలకు పంపించి, ఎవరికి తోచినది వారిని రాయమన్నారట. బ్రిటిషర్లు దానికి ఒక నట్టు తయారు చేశారు. అమెరికనులు దానికి ఒక బాక్సు తయారుచేశారు. ఫ్రెంచివారు దాని సౌందర్యం అభివర్ణించారు. జపాన్‌వారు 'మేడ్ ఇన్ జపాన్' అని అలాంటిదే చేసి పంపారట.

—అమ్మాజీ, దుబెయ్

**PACIFIC CONTRACTS, INC.**
INTERNATIONAL TRADE & COMMUNICATIONS
434 Ridgedale Ave. #11-108, East Hanover, NJ 07936 USA
PHONE: 201-882-9083 FAX: 201-882-4286

Presents.......

# YOUR FINANCIAL ROAD MAP ONTO THE INFORMATION SUPER-HIGHWAY

**INVESTMENT OPPORTUNITY**

in

**Interactive Television**




For more information on:

***** Low Long Distance Rates,

***** Investment Opportunity,

Call your Business Partner:

Srinivas Polavarapu at:

201-882-9083

***BUSINESS & INVESTMENT OPPORTUNITIES IN COMMUNICATIONS**
*** MEDICAL COLLEGE ADMISISONS * LOW LONG DISTANCE RATES.**

**79¢ *** per minute TO INDIA - FROM 9PM - 9AM 7 DAYS A WEEK STANDARD EASTERN TIME

**PRE PAID CALLING CARD**

* 6 Second Billing * No Surcharge
* 0.20 ¢/ minute within the USA
* FROM ANY PHONE TO ANY WHERE
* CALLING CONVENIENCE

| | | | |
|---|---|---|---|
| AUSTRALIA | 0.39¢ | * GERMANY | 0.39¢ |
| HONGKONG | 0.49¢ | * JAPAN | 0.49¢ |
| KOREA | 0.59¢ | * MALYASIA | 0.59¢ |
| SINGAPORE | 0.45¢ | * SWISS | 0.39¢ |
| TAIWAN | 0.49¢ | * U.K. | 0.29¢ |

ALL ABOVE RATES ARE OFFPEAK, INITIAL PURCHASE OF CARD $22.50
PLUS $260 REQUIRED TO BE ELIGIBLE FOR THESE RATES
FOR MORE INFORMATION, CALL PACIFIC CONTACTS, INC.
Tel: 201-882-9083 Fax: 201-882-4286

* Some Restrictions may apply

**99¢ *** per minute TO INDIA - FROM 9AM - 9PM 7 DAYS A WEEK STANDARD EASTERN TIME

# హేపీలు

– బేతనపల్లి బోస్, Fairlawn, NJ

సుకుమార్ పుట్టినప్పుడు చాలా సుకుమారంగా పుట్టాడు. ఎవరు సుకుమారంగా పుట్టరు అని అనుకుంటే తప్పే! హి వాజ్ స్పెషల్. వెరీ స్పెషల్. డెలివరీటైమ్‌లో వుండే కష్టంలేకుండా సిజేరియన్‌తో ఈజీగా ఈలోకంలో పడ్డాడు. పుట్టినప్పుడు అందరు పిల్లలూ ఏడుస్తారు. ఎందుకులే కష్టపడి ఏడవడం అనుకొని చిరునవ్వు నవ్వి అందరినీ సంతోషంలో ముంచేశాడు. ఏమిటి ఈ విడ్డూరం అనుకొని డాక్టర్లు టెస్టుమీదటెస్టు చేసి నార్మల్ అన్నారు. సంతోషం.

పుట్టి నాలుగుగంటలు అయినా ఆకలి అంటూ ఏడవలేదని కంగారుపడ్డారు వాడి అమ్మానాన్నలు. పీడియాట్రిస్టుని పిలిచారు. చెక్‌అప్ చేసి, బిడ్డకు తల్లిపాలు అవసరం అని, సుకుమార్ మమ్మీని కాస్త ఎడ్యుకేట్‌చేసి, నథింగ్‌రాంగ్ విత్ హిమ్ అని సర్టిఫై చేశారు. సంతోషం. ఆకలి అంటూ ఏడవడు. నోటికి అందిస్తేగాని తినేవాడు కాడు. ప్రతి అవసరాన్ని ఎవరో ఒకరు గమనించి తీర్చుతూవుండేవారు. పసితనం ఆవిధంగా గడిచింది సుకుమార్‌కు.

స్కూలుకి వెళ్ళేవయస్సు వచ్చిందని, అక్షరాభ్యాసం చేయించి స్కూలు స్టార్టుచేయించారు. అప్పటికికూడా బ్రష్ మీద పేస్టువేస్తేగాని బ్రష్ చేసేవాడుకాడు. స్నానం చేయించాలి. బట్టలు తొడిగించాల్సిందే. కష్టపడకుండా రిక్షాలో వెళ్ళేవాడు. ఇంటికి వచ్చేవాడు. చదవకపోయినా, వాళ్ళనాన్నగారి సహాయంతో ప్రతిసంవత్సరం, కష్టం లేకుండా క్లాసు మారుతూ హైస్కూలు చివరిస్టేజివరకూ వచ్చేశాడు. ప్రతిమనిషికి అభిప్రాయాలు వుంటాయన్నట్లు సుకుమార్‌కి కూడా అభిప్రాయాలు వున్నాయి. కోటివిద్యలు కూటికొరకే అన్న సత్యం తెలుసుకొన్నాడు. తన వెనుక ఆస్తివుంది. రాబడి, ఖర్చులు, బ్యాంక్ బ్యాలన్సు చూసుకునేందుకు సరిపోయేటట్లుగా లెక్కలుమాత్రం నేర్చుకొని, మిగతా సబ్జక్టు చదవటం, కష్టపడి పరీక్షలు వ్రాయడం అంతా దండుగ అన్న అభిప్రాయంతో చదువుకు సున్నాచుట్టేశాడు. ఇతరులు తనను గురించి ఏమనుకుంటున్నారో అనేదానికంటే తన గురించి తను ఏమనుకుంటున్నదీ సుకుమార్‌కి ముఖ్యం. కాలక్షేపానికి కొరతలేదు. టి.వి, సినిమాలు, సిగరెట్లు వున్నాయి. శారీరికంగా కష్టంలేని ఆటలు ఆడేవాడు. సుకుమారంగానే పెరిగిపోయాడు. చదువు మానేశాడు వయస్సు వచ్చిందంటూ. సుకుమారితో ఘనంగా పెళ్ళి జరిపించారు వాళ్ళ అమ్మానాన్నలు. రోజులు ఏ కష్టంలేకుండా హేపీగా వెళ్ళిపోతున్నాయి సుకుమార్, సుకుమారీలకు.

పెళ్ళయిన కొద్దిమాసాల తరువాత, సుకుమారి తల్లిదండ్రులనుండి వచ్చే ఉత్తరాలలో 'ఏమన్నా విశేషమా?' అంటూ తప్పనిసరిగా ఒకప్రశ్న వుంటూవుండేది. దాంతో సుకుమారికి తను తల్లిని కావాలన్నకోరిక అంచలంచలుగా పెరిగి మహావృక్షమై కూర్చుంది. సుకుమార్‌తో సంప్రదించింది. ఏమిటి కష్టం కానీయ్ మరి అన్నాడు. సుకుమార్ నేచర్ తెలిసిన సుకుమారి ఈ విషయంలో పొరుగింటాయన సహాయంకోరింది రహస్యంగా. కొద్దిరోజుల్లో తను తల్లిని కోబోతున్నందకు సుకుమారి ఎంతో సంతోషించింది. ఏ కష్టంలేకుండా తను తండ్రిని కాబోతున్నందుకు సుకుమార్ ఎంతో సంతోషించాడు. సుకుమార్‌లాంటి మంచివ్యక్తికి సహాయపడగలిగినందుకు పొరుగింటాయన సంతోషించాడు. తెలిసిన బంధువులు, స్నేహితులు ఈ శుభవార్తకు కంగ్రాట్సు అంటూ సంతోషించారు. అందరూ సంతోషిస్తే, సుకుమార్ బద్దకం తెలిసిన తల్లిదండ్రులు మాత్రం పాలుపొంగి క్రిందకు పొర్లిపోయినట్లు క్రింద పడిపోయి కాళ్లుచేతులు గాలిలో ఆడిస్తూ కేరింతలుకొడుతూ పప్పీస్ స్టైల్‌లో, సుకుమార్ జీవితంలో మొదటిసారి కష్టపడటం అంటూ వుంటే సుకుమారిని తల్లిని చేయడమే అని తలచుకొంటూ మరీ సంతోషపడ్డారు...

****

---

# అంచులు వేరైనా

ఎక్కడో పొగపేగు మూల్గితే
ఇక్కడ దిశాంచలం అంటుకుంటుందేమి.
ఎక్కడో చుక్కతల పేలితే
ఇక్కడ ధరాతలం ఏడ్చుకుంటుందేమి.

ముద్దుగా పొత్తిళ్ళు కదిలితే
ముద్ద పెట్టిన గోరు గుచ్చుకుంటుందేమి.
మునిమాపు కుచ్చెళ్ళు సర్దితే
మూతపెట్టిన హోరు విచ్చుకుంటుందేమి.

గుబురు మబ్బులు పడగలెత్తితే
గుట్ట తన బట్టతల దువ్వుకుంటుందేమి.
గట్టు చేతులు సాచి లాగితే
గుట్టుగా ఏటి అల నవ్వుకుంటుందేమి.

కాంతి నిర్ఝరి మలుపు తిరిగితే
కాలం అలా ఒళ్ళు కాల్చుకుంటుందేమి.
ఆర్తి నిష్ఫల రెక్క విసిరితే
వర్తమానం కళ్ళు వాల్చుకుంటుందేమి.

గగనవృక్షం ఊడలూగితే
గాలి తన పరవళ్ళు అణుచుకుంటుందేమి.
ఇసుకపాపలు క్రీడలాడితే
ముసలిసంద్రం వేళ్ళు ముడుచుకుంటుందేమి

– డాక్టర్ సి. నారాయణరెడ్డి

*With Best Compliments from* **THOGA VISWAM**

# Viswam Financial Services

Financial Strategies for the 90's

- **Business** ✦ **Executive**
- **Professional** ✦ **Personal**

**Compensation**
**Benefit**
**Investment**
**College Funding**
**Pre-Retirement**
**Estate**
**Planning**

## VISWAM FINANCIAL SERVICES

25 Mechanic St.
Red Bank, NJ 07701
☎ (908) 530-9312

826 Inman Ave.
Edison, NJ 08820,
☎ (908) 396-4860

Our *Financial Services Team* is a group of experienced advisors dedicated to the responsibility of offering all clients (Personal, Business, and Employer) quality PROFESSIONAL, FINANCIAL, INVESTMENT AND INSURANCE SERVICES.

We are associated with the NORTHWESTERN MUTUAL LIFE and a large number of other *Quality* Insurance carriers and Investment Firms.

### INSURANCE PRODUCTS

- Life Insurance
- Insured Savings Plan
- Disability Income Plan
- Children's Education Plan
- Health Insurance Plan
- Visitors' Medical Insurance

### RETIREMENT PLANS

- IRA and Keogh Plans
- Pension Plan
- Profit Sharing Plan
- 401(k) Plan
- Funding Options - Securities and CDs

### INVESTMENT PRODUCTS

- Stocks, Bonds, Mutual Funds
- C.Ds, Money Market Funds, Zero Coupon Bonds

### ANNUITIES

- Fixed & Variable

You can call us with complete confidence that you are getting the best.
Our mission is to enhance the overall financial well-being of our clients.

శిల్పి | జి.జాషువ | అనువాదం : పి.వి.జి.
**Sculptor** | **G.Jashuva** | **Translation: P.V.G.**

Padma bhushana, Kalprapoorna, Navayuga Kavichakravarti are some of the titles with which the Telugu literary world addresses the poet, **Gurram Jashuva**. Born hundred years ago, he became the symbol of courage and perseverance through his lyrical poetry. This year centennial celebrations are being contemplated to honor him and his contributions.

చేత మిగురొత్త నొాక నల్లఱాతియందు
మలచినాఁడవు, భయద సింహముల తలలు
వసుధ గన్పట్టు సర్వపర్వతములందుఁ
జిత్రముల నెన్ని గతుల జూచెదవొా నీవు!
    సున్నితంబైన నీచేతి సుత్తెనుండి
    బయలువడె నెన్ని యెన్ని దేవస్థలములు
    సార్థకము గాని యెన్ని పాషాణములకుఁ
    గలిగెఁ నీనాఁడు పసుపు కుంకాల పూజ!

Life-like forms out of black stone
Sclptured by you, heads of ferocious lions
In all the mountians on this earth's surface
How many ways you can perceive figures?
    From the hammer in your delicate hand
    How many places sacred and devine emerged?
    How many insignificant boulders today
    With turmeric and kumkum are worshiped?

కవికలంబునఁ గల యలంకార రచన
కలదు కలదోయి శిల్పి! నీ యులిముఖమునఁ;
గాకపోయినం బెనుఱాతి కంబములకు
గుసుమ వల్లరు లేరీతి గ్రుచ్చినావు?
    ప్రతిమలు రచించి యొక మహారాజు చరిత
    వల్లెవేయింప గలవు చూపరులచేత:
    గవనమునఁ జిత్రములు గూర్చు కవికి నీకుఁ
    తారతమ్యంబు లే దబద్ధంబు గాదు.

Beautiful literary strokes from a poet's pen indeed
What you have at the tip of your chisel, oh Sculptor!
If not, how could you fasten such creepers
Laden with flowers to those huge stone pillars?
    Statues you create can recall history
    Of a great king the vistiors can recite
    It is true you are no different from a poet
    Who paints pictures through his poetic art.

ఱాల నిద్రించు ప్రతిమల మేలుకొలిపి
యులిని సోఁకించి బయటికిఁ బిలిచినావు;
వెలికిరానేర్చి, నీపేరు నిలపకున్నె
శాశ్వతుఁడ వోయి నీవు నిశ్చయముగాను.

You awaken the figures in the stones dormant
Touch them with your chisel and bring them out
Having learnt to step out, they proclaim your glory
You have aquired no doubt the state of eternity

తలయెత్తన్‌గద, నీదు చాతురి యజంతాగహ్వరశ్రేణిఁ గే
వల పాషాణములందు; జీవకళ నిల్పంజాలు నీసుత్తిలో
మొలుచు న్మానవ విగ్రహంబులు; మహాపుణ్యుండవయ్యా! హరి
త్తులు, నీ బొమ్మలచెంత ముగ్ధగతి నందున్; శిల్పికంఠీరవా!

In the ordinary stones in the caves of Ajantha stands out
Your talent; in the life giving art of your hammer arise
Human figures; Blessed are you, even horses of Sun are modest
In front of your statues, oh , lion among the sculptors!

నునుపుల్ దీర్చి మదంబు చిందిపడ నేన్గున్ గున్నలన్ జెక్కవై
చిన చాతుర్యము నీ శిరోగ్రమున నిల్చెన్సత్కిరీటాకృతిన్;
తెనుగుం దేశము నిన్ను వంటి పనివానిం జూచి యుప్పొంగుచుం
డును; నీలేమిఁ దలంచి కంట దడిబెట్టున్! శిల్పవిద్యానిధీ!

Your elephants full of vigor carved and polished
What talent decorates like a crown the top of your head?
Looking at artists of your kind Telugu land oveflows with joy
Sheds tears if not, oh ,the embodiment of the art of sculpture

తెలిఱాతన్ జెలువార నచ్చరపడంతిం దిద్ది యా సోగ క
న్నుల పజ్జన్ నిను నీవు దిద్దుకొని, సంతోషించుచున్నాఁడవా!
భళిరే! శిల్పి జగంబులోనఁ జిరజీవత్వంబు సృష్టించుకోఁ
గల నీకెవ్వఁడు సాటి వచ్చును? నమస్కారంబు నీప్రజ్ఞకున్

Out of the moon stone you create celestial beauty
Next to her elongated eyes you carve yourself and enjoy
Wow, in the art of carving out an eternal life for one's own self
Who can match you in this world? Salutation to thy skillful self.

# చీకటి వెలుగులు

## పూడిపెద్ది శేషు శర్మ

క్లాసు ముగించుకొని కాఫీ తాగుదామని స్టూడెంట్ లౌంజ్‌లోకొచ్చా. మూలగా ఉన్న సోఫాలో కనిపించిందా అమ్మాయి. గులాబిరంగు చీర, కొద్దిగా నలిగి నట్టుంది. జుత్తురేగి, అలసట కనిపిస్తోందా ముఖంలో. ఎడమచేతికి కట్టు కట్టి ఉంది. కాఫి తాగుతూ ఆ అమ్మాయిని నెమ్మదిగా పరిశీలించా. కొంచం చామనచాయ రంగయినా, తీరుగలముఖం పెద్దకళ్లూ బారైన తలకట్టూ ఆకర్షణీయంగా ముగ్ధలా ఉందామె. కళ్లనిండా కాటుక, కనుబొమ్మల మధ్యగా చిన్నకుంకుమ బొట్టుతో కళకళలాడుతూ ఉందామె ముఖం. కాని ఆకళ్లలో ఏదో దిగులు కొట్టొస్తున్నట్టు కనిపిస్తోంది. మొట్టమొదటిసారిగా ఒక నెల్లాళ్ల క్రితం చూశా ఆమెని మా కాలేజీ దగ్గర బస్సు స్టాండులో, వయస్సు 22 -23 సంవత్సరాలుంటాయేమో. ఈ దేశంకి కొత్తగా వచ్చినట్టుంది. ఏదో బిడియం జంకు కనిపిస్తున్నాయి ఆమె వైఖరిలో. మెళ్లో నల్లపూసలు, కాళ్లకి మట్టెలు ఆమె గృహిణి అని చెప్పడానికి సంకేతాలు. ఎప్పుడు వంటరిగానే కనిపిస్తుంది.

స్కూల్లో ఒక్కర్తీ తనపని తను చూసుకుంటూ క్లాసులవగానే బస్సెక్కి వెళ్లిపోతుంది. రాను రాను ఆమె మొహంలో బెంగ, విచారం కనిపించ సాగాయి నాకు. రెండువారాల క్రితం నుదుటమీద బేండైడ్ పెట్టుకుని కనిపించింది. క్రిందటి వారం కాలు కుంటుతూ కనిపించింది. ఈ రోజు చేతికి బేండేజి. ఆమె ముఖంలో గోచరించే దిగులు ఎందుకో నన్ను వెంటాడుతోంది. అమె ఏమైనా అపదలో ఉందా? ఆమె ఇంటి పరిస్థితులేమిటో అని ఆలోచించ సాగాను. ఆమె వాలకం చూసేసరికి ఇంక ఉండబట్టలేక, ఆమె దగ్గరగా వెళ్లి, ``హల్లో అయామ్ కిషోర్. ఐ టీచ్ కెమిస్ట్రీ ఫర్ ది అండర్ గ్రాడ్యుయేట్స్'' అన్నా ఆమెప్రక్కన కూర్చుంటూ.

``అయామ్ మాధవి. ఆయామ్ టేకింగ్ కంప్యూటర్ కోర్స్'' అంది నెమ్మదిగా.

``వేరార్ యూ ఫ్రమ్?'' అన్నా

``చిత్తూర్ ఇన్ ఆంధ్రప్రదేష్'' అందామ్మాయి.

``మీరు తెలుగు వాళ్లా, నేనూ తెలుగువాణ్ణే. కాని బెంగుళూరులో పుట్టి పెరిగా. మీరీవూరు క్రొత్తగా వచ్చారా?'' అన్నా.

``అవునండీ. నాకు మేరేజీ అయి ఆరునెలలయింది. మా ఆయన ఇక్కడ మేరీయాట్‌లో పనిజేసార్తు. నేనీదేశం వచ్చి నాలుగు నెలలయింది.

``మీరు ఇండియాలో ఏంచదివారు?'' అన్నా కుతూహలంగా.

``బి.ఎ. పూర్తి చేశా. తరువాత పెళ్లయిపోయి ఇలా వచ్చేశా'' అంది మాధవి చిన్నగా నవ్వుతూ.

``మీ చేతికి ఏమయింది?'' అన్నా సంగతేమిటో తెలుసుకుందామని.

``ఏం లేదండీ, చిన్నగారెలు చేస్తూ, చేతి మీద నూనె పోసుకున్నా. కాలింది. అయింట్‌మెంట్ పెట్టి కట్టు కట్టా' అంది కంగారు పడుతున్నట్టుగా.

``డాక్టరుగారి అవసరం లేదంటారా?''

``అక్కర్లే ఎందుకండీ. అదే పోతుంది.'' అంది మాధవి.

``ఇంతకీ మీ ఆయన పేరేమిటి? ఇక్కడ చదువుతున్నారా?'' అన్నా.

``ప్రకాశరావ్. ఆబర్న్ యూనివర్సిటీలో ఎం.బి.ఎ. చేశారండీ. లాస్టియరే మాస్టర్స్ వచ్చింది. ... నా క్లాసు టైమవుతోందండి, వస్తానండీ నమస్తే!'' అని చకచకా వెళ్లిపోయింది మాధవి. వెళ్లున్న ఆమెవైపు చూస్తూ ఆలోచిస్తూ కూర్చున్నా. ఆమె ఏదో దాస్తున్నట్టనిపించింది. ఇంటి కెళ్లినా కూడా ఎందుకో ఆమె గురించిన ఆలోచనలు నన్ను వెంబడించసాగాయి. మాధవి భర్తను గురించి తెలుసుకోవాలన్న కుతూహలం నాలో చాలా బలంగా చెలరేగింది. వెంటనే నా ఫ్రెండ్ గోపాలరావ్‌కి ఫోన్‌చేశా. గోపాలరావ్ ఆబర్న్‌లో మేథమేటిక్స్ డిపార్ట్‌మెంట్‌లో పదేళ్లనుండీ పని చేస్తున్నాడు. అతనికి ఫోన్ చేస్తే ప్రకాశరావుగురించి తనకి తెలియదని, ఎవరైనా ఇండియన్ స్టూడెంట్స్‌ని కనుక్కోని మూర్నాడు ఫోన్ చేస్తానని చెప్పేడు. అలా ఒకవారం గడిచింది. ఆరోజు నేను కారులో పోతూండగా మాధవి కనిపించింది. కారు స్లో చేసి ఆమెను పలకరించా. ``మాధవీ ఇంటికెళ్లిపోతున్నారా! కారెక్కండి మీ ఇంట్లో దింపేస్తా'' అన్నా.

``లేదండీ మాస్టారూ బస్సెక్కి వెళ్లిపోతా'' అంది మాధవి.``పోనీ బస్ స్టాప్‌లో దింపుతా రండి'' అంటూ తలుపు తెరిచా. ఆమె కారులో కూర్చుంటూ ఉంటే ఆమె చేయిమీద నల్లగా కమిలిపోయినట్టు ఓ మచ్చ కనిపించింది. అదీ చూడనట్టు, ``ఎలా ఉన్నారు?మీకు అట్లాంటా నచ్చిందా'' అన్నా.

``బాగుందండీ'' అంది ఆ అమ్మాయి. ఆమె మొహంలో ఏదో వెలితి, నిస్పృహ స్పష్టంగా కనిపించాయి నాకు. తర్వాత ఇద్దరం మౌనంగా ఉండిపోయాం. ఆమెను బస్‌స్టాప్‌లో దింపి నాదారిని నేను వెళ్లిపోయా. ఆ రాత్రి గోపాలరావ్‌ని పిలిచి మళ్లీ అడిగా ప్రకాశరావు గురించి భోగట్టా ఏమయినా తెలిసిందా అని.

``ఒరేయ్ కిశోర్ సారీరా. నీకు చెబుదామనుకుంటూ ఎప్పటికప్పుడు అలా మరచిపోతూనే ఉన్నా. ఇద్దరు ముగ్గురు స్టూడెంట్స్‌తో మాట్లాడా. వాళ్లు చెప్పిందేమిటంటే ఆ ప్రకాశరావ్ ఒట్టి రోగ్‌ట. తెగతాగి తందనాలాడే వాడట. వాడు తిరగని అమ్మాయిలు లేరు ఈ కేంపస్‌లో అంటారు వాళ్లు. బ్రిలియంట్ ఫెలోట. కాని తిక్క వెధవ. బాగా టెంపరూ. ఇంతకీ సంగతేమిటి?'' అన్నాడు గోపాలరావ్.

``ఏంలేదురా ఎవరో కనుక్కోమన్నారు'' అని ఏదో పిచ్చాపాటి మాట్లాడి ఫోన్ పెట్టేశా. అప్పుడు అర్థమయింది నాకు మాధవి పరిస్థితి. ఈ మానవుడు తాగేసి, ఇంటికొచ్చి పెళ్లాన్ని ఇష్టమొచ్చినట్టు బాదుతున్నాడు. ఎవరికి చెప్పాలో ఏంచెయ్యాలో తెలియక ఆ అమ్మాయి సతమతమవుతోంది. అసలామెకు ఈ దేశంలో సహాయంచేయుగల వారెవరైనా ఉన్నారో లేదో. సాధ్యమయినంతవరకూ నేనే సహాయం చేయాలని నిశ్చయించుకున్నా. ఆ మర్నాడు కావాలనే మాధవి క్లాస్ అయిపోయేవరకూ వెయిట్‌చేశా. క్లాసవగానే మాధవి బయటకొచ్చింది.

``బాగున్నారా?'' అన్నా.

చిన్నగా నవ్వింది సమాధానంగా.

``మీ పనయిపోతే నాతో రండి కాఫీ తాగుతూ కాస్సేపు మాట్లాడుకుందాం'' అన్నా

``లేదండీ ఇంటికి పోవాలి'' అంది మాధవి జంకుతూ.

``మీ ఆయన ఇంటికి ఎన్నింటి కొస్తారు?'' అన్నా ప్రశ్నార్థకంగా.

``రాత్రి ఎనిమిదో, తొమ్మిదో అవుతుందేమో'' అంది దిక్కులు చూస్తూ.

``మరేం. వంట చేసుకోడానికి మీకు చాలా టైముంది. ఇంకా మూడేగా అవుతా. నాతో రండి. నాఎపార్ట్‌మెంట్ ఈ ప్రక్కనే'' అంటూ పార్కింగ్ లాట్ వైపు దారితీశా. నా వెనకాలే వచ్చింది మాధవి. కారులో వెళ్తూండగా చెప్పింది. తనకు 23 సంవత్సరాలని, తనకు ఇద్దరు తమ్ముళ్లనీ, వాళ్లనాన్నగారు చిత్తూరులో ఇంజనీరని, ఎవరిద్వారానో కుదిరిన సంబంధం ప్రకాశరావని, పెళ్లికి ముందు వాళ్లెవరో తెలియదనీ. తనకింకెవరూ ఈ దేశంలో లేరట.

మాయిటికి చేరినతర్వాత, ఆ అమ్మాయిని సోఫాలో కూర్చోమనిచెప్పి స్టౌమీద నీళ్లు పడేశా.

''ఊఁ చెప్పండి. మీకు కాఫీవా, టీవా'' అన్నా తనకి ఛోయిసిస్తూ.

''మీ రేది తాగితే అదే నాకూ ఇవ్వండి మాస్టారూ'' అంది మాధవి.

''ఇన్‌స్టెంట్ కాఫీ నా ఫేవరేట్'' అన్నా నవ్వుతూ.

''దట్స్‌ఫైన్'' అంది మాధవి ఏదో పుస్తకం తిరగేస్తూ. కాఫీ కప్పు తీసుకుంటూండగా ఆమె దృష్టి ఎదురుగా టి.వి. మీద ఉన్న ఫొటోమీద పడింది.

''ఆమె మీ మిసెస్సా?'' అంది.

'' అవును. ఆమెచేతుల్లో ఉన్న బేబీ నాకొడుకు కిరణ్. ఇంకో నెలలో ఐదు సంవత్సరాలు నిండుతాయి. ప్రస్తుతం ఇండియాలో ఉన్నారు. వాళ్ల తాతకి వాడంటే ప్రాణం. స్కూల్లో జాయిన్ చేసే టైముకి ఇక్కడికి వచ్చేస్తారు'' అన్నా.

మెల్లిగా మా సంభాషణ ఆ అమ్మాయి కోర్స్‌మీదకి మళ్లింది. తెలివైన పిల్లే అనిపించింది నాకు.

''అయిదయింది.ఇక బయలుదేరతా మాస్టారూ'' అంటూ లేచింది మాధవి. సరే నంటూ ఆమెను బస్‌స్టాప్ దగ్గర దిగబెట్టి వచ్చా.

మెల్లిగా మాఇద్దరి మధ్య పరిచయం స్నేహంగా మారింది. ఆ అమ్మాయిలో కొంచెం ధైర్యం, చొరవా కనిపించడం మొదలెట్టాయి. ఒక రోజు ఆమె లౌంజ్‌లో చదువు కుంటూ కనిపించింది. చుట్టూ ఎవరూ లేరు. దగ్గర కెళ్లా. అమె మెడమీద గోళ్లతో బక్కిరి నట్టుంది.

''హల్లో మాధవీ, బాగున్నారా'' అన్నా. చిన్నగా నవ్వింది. ''మాధవీ, మీతో మాట్లాడాలి. అలా బయటికి వస్తారా?'' అంటూ ముందుకి నడిచా. మెల్లిగా అనుసరించింది మాధవి. ''మాధవీ, నేను మీశ్రేయోభిలాషిని. నన్ను అపార్థం చేసుకోకండి, ఈప్రశ్నలడుగుతున్నందుకు. మిమ్మల్ని మీఆయన కొడతాడా? బాగా హింసిస్తాడా?'' అన్నా. హఠాత్తుగా అనుకోని విధంగా నేనా ప్రశ్న అడగగానే మాధవి తడబడింది. వెంటనే ఆ అమ్మాయి కళ్లనుండి బొటాబొటా నీళ్లు కారడం మొదలెట్టాయి. కొంగుతో కళ్లు తుడుచుకుంటూండగా మళ్లీ నే నే అన్నా.

''మిమ్మల్ని కష్టపెడుతున్నానని నాకు బాధగాఉంది మాధవీ. కాని ఎన్నాళ్లనుండో గ్రహిస్తున్నాను మీ పరిస్థితిని. మీరు బేటర్డ్ వైఫ్ అని తెలియడానికి నాకెన్నాళ్లో పట్టలేదు. అసలింతకీ మీరెలా నెట్టుకొస్తున్నారు?'' అన్నా సానుభూతిగా.

''ఏమోనండి మాష్టారూ. ఎన్నాళ్లిలా ఈదుకు రాగలనో నాకేతెలీదు. ప్రకాశ్ తాగకపోతే కొంచెం ఫరవాలేదు. తాగితే మాత్రం ఒళ్లుతెలియకుండా చేతిలో ఏది ఉంటే అదే విసిరేస్తాడు. ఒక్కొక్కప్పుడు రాత్రి ఏ ఒంటిగంటకో, రెండుగంటలకో చేరుతాడు. ఏంచేస్తాడో అనే భయంతో రాత్రంతా మేలుకొని ఉంటాను. ఏంచెయటానికి పాలుపోవటంలేదు. నాన్నగారికీ, అమ్మగారికీ రాస్తే వాళ్లు బెంగపెట్టుకుంటారని నాబాధ. ఎలాగైనా తనచేత తాగుడు మానిపిస్తే బాగుపడతాడేమోనని నాఆశ.'' అంది మాధవి ముక్కు తుడుచుకుంటూ.

''మాధవీ మీరు మీ ప్రాణానికెలాంటి అపాయమూ కలగకుండా జాగ్రత్తగా ఉండాలి. ఎవరైనా ప్రొఫెషనల్ సైకాలజిస్టుతో మాట్లాడి ఆల్కహాలిక్ ఎనానిమస్ లాంటి వాంట్లో చేర్పిస్తే మంచిదేమో. ఆ ఇన్ఫర్మేషన్ సంపాదించి మీకిస్తా. ఎందుకైనా మంచిది. మీ పాస్‌పోర్ట్, కొంచం కేష్, కొన్ని ఎమర్జెన్సీ బట్టలు ఓ చిన్న బేగ్‌లో వేసుకొని ఉంచుకోండి. పోలీస్ నంబరు, ఎమర్జెన్సీ షెల్టర్‌వాళ్ల నంబర్, సోషల్‌వర్కర్ వాళ్ల నెంబర్లని సంపాదించి నేను మీకిస్తా. మీదగ్గిరే ఉంచుకోండి. మరొకటి మీ ప్రక్క ఎపార్ట్‌మెంట్‌లో ఎవరితోనైనా స్నేహం చేయండి. ఎప్పుడు ఏ అవసరం వచ్చినా నాకు ఫోన్ చెయ్యండి. నేను మీకు స్నేహితుణ్ణి అన్నమాట మరచి పోకండి'' అని గట్టిగా చెప్పా. అలాగేనని తల ఊపింది. కారులో బస్‌స్టాండ్ దగ్గర దింపా.

* * *

ఒక నెలరోజులు గడిచాయి. ఉదయాన్నే స్కూలుకు బయలు దేరదామని జోళ్లు వేసుకుంటూండగా ఫోన్ రింగయింది. ఇప్పుడెవరబ్బా అని ఫోనెత్తా.

''నేనండి, మాధవిని.'' సన్నాగా వినిపించింది.

''ఏం మాధవీ ఏవిఁటి సంగతులు?'' అన్నా.

''మాష్టారూ రాత్రి ప్రకాశ్ నన్ను చంపేస్తాడేమోనని భయం వేసింది. ఎలాగో తప్పించుకొని షెల్టర్‌కి చేరా రాత్రి'' అంది. ఎక్కడో నూతిలోనుంచి వస్తున్నట్టుగా ఉంది ఆగొంతు.

''ఇంతకీ ఏం జరిగింది. సరే నాకు 10 నుండి 11వరకు క్లాసుంది. దాని తర్వాత షెల్టర్‌కి వస్తా. అక్కడే ఉండండి. నేనొచ్చిన తరువాత అన్నీ మాట్లాడుకుందాం'' అని షెల్టర్ డైరక్షన్స్ తీసుకొని స్కూలుకి బయలుదేరా. క్లాసవగానే మాధవి దగ్గరకెళ్లా. నన్ను చూసి పేలవంగా నవ్వింది మాధవి. నుదుటిమీద పెద్ద బొప్పి కట్టింది. ఏదో మొండి ధైర్యం కనిపిస్తోంది అమె మొహంలో.

''ఇంతకీ ఏంజరగింది?'' ఆమెను కూర్చోమని కారు తలుపు తెరుస్తూ అన్నా. లంచ్ తిందామని దగ్గరలో ఉన్న డెల్‌టాకోకి బయలుదేరాం.

''ఏమని చెప్పమంటారు మాష్టారూ? ప్రకాశ్‌కి గత రెండువారాలుగా కొద్దిగా లో గ్రేడ్ జ్వరం, విరోచనాలూను. అలాగే పనికి పోతున్నాడు. మూడురోజులక్రితం ఇంకా తగ్గటంలేదని డాక్టర్ దగ్గరకెళ్లేడు. ఆ రోజు మాకు క్లాసు కేన్సిల్ అయి ఇంటికి రెండుగంటలకే వెళ్లిపోయా. నేను బాత్‌రూమ్‌లో ఉండగా వచ్చినట్టున్నాడు. నేను ఇంట్లో ఉన్నట్టు తెలియదు తనకి. వెంటనే, ఫోనెత్తి డాక్టర్‌తో కాబోలు మాట్లాడుతున్నాడు. ''ఐ వాంటెడ్ టు సీ యూ టుడే డాక్టర్ జాన్సన్. ఐ వెయిటెడ్ ఫర్ టూ అవర్స్. వెన్ ఐ హేడ్ టు గో టు వర్క్ యుసీ.....యు'వ్ హావ్ మై టెస్ట్ రిజల్ట్స్ ..... వాట్ .... ఐ హేవ్ ఎయిడ్స్ .... ఓ మైగాడ్ ... వై డింట్‌యూ టెల్‌మి దిస్ బిఫోర్ ....'' ప్రకాశ్ మాటలు అస్పష్టంగా వినిపిస్తున్నాయి నాకు. భయమేసింది నాకు. గబగబా బాత్ టబ్‌లో నీళ్లు ఆన్‌చేసి, టాయిలెట్ ఫ్లష్ చేశా తనమాటలు వినలేదన్నట్టుగా నటించాలని. ఫోన్ పెట్టేసి, ప్రకాశ్ బాత్‌రూమ్ తలుపు తీసుకొని లోపలికి వచ్చేడు.

''నువ్వెప్పటినుండి ఇక్కడున్నావ్'' అన్నాడు కోపంగా.

''నువ్వెప్పుడొచ్చావ్. నువ్వొచ్చినట్లే తెలియదు నాకు బాత్ రూమ్‌లో చప్పుడు వల్లకాబోలు.'' అన్నా ఏమీ ఎరగని దానిలా. పైకి అలా అన్నానే కాని నా గుండెల్లో రైళ్లు పరిగెత్తడం ప్రారంభించాయి. భగవాన్ నేనే జన్మలో ఏ పాపం చేశాను బాబూ, నాకీ శిక్ష. పిశాచిలా తాండవం చేసే ఈ తాగుబోతుతో ఎలా జీవితం గడపాలా అని ఇన్నాళ్లూ బాధపడ్డా. ఇకపోతే ఈ జబ్బుకూడానా. ఇక నాగతేంకాను? అని మనసులో విలపించా. అలా రెండురోజులు గడిచాయి. కాని నిన్న నాలో క్రొత్తభయం ఒకటి మొదలయ్యింది. నాకు కూడా ఎయిడ్స్ వస్తేనో? అప్పుడు నా బ్రతుకేమవుతుంది? పిల్లలు పుట్టకుండా ఉండాలని ఈ నాలుగు నెలలు నా

జాగ్రత్తలో నేనున్నా. అందువల్ల నాకు ఆ జబ్బు అంటుకోలేదని నా ధైర్యం. కాని ఇక ముందో .... ఆ ఆలోచన రాగానే నాకిక ఒక్కక్షణం ఆ ఇంట్లో ఆ మనిషితో ఉండబుద్ధి కాలేదు. నాలో ఏదో మొండి ధైర్యం వచ్చేసింది. నిన్న సాయంత్రం ప్రకాశ్ యింటికి రాగానే చెప్పేశా, నాకు ఇండియా వెళ్లాలని ఉందని. ఎందుకు అని అడిగాడు. తను తాగడం మాని, నన్ను ఒక మనిషిగా గౌరవించి ప్రవర్తిస్తే గాని, తనతో కాపురం చేసేది లేదని గట్టిగా చెప్పా. అంతే చెంప ఛెళ్లుమంది. నన్నో మూలకి తోసేసి తన్నడం మొదలెట్టాడు. అదృష్టవశాత్తూ ఆ సమయంలో ఫోన్ రింగయింది. ఆ ఫోన్‌కోసం వెయిట్ చేస్తున్నాడేమో, వెంటనే బెడ్‌రూమ్‌లోకి పోయి, ఫోన్ ఆన్సర్ చేశాడు ప్రకాశ్. అదే సమయం అని నా పర్సు, బేగ్ తీసుకొని. క్రింద ఎపార్ట్‌మెంట్‌లో ఉన్న షీలా దగ్గిరకి పరిగెత్తా. షీలా వెంటనే నన్ను షెల్టర్‌లో దింపింది. మీరు చెప్పిన తరువాత షీలాతో పరిచయం చేసుకున్నా. తను నా పరిస్థితి అంతా గ్రహించి నాకు సహాయం చేసింది. ......`` నిర్లిప్తతగా చెప్పుకు పోయింది మాధవి. ఇంత క్లిష్టపరిస్థితిలో చిక్కుకుంటుందని నేననుకోలేదు.

``మాష్టారూ మీరు నాకు సహాయం చేయాలండీ. ముందుగా నేను ఎయిడ్స్ టెస్ట్ చేయించుకోవాలి. రెండోది మీరు నాకు ఇండియాకి ప్లేన్ టికెట్ కొని రిజర్వ్ చేయించుతారా! ఇండియా వెళ్లగానే మీవాళ్లకు డబ్బులు పంపేస్తా`` అంది మాధవి బతిమాలుతున్నట్టుగా. ఇంత తక్కువకాలంలో ఎంత మారిపోయింది. అంతే అవసరం ఎటువంటి మనుష్యులలోనైనా ఎంత మార్పయినా తీసుకొస్తుంది`` అనుకున్నా. ఆ అమ్మాయి ధైర్యానికి, అంత చక్కగా ఆలోచించి నిర్ణయాలు తీసుకున్న ఆమె గుండె నిబ్బరానికీ, ఆమెను అభినందించకుండా ఉండలేకపోయాను. ఆ రోజే కౌంటీ క్లినిక్‌లో ఆమెకు టెస్ట్‌చేయించి ఇండియా ప్రయాణంకూడా ఏర్పాటు చేయించా. టెస్ట్ రిజల్ట్స్ రావడానికి ఒక వారం రోజులు పట్టింది. టెస్ట్ నెగిటివ్ అనీ, ఇంకో ఆరునెలల్లో మళ్లీ చేయించుకోమనీ చెప్పారు. ఈ లోపల ప్రకాశ్ మాధవి గురించి మాస్కూల్లో వాకబు చేశాడు. కాని ఆ అమ్మాయి ఎక్కడున్నదీ అతనికి తెలియలేదు. ఆ మరుచటివారం మాధవికి ఇండియా ప్రయాణం. మొట్టమొదటి సారిగా ఆమెను కలిసి మూడునెలలవుతోంది. ఈ మూడు నెలల్లో ఆమె బాగా సన్నిహితం అయిపోయింది నాకు. ఆమె వెళ్లిపోతూ ఉంటే ఏదో బాధగా ఉంది.

``ఇండియా వెళ్లి ఏం చెద్దామనుకుంటున్నావు మాధవి`` అని అడిగా ఎయిర్ పోర్ట్‌లో.

``ఏమో మాష్టారూ, ముందుగా డివోర్స్‌కి ఫైల్ చేయాలి. మా నాన్నగారికి బాగా పరపతి ఉంది. అందుకు అంత కష్టమవకూడదు. తరువాత ఏదో ఉద్యోగం సంపాదించుకోవాలి. మాష్టారూ మీరు నామీద చూపిన అభిమానానికీ, మీరు నాకు చేసిన సహాయానికీ, నేను ఆజన్మాంతం మీకు కృతజ్ఞురాలిని. మీరే కనక లేకపోతే, నాబ్రతుకు ఏమయి ఉండేదో. వెల్. ఇది జీవితం. మీరు తరుచుగా ఉతర్తాలు రాస్తూ ఉండండేం. నేను వెళ్లగానే ఫోన్ చేస్తా.`` బోర్డింగ్ అనౌన్స్ చేస్తూంటే బేగ్ తీసుకొని లోపలికి బయలు దేరింది మాధవి.

* * *

మాధవి వెళ్లి మూడు నెలలయింది. ఈ లోపల మంచి ఉద్యోగం వచ్చి మిసిసిపి స్టేట్ కాలేజ్‌లో చేరా. మాధవి ఉత్తరాలు రాస్తూనే ఉంది. తన డివోర్స్ ఫైసలయేటట్టుందని, మానాన్న గారికి డబ్బులు పంపించేసేనని కృతజ్ఞతలు తెలుపుకుంటూ రాసింది. అది జూన్ నెల. ఆగష్టులో కిరణ్‌ని స్కూల్లో చేర్పించాలి, వాణ్ణి తీసుకోరాడానికి, అమ్మని, నాన్నని అందరినీ చూద్దామని ఇండియా ప్రయాణం పెట్టా. ప్రయాణం ఇంకో ఆరువారాలలుందనగా, మాధవికి ఉత్తరంరాశా, నా ప్రయాణ వివరాలతో.

``డియర్ మాధవీ,

నువ్వు అనుకున్నట్టుగా అన్నీ సాఫీగా జరిగి పోతున్నందుకు సంతోషం. నేను ఇండియా వస్తున్నాను. నా ఐటినెనరీ వేరే పేజీమీద రాస్తున్నాను. నువ్వు వచ్చి కలుస్తావని ఆశిస్తున్నాను. మాధవీ, గతవారంరోజులుగా నేనొక విషయం గురించి ఆలోచిస్తున్నాను. నీకు ఎలా చెప్పాలా అని అనుకున్నాను. ఉత్తరం రాస్తేనే మంచిదని తోచింది. మాధవీ నాకు 38 సంవత్సరాలు. 15 సంవత్సరాలక్రితం నేను ఈ దేశం వచ్చాను. మాస్టర్స్, పి.హెచ్.డి. చేసి, స్టేన్‌ఫర్డ్‌లో ఇనస్ట్రిక్టర్‌గా పనిచేసేవాణ్ణి. పదేళ్లక్రితం నా వివాహం శారదతో జరిగిపోయింది. శారద చాలా తెలివైంది. కాని ఆమెలో మెచ్యూరటీ లేదు. పెళ్లయిన తర్వాత ఈ దేశం వచ్చేక, ఆమె మూర్ఖత్వం ఇంకా ఎక్కువయింది. ప్రతీదానికి నాతో వాదన పెట్టుకునేది. ఏడ్చేది; రోజుల తరబడి అలిగేది. తనకు మనసులో బాగాలేదని, ఏదో అయిపోతూందని డాక్టర్ల దగ్గరకి పోవాలని గొడవచేసేది. అది కేవలం ఎటెన్షన్ సీకింగ్ బిహేవియర్ అని, చుట్టూ లోకాన్ని చూస్తే, తనే మారుతుందని పట్టించుకునే వాణ్ణి కాదు. తనంటే నాకిష్టంలేదని, అందుకే పట్టించుకోవటంలేదని, ఇండియాకి వెళ్లిపోతానని ప్రతిరోజూ నన్ను సతాయించేది. అలాగే నాలుగేళ్లయింది. అమెలో రానురానూ, ఏదో మార్పు రావడం నేను గమనించా. నాతో మాట్లాడేది కాదు. ఏమైనా అంటే కళ్లనీళ్లు పెట్టుకొని ఓ మూల కూర్చునేది. తల సరిగ్గా దువ్వుకునేది కాదు. ఎక్కువగా పడుక్కుంటూ ఉండేది. దేనిమీదా ఆసక్తి చూపించేది కాదు. ఎవరేమనుకుంటున్నారో అని కాన్‌స్టంట్‌గా బాధపడిపోతూ ఉండేది. నాస్కూలు, నాధ్యాసలో ఉన్న నేను ఆమెలో మార్పును అంత పెదగ్గా పట్టించుకోలేదు. అంతలో ఆమె గర్భిణి కావడం, కిరణ్ పుట్టడం జరిగాయి. బాబు పుట్టాడు కదా, వాని సంరక్షణలో అంతా మరచిపోయి మామూలు మనిషవుతుందనుకున్నాను. కాని పరిస్థితులు ఇంకా విషమించ సాగాయి. రాత్రి, పగలూ. బాబుని పట్టుకొని పడక గదిలోనే ఉండేది. ఎప్పుడూ ఏడుస్తూఉండేది. ఈ అమ్మాయి కేమయిందా, ఏం చేయాలా అని ఆలోచించే వాణ్ణి గాని, ఏంచేయాలో తోచేది కాదు. పోని వాళ్ల అమ్మా, నాన్నలని తెప్పించుకోమని చెప్పా. కాని అక్కర్లేదని నామాట తోసి పారేసింది. ఒకరోజు అర్ధరాత్రి ఎందుకో హఠాత్తుగా నాకు తెలివొచ్చింది. ఇంటినిండా లైట్లు వెలిగి ఉన్నాయి. గరాజు తలుపు తీసి ఉంది. నాకారు లేదు అందులో. లోపల బాబు క్రిబ్‌లో హాయిగా నిద్రపోతున్నాడు. వెంటనే పోలీస్ స్టేషన్‌కి రిపోర్టిచ్చా. మర్నాడు కారుపార్కు దగ్గర దొరికింది. శారద శవం అక్కడ లక్‌లో తేలింది. ఆమెను గుర్తు పట్టడానికి నన్ను మోర్గ్‌కి తీసుకుపోయారు పోలీసులు. ఆమె శవాన్ని చూసినప్పుడు తెలుసుకున్నాను నా తప్పు. నా భార్య సివియర్ డిప్రషన్‌లో బాధ పడుతూ ఉంటే, ఇంత చదువూ, తెలివి తేటలూ ఉండి కూడా ఒక సైకియాట్రిస్ట్ దగ్గరకు తీసుకెళ్లలేదే నేను అని. కాని ఏంచేస్తా ఇట్ వజ్ టూ లేట్. నాలుగు నెలల పసికందును నేనెలా పెంచుతానని, మా అమ్మ నాన్న దగ్గరకి పంపా. ఇక ఆ ఊళ్లో ఉండలేక పారిపోయి ఈ వూరు వచ్చి, చిన్న కమ్యూనిటీ కాలేజీలో చేరా. నా భార్య ఆత్మ హత్య వల్ల నేను నేర్చుకున్న పాఠం ఏమిటంటే, ఎవరైనా డిప్రషన్‌తో బాధ పడుతూ ఉంటే, నేనిట్టే పట్టెయ్యగలను. అందుకే నిన్ను మొట్టమొదట చూసిననాడే నాకేదో అనిపించింది. నీవేవో కష్టాలలో ఉన్నావని, నా భార్యకు పట్టిన గతే నీకూ

పట్టకూడదని, నీకు వీలయినంత సాయం చేద్దామని నిశ్చయించుకున్నా. భార్య చనిపోయింది, నేను ఒంటరిగాణ్ణి అని తెలిస్తే నన్నపార్థం చేసుకుంటావని, నేను నీకు ఇన్నాళ్లు నిజం చెప్పలేదు. నాభార్య కొడుకుతో పాటు, పుట్టింట్లో ఉందని నువ్వు భ్రమపడ్డావు. నేను ఇప్పుడు కొత్తజీవితం మొదలెట్టాలి. నా కొడుకుని స్కూళ్లో ఈ దేశంలోనే జాయిన్ చేయాలని నిశ్చయించుకున్నా. ఒంటరిగా ఎన్నాళ్లుంటావని గత రెండుసంవత్సరాలుగా అమ్మా, నాన్నా, నన్ను పెళ్లికి బలవంతం చేస్తున్నారు. వాళ్ల ప్రయత్నాల్లో వాళ్లు ఉన్నారు. నీకు పెళ్లి ప్రయత్నాలు చేస్తున్నారని రాసేవు. నాకూ, ఒంటరి బాటసారిగా ఎన్నాళ్లిలా అని పిస్తోంది.మాధవీ మనిద్దరికీ పదిహేనేళ్ల వ్యత్యాసం ఉంది. ఈ విషయం నిన్నడగాలంటే నాకే ఎంతో సిగ్గుగా ఉంది. కాని జీవితంలో మరపురాని ఒక అనుభవానికి గురైన వాణ్ణి నేను. చూస్తూ, చూస్తూ, ముక్కు మొహం తెలియని అమ్మాయిని కట్టుకోవాలంటే నాలో ఏదో ఆందోళన చెలరేగుతోంది. అందుకే సాహసం చేసి నిన్నడుగుతున్నాను. నివ్వు కాదంటే నేను అర్థం చేసుకోగలను. నన్నుస్వార్థపరుడిగా భావించకు. నేనెలాంటి దురుద్దేశంతోనూ నీజీవితంలో ప్రవేశించలేదు. మన అనుభవాలే మనిద్దరినీ దగ్గరకి తీసుకు వచ్చేయి. అసలు నిన్నడగాలా వద్దా అని వారంరోజులనుండీ తర్జన భర్జన జరుగుతోంది నా మనస్సులో. కాని అడగందే అమ్మేనా అన్నం పెట్టదుగా. నేనంటే నీకు యిష్టమని నాకు తెలుసు. కాని ఎటువంటి యిష్టమో తెలుసుకుందామని ఇలా రాస్తున్నాను. నువ్వు ఆలోచించుకో. వీలయితే మెడ్రాస్‌కి వస్తావని ఆశిస్తున్నాను. తప్పక నన్ను కలుస్తావుకదూ.

ఇట్లు నీ స్నేహితుడు,
కిశోర్.

* * *

ఆరువారాలు ఇట్టే గడచిపోయాయి. మాధవి దగ్గరనుంచి సమాధానంగాని ఫోన్‌గాని లేదు. మద్రాసు ఎయిర్‌పోర్ట్‌లో కలుస్తుందేమోనని చూశాను. కాని నిరాశే ఎదురయింది. చిన్నపిల్ల. ఆపిల్లని అనవసరంగా కష్టపెట్టేనేమోనని అనిపించింది. తరువాత మెల్లిగా ఆసంగతి మర్చిపోయాను. బెంగుళూరు వెళ్లి తిరుగు ప్రయాణానికి నాకు, కిరణ్‌కి కావలసిన ఏర్పాట్లు అన్నీ చేసుకున్నా. ఇంకా నాసెలవు మూడువారాలు ఉంది.

ఒక రోజు మధ్యాహ్నం మూడుగంటలకు ఎక్కడో బయటకువెళ్లిన నాన్న తిరిగొచ్చి, నాతో ఏదో మాట్లాడాలని చెప్తే వెళ్లి ఆయన దగ్గర కూర్చున్నా.

``ఇదిగో, కిశోర్ మొన్నీ మధ్య పరంధామయ్యగారని ఒకాయన ఫోనోచేశారురా, వాళ్లమ్మాయిని నీకిద్దామని. ఇప్పుడే ఆయనని కలిసి వస్తున్నా. సాయంత్రం ఆ దంపతులిద్దరూ వాళ్లమ్మాయిని తీసుకొస్తామని చెప్పేరు. నువ్వు ఎటూ వెళ్లకు ఇంట్లోనే ఉండు.'' అంటూ కాళ్లు కడుక్కోడానికి బాత్‌రూమ్ వైపు నడిచేరు నాన్న.

``ఆ అమ్మాయిని గురించి వివరాలేమయినా చెపుతారా నాన్నా'' అన్నా కొంచం ఆందోళనగా.

``కిషోరూ, మీరిద్దరూ మంతనాలు జరుపుకొని, అన్నీ నిశ్చయించుకొని, నన్నడుగుతావేమిట్రా'' అని గట్టిగా నవ్వుడం మొదలెట్టారు.

``డాడీ, నాకారు చూసేరా. ఎలా తిరుగుతోందో'' మావాడు సంతోషంతో కేరింతలు కొడుతున్నాడు. వాడిలాగే, చిన్న పిల్లాడిలా ఆనందంగా ఆకారువైపు దృష్టిసారించా.

* * * * *

# చిన్నప్పటి ఊరు

చిన్నకోట రవిశంకర్
హైదరాబాద్

అతని చిన్నప్పటి ఊరిని తలచుకొంటే
అతని కంటే నాకే ఎక్కువ బాధ కలుగుతుంది.
నమ్ముకోమని ఇచ్చిన భూమిని
తెగనమ్ముకొని వచ్చేసినా
అతనంటే ఇంకా అది
ఆప్యాయంగానే ఉంటుంది.

తనరోజువారీ కన్నీళ్ళని
తనలోనే దాచిపెట్టి,
పిట్టపాటలు, దూది మబ్బుల్లాంటి
సకల ప్రాకృతిక ఆభరణాలతో
కలలో ప్రతిరాత్రి దర్శనమిచ్చి
కవిగా అతణ్ణి బ్రతికిస్తుంది.

అతని బాల్యస్మృతుల అక్షయపాత్రలో
చివరి అన్నపు మెతుకై మిగిలి
బ్రతికినంత కాలం కవిత్వపుటాకలి తీరుస్తుంది.

పట్నజీవితపు మురుగునీటిలో
బాతులా అతను ఈదులాడుతున్నా
అతని పద్యాల నీలి ఆకాశంలో కొంగరెక్కై మెరుస్తుంది.

తనకున్నవన్నీ అతనికే యిచ్చేసి
తిరిగి ఏమీ పొందని ముసలి తల్లిలా
ఈ పట్నవాసపు కవికోసం - పల్లె
ఒళ్లంతా కళ్ళుచేసుకొని ఎదురు చూస్తుంది.

అతనెప్పుడైనా తన అంతరంగాన్ని
అద్దంలో చూసుకోకపోతాడా - అని
ప్రతి ప్రతి బింబాన్ని రెండుగా చేసి చూపిస్తుంటుంది.

* * *

# చరితార్థుడు

మల్లాది మంగతాయారు, Madras, India

కామయ్యగారి సహాధ్యాయులంతా దేశంలో పెద్ద రచయితలుగా కవులుగా పేరు ప్రఖ్యాతులు గడించారు. తానూ రచయిత కావాలనీ, కీర్తి ప్రతిష్ఠలు పొందాలని కామయ్యగారికి కూడ మహా కోరికగా ఉండేది. కానీ...అప్పట్లో అది కొనసాగలేదు.

కారణం – గంపంత సంసారం కావడం, చదివిన చదువుకి మేస్టరీ ఉద్యోగమే దొరకడమూనూ.

కాలం అంతా కాంపోజిషన్ పుస్తకాలు దిద్దడానికి, సంసార తాపత్రయానికి సరిపోయేది. కలం పుచ్చుకుని రాసేందుకు తీరిక ఎక్కడిది? వీలు దొరికినా బమ్మెర పోతనామాత్యుని భాగవతం పారాయణం చేసేవారు. అంతే, మరోపుస్తకం తీసేవారుకారు.

ఉద్యోగంలో చేరిన మరుసటి రోజునుంచి, 'మంచి రోజులు ఎప్పుడు, ఎప్పుడు వస్తాయా, ఈ చాకిరీకి రాజీనామా పడేసి, మరో గొప్ప నౌకరీ ఎప్పుడు చేద్దామా' అని అనుకుంటూనే కామయ్యగారు ముప్పై సంవత్సరాలు ఏకబిగువున మేస్టరీ చేసి విశ్రాంతి తీసుకున్నారు. ఆయన ఆ ఉద్యోగంలో సంపాదించి నిలవ చేసిన ఆస్తి ఏమిటయ్యా అంటే, తన దగ్గిర విద్య నేర్పిన పిల్లల అభిమానం మాత్రమే అని చెప్పాలి. నిజమే, ఆయన శిష్యులు దేశమంతటా అన్ని రంగాల్లోనూ ఉన్నారు.

* * * * * * * * * * * *

పెద్దలు ఇచ్చిపోయిన ఇంట్లో తలదాచుకుంటూ, ఉద్యోగంలో వచ్చే ఆ పది రూకలతోను ఇంతకాలంగా సంసారం ఈడ్చుకు వచ్చారు కామయ్యగారు.

ఇప్పుడు పిల్లలంతా పెద్దవాళ్ళయ్యారు. వాళ్ళు పరమ యోగ్యులు. కామయ్యగారి అరుపాజ్ఞల్లో పెరిగారు. స్వయంగా తెలివి తేటలతో విద్యార్థి వేతనాలు పొంది పెద్ద చదువులు చదివారు. ఇంటికి అక్కరకు వచ్చారు. అందుకే కామయ్యగారికి పెద్దతనంలో చీకూ చింతా తప్పింది.

కూతురు కామాక్షికి లక్షణమైన సంబంధం చేశారు. వాళ్ళకుటుంబం విదేశంలో ఉంటూంది. పెద్దకొడుకు డాక్టరు. రెండోవాడు విమానాల ఇంజనీరు. వాళ్ళిద్దరికీ గూడ పెళ్ళిళ్ళు అయ్యాయి. గొప్పవాళ్ళతో వియ్యం పొందారులెండి కామయ్యగారు. ఇక పోతే మూడో వాణ్ణి అంటే కడగొట్టు వాడన్నమాట. 'లా' చదివించాలని కామయ్యగారి పట్టుదల. కొడుకుల హయాం వచ్చాక ఆ పాతకొంప విప్పి మేడ కట్టేశారు.

మనుమల, మనుమరాళ్ళ ముద్దు మురిపాలు చూస్తూ కామయ్యగారు, కామమ్మగారు కులాసాగా కాలం గడుపుతూ ఉండగా, కామయ్యగారు ఇంతగా బాగు పడిపోవడం దాయాదులెవరికీ సుతరామూ కిట్టలేదు. ఔను, అదీ లోకాచారమేనాయె. ఎందుకు చెప్పవచ్చానంటే – ఆ మధ్య కామయ్యగారి దాయాది ఘటం అంబయ్య పనిగట్టుకు వచ్చి 'కామయ్యా, మీ సత్యాన్ని వకీలు చేద్దామనుకున్నావటే, ఎందుకయ్యా నిక్షేపంగా మేస్టరీ చేయించక. ఏదో నీ అంతవాడవుతాడు.' అంచూ ఎద్దేవా చేయబోతే, 'అంబయ్యా! మా సత్తెం చిన్నప్పటినుంచి వత్తి అబద్ధాలకోరయ్యా, అందుకే వాడికి ఈ శిక్ష ఇవ్వదల్చాను.' అన్నారు కామయ్యగారు కాస్త చమత్కారంగా. ఆ సమాధానానికి అంబయ్య గతుక్కుమన్నాడు. అతడు కోర్టు పక్షి.

* * * * * * * * * *

తలవని తలంపుగా కామయ్యగారింటికి ఓనాడు రెండు గుబ్బుబ్బళ్ళ జనం వచ్చి దిగారు. ఆ వచ్చింది కామయ్యగారి మిత్ర సముదాయమే.

అఖిల భారత రచయితల మహా సభలు ఆ యేడు కామయ్యగారి ఊళ్ళో జరగడం తటస్థించింది. దాంతో కామయ్యగారికి తన కవిమిత్రులనందరిని ఓసారి ఈ రూపేణ కలుసుకునే అవకాశం కలిగింది.

వారంతా కామయ్యారికెంతో ఆత్మీయులు. వారిలో కొందరు కామయ్యగారి మీది వాత్సల్యంతో కానీండి, అభిమానంతో అనండి అక్కడే మకాం పెట్టారు. మరి కొందరు సభవారు ఏర్పాటు చేసిన బసలో దిగారు. ఓహ్! ఊరి ఊరినుంచి ఎంతమంది రచయితలు వచ్చారో!

కామయ్యగారు నిజానికి రచయితలు కాకపోయినా, ఆ తరుణాన్ని పురస్కరించుకుని సభలకు హాజరైనారు. చిత్రమేమిటంటే, ఆ వచ్చిన జనాభాలో చాలామంది కామయ్యగారికి శిష్యరికం చేసినవారే. కవులై రచయితలై ఘనంగా సభల్లో పాలొనేందుకు వచ్చారు. వాళ్ళని చూస్తే కామయ్యగారికి ఆశ్చర్యమే వేసిందో, అసూయే కలిగిందో చెప్పడం కష్టం.

సభలు జయప్రదంగా జరిగాయి. వచ్చిన పెద్దలంతా తిరుగు రైళ్ళు ఎక్కేశారు.

అవధాన్లుగారు ఒక్కడే ఊళ్ళో ఏదో పని ఉండి వోపూట ఆగారు. అవధాన్లంటే కొంపదీసి అవధానం చేశాడనుకునేరు, అహ...అదేం లేదు. అది పెద్దలు చేసిన నామకరణం సుమండీ. ఆయన కామయ్యగారికి ప్రాణ స్నేహితుడు. సుప్రసిద్ధరచయితగా పేరు పొందినవాడు.

మధ్యాహ్నం భోజనానంతరం ఇద్దరూ తాపీగా కూర్చుని మాట్లాడుకుంటూండగా, 'ఒరేయ్ కామయ్యా నువ్వూ కొంత సాహితీ సేవ చెయ్యాలిరా, రచయిత వనిపించుకోవాలి.' అన్నారు అవధాన్లుగారు.

'ప్చ్...అరవయ్యేళ్ళు వచ్చాక...అన్నట్లు, కృష్ణా, రామా అనుకుంటూ కాలం గడపవలసిన రోజుల్లో ఏమిటో, ఏమిటి నీ సలహా?'

'కృష్ణా రామా అంటే నీ పేరు వాళ్ళిద్దరి మట్టుకే తెలుస్తుంది. దేశంలో యింత జనాభా ఉందే, వాళ్ళిద్దరికీ నీ పేరు తెలియాలి అంటే, తగుపాటి సాహిత్య సేవ చెయ్యాలిరా కామయ్యా. నువ్వూ రచయితల కోవలో చేరాలి. నా మాట కాదనకు. ఆ రోజుల్లో అంటే మనం చదువుకునే రోజుల్లో నీకు సాహిత్యంలో ఉండే అభిరుచీ అదీ చూస్తే బళ్ళ కొద్దీ గ్రంధాలు రాస్తావేమో అనుకునే వాణ్ణిసుమా. అటువంటి నీ ఆసక్తి అంతా యేమైపోయిందిరా? అయినా ఇప్పుడు దాన్ని గురించి అనుకుని యేం లాభం గానీ, చూడు కామయ్యా! ఇకనైనా కలం కదిపి సిరా పోసి రచనకు ఉపక్రమించాలి.' అంటూ ఎంతో ప్రోత్సహించాడు అవధాన్లుగారు.

కామయ్యగారు అలాగే నని హామీ ఇచ్చాకనే అవధాన్లుగారు బండి ఎక్కాడు.

* * * * * * * * * * *

కామయ్యగా సలు ఏనాడో వో కథ మొదలెట్టేశారు. దానికి కాలదోషం పట్టింది. ఇన్నేళ్ళుగా కొయ్య పెట్టె అడుగున అజ్ఞాతవాసం చేస్తూన్న కథ తాలూకు కాగితాల కట్ట కామయ్య గారు పైకి తీసి పారజూశారు. మిగిలిన కథ అల్లి పూర్తి చేశారు. కథంతా చిత్తులో పూర్తయింది. అది సాపు రాసి వో పదిసార్లు మౌనంగా చదివి చూసుకున్నారు. ఆపైన దానిలో చిన్న పేరు పెట్టారు. పత్రికలో పడితే పదివేలమంది అయినా చదువుకుంటారు, అనుకుని వెంటనే దగ్గర్లో ఉన్న అంగడికి వెళ్ళి తొమ్మిది అంగుళాల పొడవున్న కవరు కొనితెచ్చి కథకాగితాలు మడిచి అందులో పెట్టి దాని తాహతుకు తగినన్ని తపాలా బిళ్ళలు అంటించి పత్రికకి పంపారు.

అదృష్టవశాత్తు ఆకథ అచ్చయింది. పత్రికలో తన పేరు చూసుకుని కామయ్యగారు ఎంత మురిసిపోయారో చెప్పలేం.

అవధాన్లుగారు చెప్పిన సలహాకి ఇచ్చిన ప్రోత్సాహానికి ఆయనకు మనసారా కృతజ్ఞత వెలిబుచ్చారు.

కొన్ని రోజులు గడిచాక కథకు వో వంద రూపాయల పారితోషికంతో బాటు, 'వీలుని బట్టి తమ రచనలు పంపుతూండవలసింది.' అని కోరుతూ సంపాదకుడి లేఖ కూడ వచ్చింది.

ఇహ కామయ్యగారి సంతోషానికి మేర లేదనుకోండి. అప్పట్నించీ తరచుగా పత్రికల్లో కామయ్యగారి కథలు పడుతూండేవి. ఎన్నో పత్రికలున్నా ఆయనకు ఒక పత్రికంటే ప్రత్యేకమైన ఇష్టం. దానికి రెగ్యులర్‌గా పంపేవారు.

ఈ తీరున ప్రారంభమైన ఆయన కథలు రానురాను కథానికలై, చిన్న కథలై, బుల్లి కథలై ఇంకా మరీ బుల్లి బుల్లి కథలుగా రాసాగాయ్.

పాఠకులదేం పోయిందీ! ఏదో చదివి బావుందనో, బాగుండలేదనో ఇట్టే తేల్చి పారేస్తారు.

అంత చిన్నది రాయడం రచయితకూ తేలికే కావచ్చు. ఎటొచ్చీ కథకు పోరితోషికం ఇవ్వాల్సిన సంపాదకుడికే(నిర్వాహకుడు) బెడద.

* * * * * * * * * * *

ఇలా ఉండగా ఒకనాడు సంపాదకుడి దగ్గర్నించి 'అయ్యా, తమ రచనలు అతి సూక్ష్మంగా ఉంటున్నాయి. కాబట్టి పత్రికలో కాలముకు ఇరవై రూపాయల వంతున నిశ్చయించాము.' అంటూ కామయ్యగారి పేర ఉత్తరం వచ్చింది.

కామయ్యగారు మహా లౌక్యుడులెండి. సరే, కానిమ్మనుకొన్నారు. ప్రత్యేక సంచికకు కథ పంపాలి. కొత్త కథ ప్రారంభించారు. కథ యిలా ఉంది.

'రాధా,
ఓ రాధా,
రాధమ్మ తల్లీ,'
ఏమైందో...
ప్చ్...
ఇంత...ఎండ...మండి పోతూంటే
ఎక్కడికి వెళ్ళిందో.
ఆ!
ఏం పెత్తనాలో...ఏం లోకమో!
కోడలని వోపని అందుకుంటుందా...ఏమన్నానా?
అథవా
ఇంట్లో ఉన్నా –
కూనిరాగాలు తీస్తూ కుర్చీలో కూర్చుంటుంది,
లేదా
కొంప కొంప తిరిగి పెత్తనాలు –
ఇదీ వరస
ముష్టివాడు గుమ్మంలో పడి యేర్ఘూమై అరుస్తున్నాడు
పనిలో మునగానాం, తేలానాంగా నేనుంటిని
పోరా...
చెయ్యి వీలుకాదు ఫో...అంటే,
వాడు కదలడు
అబ్బబ్బబ్బ!
అరవకురా
ఉండు –
వస్తున్నా...
స్...
ఆ!...
చూడు
ఒరేయ్ అబ్బీ
అమ్మా,
నీకేం అవసరం లేదుకదరా?
'ఏదో మీ దయవల్ల...లేదులే తల్లా'
'అయితే ఇల్లిల్లు తిరిగి అడుక్కు తినడం నీకు సుఖంగా ఉందిరా?'
'లేదు తల్లా'
'మరైతే'
'మా యింటికాడికే వచ్చి బిచ్చమేత్తానంటేనే కాదంటానా తల్లా?
నా కీ కట్టం లేకపోను గందా?
'ఛా!'

ఈ పద్ధతిలో అతి చిన్నకథనే అయిదుకాలంలకి సరిపడా రాసి పంపాడు కామయ్యగారు.

కామయ్యగారి రచనా ప్రక్రియ చూసి సంపాదకుడు చాలా విస్తుపోయాడు. ఏం చేయడమా అని ఆలోచనలో పడ్డాడు.

ఆయనతో ఏం చెప్పడానికీ సంకోచంగా ఉంది. అయినా మరో ఎత్తు వేశాడు.

సంపాదకుడి దగ్గర్నించి కామయ్యగారికి మరో తాఖీదు వచ్చింది. 'అయ్యా ఇక మీదట రచనలలో వెయ్యి అక్షరాలకు పది రూకల వంతున ఇవ్వదలిచాము. గమనించ ప్రార్థన.'

కామయ్యగారు అసాధ్యుడు. మరో కథా రచన ప్రారంభించారు.

ఆ కథలో నలుగురు నత్తి వాళ్ళను పెట్టేశారు. ఇంటి యజమాని, ఇంటికి వచ్చిన పెద్దమనిషి, పనివాడు పాలవాడు.

మరీ కోపం వస్తే నత్తి ఎక్కువవుతుంది ఇంటి యజమానికి. భయమేస్తే నత్తి ఎక్కువవుతుంది పనివాడికి. అందులోనూ వాడిదో వేరే తరహా నత్తి. నత్తి ఎక్కువయినప్పుడు వాడు కాలు కింద కొడతాడు, లేకపోతే కుడి అరచేత్తో తుంటిమీద రపారపా వాయించుకుంటూటే గానీ, నోటి నుండి అక్షరం ముక్క బయట పడదు. తొందరకుపోతే నత్తి ఎక్కువవుతుంది ఇంటికి వచ్చిన పెద్దమనిషికి. పాలవాడికసలు జన్మ నత్తి...ఇదీ సంగతి.

'అది వేసవికాలం...సాయంత్రం చల్లగాలికి షికారుకు బయలుదేరుతున్న ఇంటి యజమానికి, తీరా బయలు దేరే వేళకి పావుకోళ్ళు కనబడ లేదు. అవి తప్ప ఆయన తొడగడు. పావుకోళ్ళు లేకపోతే అడుగు నడవలేడాయన. అవి కనబడక పోయేసరికి చిరాకు పడి, 'ఒ...ఒ...ఒ...ఓ...రే... రే...రే...య్..., ర...ర...రం...రం...గా...గా...నా...నా...నా...నా...నా..., ప...ప...పా...ప్పా...పా కొ...కొ...క్కొ...క్కో...క్కో...క్కోళ్ళు...ఊ... ఎ...ఏ...ఏ... వ్...వి... వ్విరా...'అంటూ కేకపెట్టారు.

అయ్యగారు పావుకోళ్ళు పెట్టినచోట లేకపోయేసరికి పనివాడు రంగడి నత్తి మిన్ను ముట్టింది. ఇంకేముందీ, పావుకోళ్ళు కనబడలేదని చెప్పడేడానికి యధాప్రకారం మద్దెల దరువు మొదలెట్టి... ప...ప...పాం...పాం...'అంటూ ఘోష పెడుతూంటే, ఇంటికి వచ్చిన పెద్దమనిషి దొడ్లో బావి దగ్గర స్నానం చేసి లోపలికి వస్తున్నవాడు కాస్త ఆగి, నాకు పాం...పాం... అనడంతో పాము వచ్చిందంటున్నాడనుకుని, దుడ్డు కర్ర అడగడం మొదలెట్టాడు. ఆయన నత్తి అప్పటికి సందె పడింది. పాలవాడు పాలు తెచ్చాడు. ఇంటికి వచ్చిన పెద్ద మనిషి ఎగాదిగా చూసి వాడు, అ...అ...అ...అయ్యా... అ...త్త...త్త...త్త... మ...మ్మ...మ్మ...మ్మ...మ...కూ కు...క్కూ...న... న...న్నా...కూ..., కొ...కొ...క్కొ...క్కొం... చె...చె...చెం న...న...త్తే... లె...లె...లెండి,' అంటూ

ఈ విధంగా పదివేల పైగానే అక్షరాలు పేర్చుకుంటూ కథ రాసి పంపారు కామయ్యగారు.

* * * * * * * * * * *

కథ పత్రికాఫీసు చేరుకుంది సంపాదక మహాశయుడు కథ చూసి తన పాచిక పారనందుకు మొదట కొంచెం చికాకు పడ్డా, కామయ్య మేష్టారి ప్రజ్ఞ కెంతో సంతోషించాడు. ఔను సంపాదకుడు కామయ్యగారి శిష్యకోటిలో వాడేనాయె.

* * * * * * * * * * *

ఆ మధ్య జరిగిన రచయితల సమావేశంలో కామయ్యగారికి, తదితరులకు సన్మానం జరిగింది. ఆ సందర్భంలో ఆ పత్రికా సంపాదకుడు రావడం తటస్థించింది.

కామయ్యగారిని చూసి వినయపూర్వకంగా చేతులు జోడించాడు. కామయ్యగారు 'ఏమోయ్ గోపీ! ఇంకా మాకు కుర్రతనం పోలేదుసుమా' అన్నారు మందలింపుగా నవ్వుతూ...

'ఏదో... అంతా తమ దీవెనే మాష్టారూ.' అన్నాడు చనువుగా సంపాదకుడు.

క్షణం తీరిక లేకుండాకామయ్యగారు ఇప్పటికీ రచన సాగిస్తూనే ఉన్నారు. అవును మరి, అశేష జనం ఆయన కథలకోసం ఎదురు చూస్తుంటారేయె. కామయ్యగారికి అంతకంటే ఏం కావాలి? (ముగిసింది.)

Corals, Pearls, Jade, Crystals
Turquoise and Costume Jewelry
AT DISCOUNT PRICES

NEETHA CORALS
IMPORTER

Call: Neeta Acharya
34-36, 70th Street
Jackson Hts. NY 11372

* 4 Blocks from Sam & Raj
* 2 Miles from Hindu Temple via Northern Boulevard
* Open 7 days by appointment
* Mail Orders Welcomed

(718) 779-2947

LAKSHMI VADAPALLI, M.D.

Board Certified in Internal Medicine

* SPECIALIZING IN DIABETES *

New Patients Welcomed

Accept Co-Med, Medicare, Pru-Care, Aetna Metlife

(908) 821-0873

3084 Highway 27
Kendall Park, NJ 08824

Call for Hours and Appointment
Weekend and Evening Hours Available

**THE TELUGU FINE ARTS SOCIETY, INC.**
(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)

తెలుగు కళా సమితి

Telugu Fine Arts Society

## MEMBERSHIP APPLICATION FORM

19___(New/Renewal)

MEMBER: (Dr./Mr./Mrs./Ms.) ____________ Last ____________ First

SPOUSE: (Dr./Mr./Mrs./Ms.) ____________ Last ____________ First

____________ Maiden Name

CHILDREN/: DATE OF BIRTH ____________

____________

ADDRESS: ____________ No. ____________ Street

____________ City ____________ State/Zip Code

PHONE: ____________ Home ____________ Office

OCCUPATION: ____________ Member's ____________ Spouse's

I do not have any objection to publish my name/spouse's name/ children's names/chilrdren's ages/dates of birth/address/phone number/my occupation/spouse's occupation/ in TFAS annual directory. (PLEASE STRIKE OUT UNWANTED ITEMS)

SIGNATURE:____________________ DATE:____________

MEMBERSHIP: ( ) LIFE $150 ( ) FAMILY $25/YR
US RATES ONLY ( ) SINGLE $20/YR ( ) STUDENT $15/YR
CANADA: ADDITIONAL $50 FOR LIFE AND $10 FOR OTHER MEMBERSHIPS

**Please make checks to TELUGU FINE ARTS SOCIETY and mail along with duly completed application form to:**
**Dr. Murty P. Bhavaraju, 1061 Vail Road, Parsippany, NJ 07054**

Children of the members automatically becomes members of the TFAS Youth Association. Children above 18, working and living away from home should seek membership separately.

Telugu Jyothi is being sent every month to the members of the Telugu Fine Arts Society by THIRD CLASS BULK MAIL. The US Postal Authorities told us that it normally takes one to three weeks to deliver. We cannot afford to send it by First Class Mail as it costs $0.98 per issue. **The Post Office will not redirect the Third Class Mail unless specific instructions are given to the mail person.** When the magazine is returned to TFAS, it is charged $0.30 - $0.45 for each such returned issue. **Therefore it is imperative on the part of the members to send in their CHANGES IN ADDRESSES.** Telugu Jyothi is the only Telugu Magazine published in the United States and distributed nationally to all members since 1984 without fail. Please help us to help you.

*******************************************

Change in Address:
Name:____________________
Address:____________________

City/State/Zip Code____________________

____________________

# తెలుగుని సూక్ష్మీకరించడం

వేమూరి వేంకటేశ్వరరావు

అజగళస్తనాలు (మేక మెడ కింద వేలాడే చన్నులు) ఎంత ఉపయోగమో ఇవీ అంతే అని చమత్కారంగా చెప్పి ఌ, ౡ లని, తెలుగు లోంచి తీసేసేరు.

తర్వాత ఏ సాకూ లేకుండానే అరసున్నల (అర్ధానుస్వారాల) అలవాటు పోయింది. ఇప్పుడు "వాడు వాడు మొహం పెట్టుకు కూర్చున్నాడు" అంటూ వాడిగా ఒక మాట వాడినా, అందరూ ఈ వాడు, వాడి ల లోని అసలు అర్థాలని సందర్భానుసారంగా అర్థం చేసి కొంటున్నారు - అరసున్నలు లేక పోయినా సరే. అర్ధానుస్వారం కథ అలా అంతం అయింది.

తర్వాత ర కి, ఱ కి తేడా తెలీడం లేదంటూ ఱ ని పూర్తిగా ఎత్తేసి గుర్రం, బర్రె అని నిర్మోహమాటంగా రాసేస్తున్నాం. 1992 లో ముద్రింపబడ్డ బ్రౌను నిఘంటువులో అసలు ఈ "బండి ర" లేనే లేదు.

ఇప్పుడు ఋ సంగతి సంగతి చూద్దాం. పైన చెప్పిన బ్రౌను నిఘంటువులో ఋ కూడా లేదు; ఋషి ని రుషి అనీ, ఋతువుని రుతువు అనీ రాసేరు. చాలమంది అలాగే రాసేస్తున్నారు. కాని కృష్ణ ని క్రుష్ణ అని రాయడానికి తెగించలేక పోతున్నారు. కనీసం క్రిష్ణ అని రాయడానికి కూడా ధైర్యం చాలడం లేదు. నిజానికి అచ్చుల యొక్క శుద్ధ రూపంలో ఋ యొక్క వాడుక తగ్గింది కానీ గుణింతాలలో ృ ఎక్కువగానే కనిపిస్తోంది. కనుక ఋ కి స్వస్తివాచకం పలికినా ృ ని ఇంకా అట్టే పెట్టవలసి వచ్చేటట్టుంది.

ఐ, ఔ లకి రూపాంతరాలున్నాయి. ఐ కి బదులు "అయి" అనీ, ఔ కి బదులు "అవు" అనీ రాయడం నేను చూసేను. ఐకమత్యం అనీ రాయవచ్చు, అయికమత్యం అనీ రాయవచ్చు అని చిన్నయసూరి ఒప్పుకున్నారు (ఉదా. ఆచ్ఛికంబులం దయి యవులకు వక్రతమంబులు బహుళంబుగానగు). బ్రౌన్ నిఘంటువూ ఒప్పుకుంటున్నాది. కాని గుణింతాలలో ఐ, ఔ లు వస్తే వాటి వాటి స్థానాలలో అయి, అవు లు అప్పుడప్పుడు నప్పుతాయి, అప్పుడప్పుడు నప్పవు. అంటే ఏమిటన్నమాట? ఐ, ఔ, ఋ లు అచ్చులలో లేక పోయినా పరవాలేదేమో కాని, గుణింతాలలో ఈ శబ్దాలని సూచించే గుర్తుల అవసరం ఇంకా కనిపిస్తున్నాది.

ఇక అనునాసికాలయిన ఙ, ఞ ల సంగతి చూద్దాం. కటపయాది సూత్రం ప్రకారం సంస్కృతంలో అనునాసికాలు అన్నీ కావాలి, కాని తెలుగులో అనవసరం అని నా మనవి. కటపయాది సూత్రం అర్థం అవడానికి హల్లులని ఈ కింది విధంగా ముందు రాసుకోవాలి.

1. క ఖ గ ఘ ఙ
2. చ ఛ జ ఝ ఞ
3. ట ఠ డ ఢ ణ
4. త థ ద ధ న
5. ప ఫ బ భ మ

సంయుక్తాక్షరాలని నిర్మించేటప్పుడు, ఏ వరుసలోని హల్లుల సరసన, ఆ వరుసలోని అనునాసికమే రావాలన్నది కటపయాది సూత్రం యొక్క సారాంశం. ఉదాహరణకు, ఈ దిగువ సంస్కృతపు మాటలు చూడండి.

1. పఙ్కేరుహము, పఞ్చాఙ్గము
2. పఞ్చాఙ్గము, పుఞ్జము
3. కణ్టకము, సున్దరాకాణ్డ
4. కాన్తి, అన్ధకారము
5. అనుకమ్పము, అమ్బుధి

పఞ్చాఙ్గము అన్న మాటని పంచాంగం అనీ, సున్దరకాణ్డ ని సుందరకాండ అనీ రాయడానికి ఒప్పుకున్న మనం, వాఙ్మయం అన్న మాటని వాంగ్మయం అని ఎందుకు రాయలేక పోతున్నామో? వాఙ్మయం వంటి వాడుకలు తెలుగులో ఒకటో, అరో ఉన్నాయి, అంతే. సంస్కృతంలో కావలిస్తే ఙ ని అట్టేపెట్టి, ఈ ఒక్క మాటనీ తెలుగులో వాంగ్మయం అని రాస్తే కొంపలు అంటుకు పోతాయా అని కొంతమంది నేపథ్యంలోంచి నసుగుతున్నారు, శంకరాభరణం శంకరశాస్త్రుల వంటి వారు వింటే తోలు ఒలిచేస్తారేమోనని భయంతో. కాని చలం అంతటి రచయిత వాంగ్మయం అనే వర్ణక్రమాన్నే సమర్థించేడు.

ఇక ఞ సంగతికి వద్దాం. తెలుగులో ఞ ఎప్పుడూ జ కిందకి వచ్చి సంయుక్తాక్షరం గానే వాడుకలో ఉంది తప్ప, ఇంకే ఇతర హల్లుతోటీ కలసి కనిపించడం లేదు. ఈ జ్ఞ శబ్దాన్ని సంరక్షించాలనుకుంటే, జ కింద ఞ రాయడానికి బదులు, హిందుస్తానీ వాళ్లలా ఒకే ఒక అక్షరం రాయ వచ్చు. అప్పుడు ఒక సంయుక్తాక్షరంతో బెడద తగ్గుతుంది. తక్కువ వాడకంలో ఉండడమే కాకుండా, ఈ అక్షరాన్ని జనాభాలో సగం మందికి పైగా సరిగ్గా ఉచ్ఛరించ లేరు. నిరక్షరాస్యులు పలకలేక పోతే "పోనీలే" అని ఊరుకోవచ్చు. కాని చదువుకున్నవారు, డైలాగులు చెప్పడంలో దిట్టలు అయిన తెలుగు సినిమా నటులే "గ్నే" అని పలుకుతున్నారు. ఇదే శబ్దాన్ని ఇంగ్లీషులో రాయవలసి వచ్చినప్పుడు "గ్యా" అని పలికేలా విగ్యాన్ భవన్ అని రాస్తున్నారు. అటువంటప్పుడు ఎందుకు ఈ ఞ ని పట్టుకు వేలాడడం? ఉత్తరాది వారి ఒరవడిని అనుసరించి విగ్యానం, అగ్యానం, సంగ్య అని ఈ కష్టమైన మాటల వర్ణక్రమాన్ని మార్చితేనో? ఒకవేళ ఞని విడచి పెట్టడానికి ప్రాణం ఒప్పక పోతే, కనీసం రాత సౌలభ్యం కొరకు, ఎడమనుండి కుడికి రాసే యంత్రాల సౌలభ్యం కొరకు, అజాఞనం, విజాఞనం అని రాస్తే ఎలా ఉంటుంది? అని రాసి ఉచ్ఛరించినప్పుడు ఎవరికి వీలుగా ఉన్న పద్ధతిలో వారు ఉచ్ఛరిస్తేనో?

"అయ్య బాబోయ్ అజాఞనం అని రాసేసి తెలుగుని మంటకలిపెయ్యడమే?" అని కంగారు పడే వారికి ఒకే ఒక

మనవి. ఈ మధ్య కలనయంత్రాలని వాడ టైపు చెయ్యడం (అంటే, వర్డ్ ప్రొసెసింగ్) వంటి కార్యక్రమాలు మొదలయిన తర్వాత, తెలుగు రాత యొక్క రూపే మారి పోతోంది. ఉదాహరణకి జనవరి 1994 తానా పత్రిక సంపాదకీయంలో ఒక వాక్యం ఇక్కడ యథాతథంగా చూపిస్తాను. "తెలుగులో ఆంగ్ల పదాలను కలిపేందుకు మనం హెజిటేట్ చెయ్యవద్దు. అలా కలపడం తప్పు అని కంక్లూడ్ చెయ్యవద్దు." ఇక్కడ గ్ల, ద్దు, ప్పు, క్లూ అన్న సంయుక్తాక్షరాలని వారు ఎలా ముద్రించేరో చూడండి. అలాగే విజ్ఞానం అని రాసినంత మాత్రాన మన అజ్ఞానం ఏమీ బట్టబయలు అవదని కొందరి వాదన. దండాపు ఈ కోవకి చెందినదే అః కూడాను. అంతఃపురం, ప్రాతఃకాలం, పౌనఃపుణ్యం, బహుశః వంటి కొద్ది మాటలలో వస్తుంది ఈ విసర్గ. దుఃఖము అని రాయడానికి బదులు శ్రీ భద్రిరాజు కృష్ణమూర్తి గారు దుఖ్ఖము అని తేలిక తెలుగు వాచకంలో రాసేరు. బహుశః ని బహుశా అని రాస్తున్నాం కదా. ఇదే పద్ధతిలో విసర్గ వాడకాన్ని మనం కూడ విసర్జించ గలిగితే ధన్యులమే. కాని అంతఃపురం, ప్రాతఃకాలం లాంటి మాటలలో విసర్గ వాడకుండా రాయడం ఎలాగో ఆలోచించాలి. ఒక పద్ధతి ఏమిటంటే అంతహ్పురం, ప్రాతహ్కాలం అని రాయడం. నకారపొల్లు (ధ్రుతం) ఎలాగూ ఉంది కనుక దానిని విసర్గ స్థానంలో వాడడం వల్ల విసర్గని మన ఓనమాల నుండి తీసెయ్య వచ్చు. లేదా, ఈ విసర్గ ఉన్న మాటలన్నీ సంస్కృతం మాటలు కనక, వాటిని తెలుగులో ప్రకృతి రూపాలలో వాడడం మానేసి, వాటి వాటి వికృతులు వాడడం. ఈ సలహా నచ్చితే, అంతఃపురం అన్న మాటకి బదులు తెలుగులో అంతిపురం వాడుకోవాలి. పౌనఃపుణ్యం, అంటే, ఇంగ్లీషులో ఫ్రీక్వెన్సీ, వాడకం సైన్సు పుస్తకాలలో కూడా మరుగున పడుతోంది. దానికి బదులు తరచుదనం అని వాడుతున్నారు.

ఇంకా ఎక్కడేనా ఛాందసులు తాపత్రయ పడుతున్నారేమో కాని సామాన్యులు దంత్య చ, జ ల మీద సీతకన్ను వేసేసేరు. (ఇక్కడ నా కంప్యూటర్లో చ, జ ల మీద వేసే ॒ గుర్తు లేక, దంత్య చ, జ లు అని అనేసి ఊరుకున్నాను.) తమాషా ఏమిటంటే, ఋ కి, ఱ కి స్వస్తి వాచకం పలికిన బ్రౌను నిఘంటువులో ఈ దంత్య చ, జలు ఉన్నాయి. వారి కారణాలు నాకు తెలియవు కానీ, వీటి తరఫున వాదించడానికి అవకాశాలు ఉన్నాయి. ఉచ్చారణకి ఊత గుర్తులు (డయాక్రిటికల్ మార్కులు) గా వీటిని వాడవచ్చు. ఉచ్ఛారణ ప్రస్తావన వచ్చింది కనుక చెబుతున్నాను. ఇంగ్లీషులోని bank వంటి మాటలని తెలుగులో సరి అయిన ఉచ్ఛారణ వచ్చేలా రాయలేం. ఈ విషయాలన్నిటికి మెరుగులు దిద్దడానికి ఇక్కడ చోటు లేదు కనుక ఈ సంగతి మరొక సారి చూద్దాం. ప్రస్తుతానికి దంత్య చ, జ లు కూడ అనవసరం అనే అనుకుందాం.

నేను తెలుగులోని అక్షరాలన్నిటిని ఇలా తీసెయ్యమని చెప్పడం లేదు. ఒకవేళ అంత పని చేస్తే ఎంత ప్రమాదం వస్తుందా అని పరిశీలిస్తున్నాను, అంతే. నేను పాతిక ఏళ్ల కిందట ఇలాగే ప్రయోగం వెంట పరిశీలన మొదలు పెట్టి ఒక వ్యాసం ప్రచురించే సరికల్లా, శంకరాభరణం సినిమాలోని శంకరశాస్త్రిలా, తోక తొక్కిన తాచులా, ఒక పెద్దమనిషి నామీదకి ఒంటికాలిమీద లేచి పోయాడు. "నా మాతృభాషని మంట గలుపుతావా" అని నా మీద మండ పడ్డాడు. కాని ఎంత ఆలోచించినా నా ఈ విశ్లేషణ లోని తప్పేమిటో నాకు అర్థం కాలేదు.

ఇంతవరకు, ఎక్కువ వాడకంలో లేని అక్షరాలని తొలగించి తెలుగు భాషని ఎలా సూక్ష్మీకరించవచ్చో పరిశీలించేం. ఇటుపైన వర్ణక్రమాన్ని సూక్ష్మీకరించగలమేమో చూద్దాం. తెలుగులో సర్వసాధారణంగా దొర్లే వర్ణక్రమ దోషాలని రెండు వర్గాలుగా విడగొట్టవచ్చు. ఇదమిద్ధంగా ఏది తప్పో, ఏది ఒప్పో ఎవరికీ తెలియని మాటలు మొదటి వర్గానికి చెందుతాయి. ఈ వర్గానికి చెందిన నాలుక, నాలిక; కంకె, కంకి; తొట్టె, తొట్టి; జలగ, జెలగ; దవడ, దవుడ; కాలవ, కాలువ; కార్తె, కార్తి; మొదలయినవాటిని పుంఖాను పుంఖాలుగా ఉదహరించవచ్చు. వీటిల్లో ఏది తప్పో, ఏది ఒప్పో నిర్ణయించడం మన తరం కాదు. ఇంగ్లీషులోనూ ఇటువంటి జంట వర్ణక్రమాలున్న మాటలు కొద్దిగా ఉన్నాయి. ఇలా జంట వర్ణక్రమాలున్న మాటలలో ఏదో ఒకదానిని ప్రధాన వర్ణక్రమంగా స్వీకరించి, రెండవదానిని వైకల్పిక వర్ణక్రమంగా నిర్వచించి భాషకి కొంత స్థాయీకరణ తీసికొని రావచ్చు. కనీసం ఒకే వ్యాసంలో కాని, ఒకే గ్రంథంలో కాని ఒకే మాటని ఒకే విధంగా రాయాలని సూత్రీకరించడంలో తప్పేమీ లేదు. ఈ విషయంలో ఇంత కంటే చెయ్యగలిగే మధ్యేమార్గం నాకు తోచడం లేదు. పోతే, భాషాపరిజ్ఞానం లేక నిజంగా చేసే తప్పులు రెండవ వర్గానికి చెందుతాయి. ఉదాహరణకి, అడవి, అస్వస్థత, ఆలస్యం, సృష్టి అన్న మాటలని అడివి, అశ్వస్తత, ఆలశ్యం, స్రుష్ఠి అని రాయడం తప్పని చాల మంది అంటారు. ఈ సందర్భంలో సూక్ష్మీకరణకి, స్థాయీకరణకి కొంత తావు ఉంది.

సంయుక్తాక్షరాలలో అడుగున వచ్చే అక్షరాలు ట, ఠ లు కానీ, త, థ, ద, ధ లు కానీ, న, ణ లు కానీ అయినప్పుడు, తప్పొప్పులు చెప్పుకోవడం కొంచెం కష్టం. ఏది తప్పో, ఏది ఒప్పో కంఠస్థం చెయ్యాలి తప్ప సులభమయిన మార్గం నాకు తెలియదు. మచ్చుకి, ఈ మాటలే తీసికొండి. అస్తి, అవస్త, అస్వస్తత, దుస్తితి, భాగస్తులు, స్తలం, స్వస్తి, అస్తమించు, అప్రస్తుతం, ఆస్తి. వీటిల్లో ఏయే ప్రయోగాలు తప్పు, ఏవేవి ఒప్పు? అనుష్టానం, కష్టం, నష్టం, చేష్ట, ప్రతిష్ట, వశిష్టుడు, శ్రేష్టం, సృష్టి మొదలయిన మాటలలో ష కింద ఎప్పుడు ట వాడాలి, ఎప్పుడు ఠ వాడాలి? ఈ రెండు ప్రశ్నలకి, వ్యాసం చివరి పేరా చూడకుండా, సమాధానం చెప్పుకోండి, చూద్దాం.

కర్ణము, వర్ణము, అన్న మాటలు చూడండి. అసలు ర కింద, ఒకే ఒక సందర్భంలో ష కింద, తప్పితే ణ మరెక్కడా అంతగా కనిపించదు. కనుక ఈ రకం మాటలని కర్నము, వర్నము అని రాసి, ణ ని సంయుక్తాక్షరాలలో కింద రాకుండా

చెయ్యవచ్చు. కాని అప్పుడు పాపం విష్ణు శబ్దాన్ని విష్ను అని రాయాలి. ఏమిటి చెయ్యడం?

ఇలాగే కాళ్లు, జోళ్లు అని రాయాలా, కాళ్ళు, జోళ్ళు అని రాయాలా? కింద ళ ఎప్పుడు వాడాలి, ల ఎప్పుడు వాడాలి? దీనికి ఒక నియమం ఉన్నట్టు కనిపించదు.

నన్నడిగితే, ఈ పైన ఉదహరించిన పరిస్థితులలో కొంత సూక్ష్మీకరణకి సావకాశం ఉందంటాను. త, థ లలో ఏది కింద వచ్చినా ్త వాడితే సరిపోతుందంటాను. అలాగే, ట, ఠ లలో ఏది కింద వచ్చినా ట వాడితే సరిపోతుందంటాను. ణ, న లలో ఏది కింద వచ్చినా ్న వాడితే సరిపోతుంది. అలాగే, ల, ళ లలో ఏది కింద వచ్చినా ్ల వాడితే సరిపోతుందని అంటాను. నేనడమేమిటి? బ్రౌను నిఘంటువు వారు ఈ మార్పుకి అప్పుడే ఒరవడి చుట్టి కాళ్లు, జోళ్లు అనే వాడేరు కాని కాళ్ళు, జోళ్ళు అని రాయలేదు.

"ఈ కలనయంత్రాల యుగంలో భాషని సూక్ష్మీకరించ వలసిన అవసరం ఏముంది? కంప్యూటర్లకి పని అప్పజెబితే అవే చేస్తాయి కదా" అని వాదించే వారిలో నేనొకడిని. అయినా సరే ప్రస్తుతం అమలులో ఉన్న అలవాట్ల మీద కొంత సూక్ష్మీకరణ సర్వదా లాభదాయకం అని నా నమ్మకం. నేను ఇక్కడ ప్రతిపాదించిన సవరణలు సర్వకాల సర్వావస్థలలోను పాటించడం కష్టం అవచ్చు. నేను రాసిన భాషలో తప్పులు ఉండవచ్చు. "ప్రయోగం పేరిట నా భాషని అపవిత్రం చేస్తావా" అని భాషాభిమానులు నన్ను దూషించ వచ్చు. కాని సూక్ష్మీకరణకి మనం సుముఖత చూపించకపోతే భాష శిథిలమయిపోయే ప్రమాదం ఉంది.

**జవాబు.** మొదటి ఆరు ఒప్పు, మిగిలినవి తప్పు; చివరి నాలిగింటిలో స కింద థ రావాలి, త కాదు. మొదటి మూడు ఒప్పు, మిగిలినవి తప్పు; చివరి నాలిగింటిలో ష కింద ఠ రావాలి, ట కాదు. ప్రతీ నియమానికి ఒక ఉల్లంఘన ఉంటుందనే సామెత ఒకటి ఉంది. ఈ వ్యాసం పూర్తి అయిన తర్వాత తెలిసింది, షష్టి, షష్ఠి అన్న రెండు మాటలకి వేర్వేరు అర్థాలు ఉన్నాయని.

■ వారం క్రితం

× "ఈ రోజే మనం ఈ ఊరు వదిలి పారిపోవాలి" అన్నాడు పెళ్ళయిన అప్పారావు ప్రేయసి మాలినితో.

"అలానే. ఈ రోజు రాత్రే వెళ్ళిపోదాం!" అంది మాలిని.

"నీవు ఈ రోజు రాత్రి సరిగ్గా ఒంటిగంటకు నీ బట్టలన్నీ సర్దుకుని తయారుగా వుండు. నేను మీ ఇంటి దగ్గరకు వస్తాను." అన్నాడు అప్పారావు.

"మీరేం ఆ విషయంలో కంగారు పడకండి. వారం క్రితమే మావారు నా బట్టలన్నీ సూట్‌కేసులో సర్ది ఉంచారు" చెప్పింది మాలిని.

— బుద్దిగం పాండురంగారెడ్డి


# Excel Photography

***Memorable Portraits (Studio/Home)***
Personal, Family, Children

***Professional Studio with***
Changing room, Make up/ hair stylist

***Photographic coverage of***
Dance Arangetrams, Cultural Programs

***Please call***
Samuel Christudas (201) 368-8400

Reddy Marriage Bureau

**MARRIAGE BUREAU FOR ALL TELUGU COMMUNITY**

**CALL NOW (908)7555123**

**WHY ?**

1 FOR BETTER AND WIDER CHOICE

2 YOU SAVE TIME, MONEY, &ENERGY

3 CONFIDENTIALITY, ASSISTANCE

WE HAVE PROFESSIONAL AND NON PROFESSIONALS WAITING FOR YOU. eg. DOCTERS, ENGINEERS,POST GRADS, AND BUSINESSMAN WE ARE HAPPY TO DO THE SERVICE FOR OUR COMMUNITY. WE HAVE VERY GOOD OFFER THAT WON'T BIT ANY OTHER SERVICES. WE GIVE FREE LIST FOR SIX MONTHS. ASK FOR MORE INFORMATION. SHASHI (908)7555123



# మనసా! మారాం చేయకే

సాయం సంధ్యా సమయం. ఆకాశం మేఘావృతమై పసుపూ – ఎరుపూ మిళితమైన సింధూరపువెలుగుల్తో ఎంతో ఆహ్లాదంగా వుంది.ఇంతటి మనోహరమైన వాతావరణంలో మనసు మయూరిలా నాట్యమాడాల్సింది పోయి అలవాటైన చికాకులతో అస్థిమితంగా వుంది.

మనసంతా ఒకటే అలజడి. ఆఫీసు పని మీద శ్రీవారు కాంపుకి వెళ్ళటంతో మరీ ఊపిరాడని ఫీలింగ్. ప్రాక్టికల్ క్లాస్ ఉన్న రోజల్లా ఇదే బాధ. ఈ రోజు టైట్రేషన్‌తో ఇక్కడే ఆరయింది.

దీపూకి రేపు హిందీ ఎసైన్‌మెంట్. దగ్గరుండి రాపించకపోతే అన్నీ తప్పులే రాసేస్తుంది.

బాబుకి ఎలా వుందో ఏమిటో! వారం రోజులుగా తగ్గాయనుకోవటానికి లేకుండా విరోచనాలు సతాయిస్తున్నాయ్. పాపం! అత్తగారికి ఈ వయసులో వాడిపెంపకం ఓ యజ్ఞంలా తయారైంది. పోనీ... ఆయాని పెడదామంటే ...... నేనుండగా ఆయా ఎందుకమ్మా అంటూ అడ్డుపెడతారు. ఏమిటో! ఆమెని బాధ పెట్టకూడదనుకుంటూనే తప్పని పరిస్థితై పోతోంది.

వెధవ ఉద్యోగం! మానేద్దామంటే పన్నెండేళ్ళుగా అలవాటైన ఆ కాలేజీ – ఆ లేబరేటరీ – ఆ హడావుడీ జీవితం. ఒక్కసారిగా ఉద్యోగం మానేసి రోజంతా ఇంట్లో వుండడం కూడా నా వల్ల కాదేమో ననే భయం.

రోజంతా బాబు ముద్దూ – ముచ్చట్లతో హాయిగా గడిపితే ఎంత బాగుండు అని అప్పుడప్పుడూ మనసు మారాం చేసినా... కేవలం వాడి ఆలనా – పాలనతోనే రోజంతా గడపటమనేది మరీ చేతకానితనంగా అనిపిస్తుంది. ఏమిటో...! నిజంగా నేనేమి కోరుకుంటున్నానో.... నాకేమి కావాలో ... నా మనసేమిటో– నామీద నాకే తెలియని సంశయం.

నేను ఉద్యోగం చెయ్యకపోతే నడవని సంసారం కాదు మాది. ఆయన గారి సంపాదనతో సౌకర్యంగా బ్రతకటానికేమీ లోటుండదు.అయినా ఉరుకులూ–పరుగులూ పెడుతూ ఎందుకొచ్చిన ఉద్యోగంరా బాబూ అని మథన పడుతూనే రోజులు దొర్లిస్తూంటాను. కానీ... మానాలంటే మాత్రం మనసు ఊగిసలాటే!

నా ఆశయాల కనుగుణంగా పిల్లల్ని పెంచలేక పోతున్నాననే విషయమొక్కటే నా మనసుని మరీ – మరీ అశాంతి పాలు చేస్తోంది. ఉద్యోగం చేస్తూన్న స్త్రీలంతా నాలాగే అశాంతి పాలయితే... ఎన్నెన్ని రంగాలలో ఎంతో మంది మహిళలు ఎట్లా ముందడుగు వేస్తున్నారో నా కర్థం కాకుండా వుంది.

ఇల్లాంటి అల్లిబిల్లి ఆలోచనలతోటే ఇల్లు చేరుకున్నాను. గేటు మూస్తూ అలవాటుగా పక్కింటి వైపు చూశాను. ఆమె ప్రక్క వరండాలో కూర్చుని పిల్లలకు హోమ్‌వర్క్ చేయిస్తోంది. కొత్త పాఠం చెపుతోంది కాబోలు గొంతు మృదు గంభీరంగా విన్పిస్తోంది. పెద్దగా చదువుకున్న దానిలా కన్పించదు కానీ – పాఠం చెవుతూంటే మాత్రం – మరి చదవకుండానే వచ్చేస్తుందేమో అన్నంత చక్కగా చెప్తుంది.

ఈ మధ్య నా మనసులో చెలరేగుతూన్న అసంతృప్తికి సగం కారణం ఆమేనేమో అని కూడా అనిపించక పోలేదు. వాళ్ళు ఇక్కడికి వచ్చి యేడాది కావస్తోంది. ఎప్పుడు చూసినా పిల్లల్తో పిల్లలాగా నిశ్చింతగా నవ్వుతూ కన్పిస్తుంది. శలవు రోజుల్లో పిల్లలు ఇల్లెగిరిపోయేలా అల్లరి చేస్తున్నా ఆ మొహంలో కోపమూ – చిరాకూ కన్పించవు. పై పెచ్చు వాళ్ళతో కలిసిపోయి తనూ అల్లరి చెయ్యటమే నాకు మరీ ఆశ్చర్యంగా అన్పిస్తుంది.

ఇంచుమించు నా వయసే వున్న ఆమె ముగ్గురు పిల్లలతో అంత ఆహ్లాదంగా ఎలా వుంటుందో అర్థం కాదు. మంచంలో వున్న అత్తగారికి సేవలు చేసేప్పుడు సైతం ఆ మొహంలో ప్రసన్నత తాండవిస్తూంటుంది.

నిజానికి ఆమెకూ నాకూ వున్న తేడా ఒక్కటే. ఆమె ఉద్యోగం చేయడం లేదు. నేను ఉద్యోగం చేస్తున్నాను. అంతే. మిగిలిన విషయాల్లో ఇంచుమించు ఇద్దరి జీవితాలకూ ఎంతో సామీప్యం వుంది.

ఆమెను చూస్తున్న కొద్దీ నాకు నేనే

చాలా కోపిష్టిలా కన్పిస్తున్నాను. రోజూ నిద్రలేవగానే ఈ రోజు ఏ పరిస్థితుల్లోనూ ఎవరి మీదా చిరాకు పడకూడదనుకుంటాను. కానీ లేచినదగ్గర్నుండీ ప్రతిపనికీ టైమైపోతోంది – లేటయిపోతోంది అనే హడావుడితో నాకు తెలీకుండానే కోపమూ – చిరాకూ నన్నావరించేస్తాయి.

యేరోజుకారోజు నా చిరాకు తగ్గించుకోవాలనుకుంటాను. కానీ... సాయంత్రమయ్యేప్పటికే ఉన్న ఓపికంతా హారతి కర్పూరంలా హరించుకుపోయినట్టు ఎక్కడలేని నీరసమూ నన్నావరిస్తుంది.

ఫలితంగా స్కూలు నుండి మొహం వేళ్ళాడేసుకుంటూ వచ్చే దీపూకీ, ఆఫీసు పనుల వత్తిడితో అలసటగా ఇల్లు చేరే శ్రీవారికీ సంధ్యారాగంలా నా చిటపటలను ఆస్వాదించటం అలవాటై పోయింది.

కానీ... రోజు రోజుకీ ఎందుకో... నా ప్రవర్తన నాకే ఎంతో అసంతృప్తిగా అన్పిస్తోంది. నేను ఇల్లాలిగా నా కర్తవ్యాన్ని సరిగ్గా నిర్వర్తించటం లేదనే భావన నా మనసునెంతో కలత పెడుతోంది.

కాలేజీలో నీలా టీచర్ కెమిస్ట్రీ యెంతో బాగా టీచ్ చేస్తారని ప్రశంసలందుకున్న నేను నా దీపూకి చెప్పబోయేప్పటికే ఎంతో అసహనంగా మారిపోతాను.

నా మనసులాగే ఇంట్లోని సామానుకూడా చిందర వందరగా కన్పిస్తూ మనసుని మరీ చికాకు పెట్టేస్తుంది. ఈ చిరాకంతా కలిసి విప్పిన షూస్ సరిగా పెట్టలేదనో, యూనీఫాం వాషింగ్ మెషీన్లో వెయ్యలేదనో, బాత్‌రూమ్‌లో టాప్ సరిగా కట్టలేదనో, పుస్తకాలన్నీ గది నిండా పరుచుకుని కూర్చున్నావనో ... ఇలా.. ఏదో ఒక రూపంలో దీపూ మీదకు మళ్ళిపోతుంది.

పాపం! దీపూ చప్పుడు చేయకుండా ఆ పూట నా కోపానికి కారణమైన తన తప్పని దిద్దుకోవటానికి ప్రయత్నిస్తుంటే నోరు విప్పని ఆ చిన్నారి అవగాహనకు నా మీద నాకే కోపమొస్తుంది. ఏది ఏమైనా నా కోపానికి కారణం – నా చేతకాని తనమేననే న్యూనతా భావం నాలో చెలరేగి విస్పత్తువతో కూడిన నైరాశ్యం నన్నావరిస్తుంది.

"ఏమండీ నీలాంబరిగారూ! ఏ అరుణరాగంలో లీనమైపోయారు!" అంటూన్న ఆమె చిరుదరహాసపు పలకరింపుతో ఆలోచనల నుండి బయటపడి వాస్తవ జగత్తుకి వచ్చాను.

ప్రతిస్పందనతో నవ్వుతూ, "అవును కమలగారూ ! మీరు చెప్పే పాఠం వింటూంటే రోజంతా పాఠాలుచెప్పే నాకే ఏ దిగంతాల నుండో భూపాలరాగం వింటూన్న అనుభూతి కల్గుతోంది" అన్నాను.

"మీరు మరీనండీ! రోజంతా మీరు కాలేజీలో చెప్పే పాఠాల్లో ఇది ఏపాటిది! మీరూ మీ దీపూకి అంతకంటే బాగానే చెప్తూంటారు కదా! ఇందులో అంత చెప్పకోవాల్సిన విశేషమేముంది కానీ ... రండి ఓ కప్పు కాఫీ తాగి వెళ్దురుగాని! మీ ఇంటి తాళాలు నా దగ్గరే వున్నాయి" అంటూ చనువుగా నా చేయి అందుకున్న ఆమెను యాంత్రికంగా అనుసరించాను.

"స్కూలు నుండి వచ్చేప్పటికి దీపూకి వళ్ళు వెచ్చగా వుంటేనూ మా వారు దీపూనీ అత్తయ్యగారినీ తీసుకుని హాస్పిటల్‌కి వెళ్ళారు. బాబు ఇక్కడే నిద్రపోతున్నాడు" అంటూ బిస్కట్స్ ట్రే టీపాయి మీద పెట్టి కాఫీ అందించింది.

ఎందుకో... ఆ క్షణం ఇంతకాలంగా నా మనసులో చెలరేగుతూన్న ఆవేదనను ఓ ఆత్మ బంధువులా ఆమెతో పంచుకోవాలన్పించింది.

"కమలగారూ! మిమ్మల్ని చూస్తుంటే ఈ ఉద్యోగమనే ఝంఝూటం లేకుండా మీలా మంచి గృహిణిగా వుంటే ఎంత బాగుండు అన్పిస్తోంది. ఏమిటో పెళ్ళికి ముందు సరదాగా మొదలు పెట్టాను. కానీ, పెళ్ళయి బాధ్యతలు పెరిగే కొద్దీ ఈ జోడు గుర్రాల సవారీ నా వల్ల కాదన్పిస్తోంది. అటు కోడలుగానూ, ఇటు భార్యగానూ, చివరికి నా పిల్లలకు తల్లిగా కూడా నా బాధ్యతను నేను సరిగా నిర్వర్తించలేకపోతున్నాననే భావనతో నాకు పిచ్చెక్కిపోయేలా వుందండీ!" అంటూ నిర్లిప్తంగా ఆమె మొహంలోకి చూశాను.

"భలేవారండీ! పవిత్రమైన గురుతర బాధ్యతని నిర్వర్తిస్తూ ఇలా ఆలోచించటం సబబు కాదు"

"అయినా చదివిన చదువుకి సార్థకత చేకూరుస్తున్నాననే ఆత్మసంతృప్తి మీలా నేనుపొందగలనా! ఆర్థికంగా మీ కాళ్ళపై మీరు నిలబడడంలో మీకున్న ఆత్మబలం నాకుంటుందంటారా చెప్పండి!"

"నేను చేస్తున్నదంతా 'నా' అనే పరిధికే పరిమితమైంది. కానీ మీరు తీసుకున్న బాధ్యత మీ పరిధిని దాటి మరీ అనంతమైనది కదా!"

"నా ఇల్లూ – నా పిల్లలూ అంటూ మన అమ్మా – అమ్మమ్మల్లాగా నేను నా బాధ్యతని నవ్యంగా నిర్వర్తిస్తున్నానేమో కానీ, సమాజపరంగా నా బాధ్యతంటూ నేనేమి చేస్తున్నాను!

కానీ మీరు సమాజపరంగా మీ బాధ్యతని నిర్వర్తిస్తూ మీ వ్యక్తిగత బాధ్యతలను నిర్వర్తించగలిగే మరో నల్గురు నిర్భాగ్యులకు జీవనాధారాన్ని చూపించటమనేది ఉత్తమమైన మార్గం కాదంటారా! తాత్కాలికమైన ఒడిదుడుకులతో మీరు పొందుతూన్న అశాంతికి పరిష్కారం ఉద్యోగం మానేయటమేనని ఎందుకనుకుంటున్నారు!

మీరు మీ దీపూకి తృప్తికరంగా పాఠాలుచెప్పలేక పోతున్నాననేదే మీ అశాంతికి కారణమైతే, ఇప్పడున్న నలుగురితో పాటు మరో వ్యక్తికి కూడా జీవనాధారం కల్పిస్తూ మీ దీపూకి మంచి ట్యూటర్ని పెట్టండి. మన ఊళ్ళో నిరుద్యోగం కోసం వెంపర్లాడే నిరుద్యోగులకు కొదవేమీ లేదుకదా!

"అంతేకానీ ఎంత మందికో జ్ఞానబోధ చేయాల్సిన మీరు నాలాగా 'నా' అనే పరిధికే మీ విజ్ఞానాన్ని పరిమితం చేయాలనుకోవడం ఎంత మాత్రమూ వివేకవంతమైన నిర్ణయం కాదంటాను. నేను పొందుతూన్నది కేవలం నా అనే ఆత్మానందం. కానీ మీరు పొందబోయేది అనంతమైన దివ్యానందం సుమా!" అంటూన్న ఆమె మాటలు నా మస్తిష్కంలోని మరో కోణాన్ని నాకు చూపించాయి.

నా మనసు పొరని విప్పిన ఆమెకు ధన్యవాదాలు చెప్తుకుంటూ బాబుని ఎత్తుకుని తాళాల గుత్తితో గుమ్మం దాటాను.

–నట్టి శివపార్వతి

---

## B E A U T Y

Girdled with gold her beauty
foams like the horizon spray.
The serene touches
of the blithe laurel transcend
Heaven and Home.
And her blossoming vernal rays
dazzle the eye of day.

Her flails float like waves
on a visionary gleam.
Her endless grace emanates like
the chorus hymeneal of a crystal stream.
Her goggling eyes score the sky
and rent argosies of magic sails.
On her cheek and
over her Helen's brow -
The perfume melts the evening stars.

Behold those beautiful smiles;
Nature softens its hue from her dreams.
The unrefined sprightly dance
befits soul's immortality.
With tender kisses,
beauty infatuates an innocent
brow of love.

by Bulusu Lakshman

NEWARK, NJ

# When you journey home, discover the India you've never seen.

India beckons you home with the promise of reunions and remembered places. It is a chance to visit the scenes of stories passed down through the generations. And trace the steps of your forefathers through the ancient monuments and temples of your heritage.

India takes you on an adventure through history and tradition, culture and custom. A journey that reaches from the heights of the Himalayas to the beaches of Goa. From modern Bombay to the sands of Rajasthan. A journey from past to present that enriches your future.




**india**

**Experience the adventure**

☐ **Yes! Please send me information on the India I've never seen before.**

Name ______________________

Address ______________________

City ______________ State ______ Zip ______

Mail to: Government of India Tourist Office
30 Rockefeller Plaza, 15 North Mezzanine
Dept. MH, New York, NY 10112

Or call: New York 212-586-4901
Los Angeles 213-380-8855

# అమెరికా వనిత – వంటా వార్పూ (3)

పరిణం లక్ష్మి ఎస్. రావు, West Nyack, NY

కొన్ని వెజిటబుల్ చిట్కాలు:
మనం రోజూ వండుకునే వెజిటబుల్స్ గురించి, ఇంగ్లీషులో వ్రాస్తున్నాను అందర్కీ పనికివస్తుందని!

*1. Potatoes:* For sking peeling, dip in boiling water for 2 minutes and immedaitely plunge into cold water; Before frying, cut potatoes, stand in cold water for 1 hr adn dry thoroughly before cooking; For best taste, fry them fora few minutes, drain off grease and fry them agin until golden brown; if potatoes are soft, put them inice water for half an hour, then they become hard again.

*2. Egg Plant:* To rid eggplant off biterness, drop it into salted wateras you peel/cut it. pt it dry with a paper towel when ready to cook; Good rule of the thumb - Peel off skin if eggplant is cooked for short time (5 - 10 min), if cooked longer, don't peel off.

*3. Tomatoes:* For good flavor, always add a pinch of sugar when cooking; To peel, put in an old pillow case or onion netting bag, plunge into boing water for a minute. Skin comes off right away; Always slice vertically.

*4. Onions:* You shed fewer tears, if you refrigerate before chopping, peel after putting them in boiling water for 2 min, peel under cold running water (rinse hands frequently in cold water, shut your mouth, with exhaust running and cut root end last; To make onions less smelly and mild, slice into rings andsoak in cold water for one hour (salads); half cut onions, rub with butter to keep them fresh.

*5. Cabbage, Broccoli:* To reduce odor, place a small cup of vinegar on the cooking range or add a slice of lemon to the pot or a slice or two of stale bread to the cooking water and remove it later. For stuffed cabbage recipes, place entire cabbage in water, bring to boil, remove soft leaves and repeat the process.

*6. Carrots:* To peel the skin, drop in boiling water for 5 min and then dip in cold water; If freezing, remvoe tops of carrots, otherwise they drain moisture.

*7. Cauliflower:* To keep it white,add a little milk during cooking; To eliminate odor, drop a few unshelled walnuts into thepot.

*8. Lettuce:* To remove core from head, hit the core end once against the counter top sharply, core will twist out, prevents brown spots when cutting; Don't add salt until completely cooked; Will not rust if bottom of regrigerator compartment is covered with paper towel or napkins; Will be crisp, if placed in a pan of water with a few slices of raw potatoes.

*9. Beans:* To improve their texture or mushiness and cracking - add a pinch of baking soda to water when cooking dry beans; Never add salt until beans are tender.

*10. Peas:* Always cook peas in the pod. Peas separte, pods float and peas taste better.

*11. Corn:* Tastes better when tender green leaves from the corn are used to line the bottom of pot when corn alone is cooked.

Please try them. They will work, if not let me know. Post them on the kitchen wall with my compliments.

ఆంధ్రాలో ముఖ్యంగా కోస్తాజిల్లాల్లో పాఠోళీకూర, తియ్యపులుసు, ఇంగువ నూనె లో వేయించిన మజ్జిగ మిరపకాయలు తిననివారు, తెలియనివారు వుండివుండరు మారోజుల్లో! కాని ఇప్పుడు ఈ సరికొత్త రెస్టారెంట్లకు అలవాటుపడిన కుర్రకారుకు, యువతులకు వాటిగురించే తెలియదు. మొహాలు చిట్లించుకుంటారు ఇంగువనూనె చూచి. అందుకే వ్రాస్తున్నాను ఆ రుచులు తెలియాలని!!!

3. పాఠోళీ కూర:, Patoli Curry:

1 cup Moong Dal, 1 teaspoon Urad dal, Quarter cup corn oil, Quarter teaspoon cumin seed, Quarter teaspoon of mustard seeds, one pinch asafoetida (Hing), salt and red chillies to taste.

1. Soak moong dal for 3 hours in water. Grind it like the idli batter.
2. Fry urad dal, red chillies, mustard seeds, asafoetida, cumin seed in a one teaspoon of oil until brown. (Popu) 3. Add the entire amount of oil to the container and pour the moon dal batter, stir very well, add salt to taste and keep stirring until it looks like upma in texture.

4. తియ్యపులుసు:, Sweet & Sour Sauce

Lemon size tamarind ball, 2 teaspoons of Tamcon tamarind paste, small Yam, small amount of Long Squash cuts, Pumpkin, Eggplant, Quarter cup brown sugar or cane sugar, salt to taste, Pinch of turmeric, Popu items as above. One and half cup rice flour, green chillies, a few leaves of sweet neem leaves (karivepaku) and Kothimeera (Green coriander leaves).

1. Take a lemon size tamarind, soak in water for at least half an hour and squeeze the juice out it and add two teaspoonfuls of Tamcon tamarind paste to one and a half cups of water.

2. Cook the vegetables, green chillies and kothimeera and karivepaku and add the tamarind water (prepared as 1 above), sugar, salt, and boil the liquid with the vegetables and after the vegetables are cooked add make the popu as above and mix it with the tamarind water - vegetable mixture. To thicken it, mix the rice flour in water and this mixture to the above.

5. ఇంగువ నూనె, మజ్జిగ మిరపకాయలు, Hing Oil and masala chillies

Fry the masala chillies available in the Indian Shops in quarter to half cup of oil with a pinch of hing added to it until the chillies are turned dark brown.

Patoli curry is eaten like any other vegetable, mixing with rice, add the sweet and sour mix as the sauce and eat with the masala chillies. It tastes wonderful.
సరయిన రుచి లేకపోతే ఈ సారి మాయింటికి వచ్చినప్పుడు చేసిపెడతాము, సరేనా!

# DAMA VENKAIAH ASSOCIATES



## TAXES, INSURANCE & PENSION SERVICES (T.I.P.S)

## EXPERTISE ON ESTATE TAXES

**140-14 Laburnum Avenue**
**Flushing, NY 11355**

(718) 762-7173, (718) 961-3654, (908) 463-1220
Fax: (718) 359-7384

Seminars on Estate Taxes, Insurance & Pension
Call for convenient locations

# A half century of low cost

**20-year dividend histories**
**Whole life, Male age 35, Issues 1921-1970**

| Year: | Ranked first: | NML rank: |
|---|---|---|
| 1941 | Metropolitan | 2 |
| **1942** | **Northwestern Mutual** | 1 |
| **1943** | **Northwestern Mutual** | 1 |
| **1944** | **Northwestern Mutual** | 1 |
| **1945** | **Northwestern Mutual** | 1 |
| 1946 | Mutual Life Assurance, Canada | 2 |
| **1947** | **Northwestern Mutual** | 1 |
| 1948 | Teachers Insurance & Annuity | 2 |
| 1949 | Mutual Life Assurance, Canada | 2 |
| 1950 | Mutual Life Assurance, Canada | 2 |
| 1951 | Mutual Life Assurance, Canada | 2 |
| 1952 | Mutual Life Assurance, Canada | 2 |
| 1953 | Mutual Life Assurance, Canada | 3 |
| 1954 | Great West, Canada (non-par) | 3 |
| 1955 | Manufacturers (non-par) | 4 |
| 1956 | Metropolitan | 2 |
| 1957 | Metropolitan | 2 |
| **1958** | **Northwestern Mutual** | 1 |
| 1959 | Metropolitan | 3 |
| 1960 | Metropolitan | 2 |
| 1961 | Metropolitan | 2 |
| **1962** | **Northwestern Mutual** | 1 |
| **1963** | **Northwestern Mutual** | 1 |
| 1964 | New York Life | 2 |
| 1965 | Mutual of New York | 7 |
| 1966 | Mutual of New York | 7 |
| 1967 | John Hancock | 3 |
| 1968 | John Hancock | 2 |
| 1969 | John Hancock | 2 |
| **1970** | **Northwestern Mutual** | 1 |
| **1971** | **Northwestern Mutual** | 1 |
| **1972** | **Northwestern Mutual** | 1 |
| **1973** | **Northwestern Mutual** | 1 |
| **1974** | **Northwestern Mutual** | 1 |
| **1975** | **Northwestern Mutual** | 1 |
| **1976** | **Northwestern Mutual** | 1 |
| **1977** | **Northwestern Mutual** | 1 |
| **1978** | **Northwestern Mutual** | 1 |
| **1979** | **Northwestern Mutual** | 1 |
| **1980** | **Northwestern Mutual** | 1 |
| **1981** | **Northwestern Mutual** | 1 |
| **1982** | **Northwestern Mutual** | 1 |
| **1983** | **Northwestern Mutual** | 1 |
| **1984** | **Northwestern Mutual** | 1 |
| **1985** | **Northwestern Mutual** | 1 |
| **1986** | **Northwestern Mutual** | 1 |
| **1987** | **Northwestern Mutual** | 1 |
| **1988** | **Northwestern Mutual** | 1 |
| 1989 | State Farm | 2 |
| **1990** | **Northwestern Mutual** | 1 |

**Source: Best's Review, Best's Flitcraft Compend**

With Best's first study using historical 20-year interest-adjusted cost indexes in 1973, Northwestern began an unprecedented 16 consecutive first-place rankings.

But what happened before Best's 20-year actual histories using interest-adjusted cost indexes?

Northwestern Mutual's Actuarial Department, compiled an independent study of policies issued as far back as 1921 — 50 years of 20-year dividend histories. Included were companies ranked among the current top 25 in assets, among them several companies issuing nonparticipating policies. Their research shows 28 first-place rankings by Northwestern in the last 50 years.

Companies ranking first with the lowest 20-year interest-adjusted surrender cost index since 1941 are:

| Company | 1st-place rankings |
|---|---|
| Northwestern Mutual | 28 |
| Metropolitan | 6 |
| Mutual Life Assurance, Canada | 6 |
| John Hancock | 3 |
| Mutual of New York | 2 |
| Great West Life, Canada | 1 |
| New York Life | 1 |
| Teacher's Insurance & Annuity | 1 |
| Manufacturers | 1 |
| State Farm | 1 |

**Northwestern Mutual Life®**

The Quiet Company.® Where actions speak louder than words.

**Matrimonials..........................................................March 1995**

**F94126803:** Friends invite correspondence from professionals for Telugu PadmashaliGirl, medical doctor, 23 yrs, 5'3", slim, fair, and good looking. Working now as house surgeon in India. Pl.w.r. to Muralidhar Bethi, 72 Oregon Ave. #B, Bronxville, NY 10708, Phone: (914) 961-4318

**M94125103** Brother seeks correspondence for sister in N.J., 30, 5'4", completing MS, attractive, trained in carnatic music, from Telugu brahmin, vegetarian gentlemen. Pl. Call (908) 975-9894.

**M95015202:** Telugu Velanati rahmin Koundinyasa Gotram, Eectrical Engineer & Masters in Computer Science (USA) 26 yrs, 5'10", seeks fair brahmin girl graduate, USA/Doctor from India. Please write to Dr. SVK Sarma/Ms. Santa, 457 Jennifer Jean Drive, Baton Rouge, LA 70808, (504) 769-8311.

**M95035301:** Telugu Brahmin parents invite correspondence with photograph for their 24 years old son, Doctor doing House Surgeon in India. Tall, Gold Medalist, Please Contact: Chandrasekhar, 11-70, S.V. Nagar, Tirupati 517 502, AP.India.

Address for Correspondence: 1 Wood Lake Drive, Piscataway, NJ 09954. When responding to this address please send us the particulars of the respondent. **TFAS, TJ or any of its members are not responsible for any consequences arising out of this column.**

For members of TFAS of good standing (for their immediate family like brothers, sisters, daughters and sons) the matrimonial ad appears three consecutive times free of charge. If they would like to contiue the ad for three times in a batch, a written request has to be made. This is only to avoid repetition for a longer period. For non-members, the ad donation is $5 per insert. **We request themembers not to insert on behalf of not-immediate family.**

**Coding: 1st ltr., Male or Female, Next two digits: Month in which the ad appeared first. Next two digits: Serial Number, Next digit: No times it appeared.**

*********************************************************



## శివరాత్రి

ఉ. బాలశశాంకశోభ మురిపాల భగీరథి నాట్యలీలలో
ఫాల తృతీయనేత్ర, గిరిబాలవరా! కనజాలనేలరా?
నీలసలోహితాయ, నినునే, లయ, తాళ, సురాగమాల నీ
నీ వేళ భజించ, పుణ్యమిడవేల, వరాల కృపాలవాలహా!

మ. హరుడా పార్వతి జూడనంత, తపమే ఆరాధ్యమై వేడగా
వరుడా శంభుని సౌమ్య దృష్టి బడగన్ వాంఛించిరా దేవతల్
శరముల్ వేయగ, బంపి మన్మథునితో, సత్ప్రేమనందింపగా
మరుడా శంకరు నేత్ర జ్వాల మహిమన్ మాడెన్ మహాకీలల.న్

మ. కరుణించెన్ శశిశేఖరుండు గిరిజన్ కల్యాణమాడెన్ సురల్
విరివానల్ గురిపించి, దీవనలతో వీక్షించి లోకంబునన్
నిరతంబున్ శివరాత్రి యుత్సవములో నిద్రింపకన్ రాత్రి జా
గరణల్ జేసిరి, ముక్తిగోరి జనులా కాళేశు పూజించిరే!

సీ. బాల శశిచంద్రికలు ఫాలమందున మెరియ
చల్లగా లోకమే ఉల్లసిల్లె
పరవళ్ళ గంగమ్మ ప్రవహించగా శివుడు
ప్రకృతి నాట్యమందు పరవశించె
గిరిరాజ పుత్రితా కరయుగము పదయుగము
కదిలించి భర్తతో కలిపె కదము
డమరులకము మ్రోగించి హరుడు పూరించెనో
శంఖంబు విశ్వమే శాంతినొంద

తే.గీ. బొజ్జగణపయ్య ముందుగా పూజలందె
నంది భృంగీశు నాట్యమానందమిచ్చె
జగతి జనులంత శివరాత్రి జాగరణలు
జరిపి 'శివ నీదుచరణమే' శరణమనిరి!

— మాదుగుల భాస్కరశర్మ

*Kaleswaram, India*

భావకవిత *–1*

## అనిమేషులు

'జాబిల్లి గగనాన్ని విడిచి,
ఉర్విని స్థిరవాసి అయ్యె, నయ్యయ్యో!'
అని తలచుచు, రౌద్రముతో ఆ దివిజులు
దిగివచ్చిరి, 'చెలి మోముయె
వెన్నెలలను మించినద'ని తెలిసికొనిరి,
తెల్లబోయి, అట్టె నిలిచి,
'రెప్ప వేయమరిచారు,'
'అనిమేషులు'గా మారిరి,
నాటినుండె, ఓ చెలియా!

పి. కుసుమకుమారి

*Hyderabad, AP*



# THE 10th NORTH AMERICA TELUGU CONFERENCE 1995

**(A Non-Profit Organization)**

Tax ID # 36-3060732

Rosemont Convention Center - O'Hare

July 1 - 3, 1995

## Registration/Donation Form

| | Veg | Non-Veg |
|---|---|---|
| Name: ________________ (Please Print) First / Middle / Last | ❑ | ❑ |
| Spouse: ________________ | ❑ | ❑ |
| Dependents: " Children ( 5 - 21 years) / Senior Citizens" | | |
| 1: ________________ age: ______ | ❑ | ❑ |
| 2: ________________ age: ______ | ❑ | ❑ |
| 3: ________________ age: ______ | ❑ | ❑ |
| 4: ________________ age: ______ | ❑ | ❑ |

Address: ________________ Tel: ( ) ________

________________ Fax:( ) ________

City State Zip

| Registration Category: | | By May 30th | After May30th | Totals |
|---|---|---|---|---|
| Family ( 2 adults) | | $200 | $250 | $ ______ |
| Dependents | #___ | $50 / Dependent | $60/ Dependent | $ ______ |
| Single | | $100 | $125 | $ ______ |
| Students (Full time)* | | $60 | $75 | $ ______ |
| Tourists** | | $60 | $75 | $ ______ |
| ***Awards Banquet Night (July 1st)**** | #___ | $25/person | $25/person | $ ______ |
| Business Seminar (July 1st) | #___ | $50/person | $50/person | $ ______ |
| CME | #___ | $100/person | $100/person | $ ______ |
| | | | Grand Total: | $ ______ |

* with a valid student ID ** with a tourist VISA *** only for Registrants before June 20th

**Note:** Registration includes 2 lunches, 2 dinners, and all events on Sunday July 2 & Monday July 3. Business Seminar is on Saturday July 1.

## Donor Categories - incentive packages

| | | |
|---|---|---|
| ❑ Category 1 | Donor | $ 750 - $999 |
| ❑ Category 2 | Patron | $1,000 - $2,499 |
| ❑ Category 3 | Grand Patron | $2,500 - $4,999 |
| ❑ Category 4 | Benefactor | $5,000 - $9,999 |
| ❑ Category 5 | Sponsor | $10,000 & Above |

| | |
|---|---|
| Name recognized in TANA Magazine/Souvenir | (Cat, 1,2,3,4,5) |
| Complimentary Awards Banquet for family of 4. | (Cat. 1,2,3,4,5) |
| Complimentary Registration Fee for Family of 4 | (Cat. 1,2,3,4,5) |
| Complimentary Business Seminar | (Cat, 2,3,4,5) |
| Complimentary CME Seminar | (Cat. 3,4,5) |
| Hotel Accommodations for 3 nights (1 room, 2 beds) | (Cat. 4,5) |
| Two Adult Domestic Airline Tickets to TANA | (Cat. 5) |

REGISTER EARLY: TO SAVE MONEY AND AVOID LONG LINES

Total Amount enclosed: $ ________________ (**Make Check Payable to 10th TANA Conference**)

**Mailing Address:**
**TANA - 1995**
807 Heritage Dr., Mount Prospect, IL 60056

For Hotel Reservations Please Call ($80/day):

1. Hyatt Regency 708-696-1234 & 800-233-1234
2. Sofitel 708-678-4488 & 800-763-4835
3. Holiday Inn 708-671-6350 & 800-465-4329

**For Info Please Call:**

| | |
|---|---|
| *Shyam Aribindi* | (708) 971-2995 |
| *Hanumantha Rao Kilaru* | (815) 741-0180 |
| *Suresh Tummala* | (708) 964-4617 |
| *U. Rao Veeramachaneni* | (708) 296-2525 |
| *Yugandhar Yadlapati* | (708) 634-1270 |
| *Ramaraja Yalavarthi* | (815) 485-1126 |

**1**.Light is waves of electric and magnetic waves. **2**.Sun gives off **383 billion billion mega watts** of light energy. **3**.8 minutes and 20 seconds. 4.186,000 miles per second. 5.In water light travels 46,000 miles slower than in space. **6**.Laser light. 7.Eyes collect light and project an up side down image in the eye and the nerves sends that signal to brain, then brain lets you see right side up. **8**. When dust, water droplets and other particle in the air light beams are visible. **9**. Yes. this cold blooded animal needs sun light to warm up every day morning. **10**. The heat, orange one is lees hot than the blue and white. 11. It is distance that light can travel in a years time. 5,865,696 million miles. 12. Proxima Centauri, 4.22 light years away. **13**. Movement towards light seen clearly in plants. 14. A reflex by light that makes you sneeze. **15**. A light making organ in under water animals. 16. Static electricity causes sparks. The candy absorbs and glows. 17. A hologram is made up of laser light mainly, it appears to move and change as we move, but is as flat as a photograph. 18. Yes. With mirrors, plain, concave and convex. 19. To prepare food. **20**. Infrared.




BURGdORff
REALTORS
MOUNTAIN LAKES/PARSIPPANY OFFICE

TRIVENI GURIKAR, CRS, GRI
REALTOR®/BROKER SALES ASSOCIATE
NJAR MILLION DOLLAR SALES CLUB 1990, 92, 93

101 ROUTE 46 WEST ■ MOUNTAIN LAKES, NJ 07046
(201) 335-2698 Fax (201) 335-9832






• 22 kt. GOLD SETS
EXCLUSIVELY DESIGNED With.
- Precious & Semi Precious Stones
- Ear Rings, Rings, Bangles,
- Bracelets, Pendants, etc.
- Both South & North Indian Designs.

24 kt. GOLD BANGLES,
• CHAINS, COINS etc.
• PEARLS • CORAL
• JADE • GARNET
• CRYSTALS etc.

• FASHION JEWELRY SETS
(Gold Plated) In Semi Precious Stones, For All Occasions.

CORAL & JADE NOVELTY INC.
80-35 159th STREET, JAMAICA N.Y. 11432
CALL SHANTA BHAT • 718-591-5154

Free from the shackles of restrictions, India has emerged as the mega-market of the '90s.

India has the 12th largest Gross Domestic Product in the world.



NRI deposits in India touched US $8.5 billion.

# THE EXCITING INVESTMENT OPPORTUNITY CALLED INDIA.



US $4200 million raised from Indian Capital Market in '91- '92.



Only State Bank gives you India like nobody else can.



An international network of 49 State Bank offices in 33 countries.



State Bank has assets of US $32 billion.



State Bank handles 40% of India's foreign trade.

One out of every four NRIs globally, banks with State Bank.



State Bank is the only bank from a developing country in Asia, ranked among the top 25 Asian banks.

Now, check out these highly rewarding plans for NRIs.

## COME, CHECK IT OUT.

* Non-Resident (External) Rupee Account (NRE) * Foreign Currency (Non-Resident) Account (FCNR)
* Non-Resident (Non-Repatriable) Rupee Deposit Account. All offering some of the world's highest interest rates.

**YES**, I'm interested. Send me details on State Bank's NRI savings plans.

Name: ______________________

Address: ______________________

______________________

Tel: ____________ Fax: ____________

**Mail to State Bank of India office nearest you.**

**STATE BANK OF INDIA**

NRI SERVICES

**New York:** 460 Park Ave., NYC, NY 10022 / 1-800-6 DIAL SBI / 1-212-735-1766 **Flushing:** 42-08 Main St., Flushing, NY 11355 / 1-718-445-3900 **Chicago:** 19 S. LaSalle St., Suite 200, Chicago, IL 60603 / 1-800-621-1299 / 1-312-621-1200 **Washington:** 2001 Pennsylvania Ave., Suite 625, Washington, DC 20006 / 1-202-296-4061 **(California Subsidiaries) Los Angeles:** 707 Wilshire Blvd., Suite 1995, Los Angeles, CA 90017/ 1-800-252-7250 **Artesia:** 17127 Pioneer Blvd., Suite A, Artesia, CA 90701 /1-310-865-5009 **CANADA– Toronto:** Suite 800, Royal Bank Plaza – North Tower, 200 Wellington, Toronto, Ontario M5J 2J2 Canada /1-416-865-1735 **Vancouver:** 104-1001 West Broadway, Vancouver, B.C. V6H 4B1 Canada / 1-604-731-6635

BECAUSE HOME IS WHERE AN NRI'S HEART WILL ALWAYS BE

* These deposits are held in India and are accepted in accordance with Reserve Bank of India's or State Bank of India's programs for Non-Resident Indians and are not insured by FDIC or CDIC nor by any insurance corporation outside India. These are not the obligations of offices of State Bank of India in U.S.A. and there is no recourse against the Banks' branches located outside India.

Photos Courtesy of Air India Library

TCD/MTM R 1/94



Sekhar Vemparala MBA, CFP

# American Express Finanical Advisors Inc.

## Financial Planning For:

- **Education**
- **Business Issues**
- **Retirement Planning**
- **Tax Management**
- **Estate Planning Design**
- **Investments**

**Call today for a free introductory consultation**

**Sekhar Vemparala MBA, CFP**

**61, South Paramus Road, Mack Center IV, Paramus NJ 07652**

**(800) 437-8526**

AMERICAN EXPRESS ®

FINANCIAL ADVISORS

# Shanthi Travel, Inc.

194 DIAMOND BRIDGE AVENUE
HAWTHORNE, NEW JERSEY 07506

**Phone: (201) 423-4444**
**Fax: (201) 423-4459**

AUTHORIZED AGENT FOR AIR INDIA
DELTA, LUFTHANSA & SINGAPORE AIRLINES

FRIENDLY & COURTEOUS SERVICE

FULLY COMPUTERIZED

WE SPEAK TELUGU, HINDI, KANNADA & URDU

ALL DOMESTIC & INTERNATIONAL TRAVEL

TICKETS SENT BY FEDERAL EXPRESS FOR NEXT DAY DELIVERY

COMPLETE VACATION & BUSINESS TRAVEL

Please call
**Satyam Srikonda CTC**
**Shanthi Srikonda CTC**

**HOURS**

Mon. – Fri. : 10 am - 6 pm
Saturday : 10 am - 2 pm

PLEASE CALL (201) 423-4444 ANY TIME FOR EMERGENCIES

AMERICAN EXPRESS Travel Agency Representative

Member ASTA American Society of Travel Agents